
తెలంగాణ తల్లి

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న    కరీంనగర్    సంపుటి : 17    సంచిక : 89    బుధవారం , జూలై 16 , 2025 ,    పేజీలు -20    వెల : 5/-


## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

### నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,జూలై15:** నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికా రులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు.

### విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు

## కృషి చేయాలి





- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్
- సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు సైకిల్ పంపిణీ చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 15** విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజి రెడ్డిలతో కలిసి సైకిళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ.. విద్యా, వైద్యం రూపంలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సైకిల్స్

మిగతా 2లో...



## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

- గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక** తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శా తం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించి ంది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా

మిగతా 2లో...

### గ్రామాల్లో స్థానిక

# సంబరం

### ఎన్నికల కోసం కదులుతున్న పార్టీలు




**హైదరాబాద్, తెలంగాణ పత్రిక :** స్థానిక ఎన్నిక ల సమరంపై కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. బిసి రిజర్వేషన్లు తమను గట్టెక్కిస్తాయని చాలా మంది భావిస్తున్నారు. గ్రామస్థాయిలో బిసి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ జెండా పట్టుకుని ఊరేగుతున్నారు. గ్రామాల్లో ఇంకా బిఆర్ఎస్ పార్టీ కేడర్ బలంగా ఉండగా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవడం వంటి పరిణామాలతో స్థానిక ఎన్నికల పోరాటం హోరాహోరీగా ఉండనుంది. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామనే అంశంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుంది. రిజర్వేషన్లతో పాటు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటోంది. కేడర్ కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. గ్రామాల్లో ఇప్పటికే ఎవరు దేనికి పోటీ చేస్తున్నారో ఖరారు చేసేసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు మాత్రం పోటీ విపరీతంగా

మిగతా 2లో...



## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

- క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి
- ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలుం

**కాలిఫోర్నియా,తెలంగాణ పత్రిక :** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సి యం-4 మిషన్‌లో భాగంగా

మిగతా 2లో...

### స్థానిక ఎన్నికలకు

# అధికారులు సిద్ధం

- ఖారరైన ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలు
- రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక




**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్తా జిల్లాల ఆధారంగా జడ్‌పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల ప్రక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో

మిగతా 2లో...

### బల్క్‌డ్రగ్స్ రాజధానిగా

# హైదరాబాద్





- 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుం దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు.

మిగతా 2లో...

### గగన్‌యాన్‌కు శుభాంశు శుక్లా

## అనుభవం జోడింపు

- ఇస్రో సంస్థ వెల్లడి

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఐఎస్ఎస్ వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చారు. 18 రోజుల పాటు ఆయన అంతరిక్షంలో గడిపారు.

మిగతా 2లో...



## శ్రీధర్ బాబుతో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ భేటీ

**హైదరాబాద్,జూలై15తెలంగాణ పత్రిక :** డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం బెంగళూరులోని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది స్టేట్ మార్క్ లామీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ - ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు సహా ఇరుపక్షాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, వివిధ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు.

### నేటి జలశక్తి మంత్రి

## భేటీ ఉంటుందా?



- జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్
- బనకచర్లపై ఎపి ప్రభుత్వం పట్టు
- తెలంగాణ లేఖతో సమస్య జటిలం

**న్యూఢిల్లీ/హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు.

మిగతా 2లో...



## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

- పలు సూచనలు చేస్తూ టిడిపి వినతిపత్రం
- ఢిల్లీలో ఇసిని కలిసిన పార్టీ నేతలు

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

మిగతా 2లో...

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

- 23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు

వివరాలు 2లో

### అసెంబ్లీ ఆవరణలో

## ఆషాడబోనాలు

- బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్

వివరాలు 2లో

## బిసిల్లో ముస్లింలకు చోటు తగదు



- దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది : బండి

వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

# గ్రామాల్లో స్థానిక సంబరం

పెరిగింది. అలాగే బీఆర్ఎస్ తమకున్న కేడర్, గతంలో చేసిన పనులు, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని అభిప్రాయపడుతోంది. ఇప్పటికే ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరచూ పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశర చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే పక్షంలో తమ వ్యూహాలను మార్చుకునే అవకాశం ఉంది. ఇక గతంలో ఎన్నడూ లేనంతగా బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రత్యామ్నాయ పార్టీగా ఎదగడానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఉపకరిస్తాయని ఆ పార్టీ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓటు బ్యాంకును సద్వినియోగం చేసుకుని.. సరైన అభ్యర్థులను నిలిపితే ఫలితం ఉంటుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుపై కాకుండా నిర్వహిస్తారు. పరిషత్ ఎన్నికల్లో మాత్రం పార్టీ గుర్తులు ఉంటాయి. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ముందుగా పరిషత్ ఎన్నికలను నిర్వహించి, ప్రభుత్వ పనితీరుకు గెలుపు అని చెప్పాలని భావిస్తోంది.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తుండగా.. గతంలో రిజర్వేషన్లు తక్కువగా ఉన్న సమయంలోనూ బీసీలు జనరల్ స్థానాల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్నారు. ఒకవేళ బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వలేని పక్షంలో పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ గతంలో భావించింది. దానిపై కొంత విమర్శలు రావడంతో ఎలాగైనా చట్టబద్ధత కల్పించాలని భావిస్తోంది. ఈ విషయమై ఇప్పటికే కేబినెట్ తీర్మానం చేసింది. దాంతో ఆశావహులు పల్లెల్లో ముమ్మరంగా తిరుగుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఇటీవలి కాలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎక్కువ సంఖ్యలో నిర్మించడం, సన్న బియ్యం పథకం వంటి అంశాలు తమకు కలిసి వస్తాయని ఆ పార్టీ భావిస్తోంది.

# స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం

అన్ని ఏర్పాట్లు- చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడం తో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానా లపై పడింది. పంచాయతీ రాజ్‌శాఖ డీనో టిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీ-సీ స్థానాలు తగ్గినట్లు- అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటు-చేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొ న్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ డీలి మిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి.

ఈ పంచాయతీలకు మున్సిపా లిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వ హించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గి ంది. అయితే, ఇటీ-వల నల్గొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీ-లలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

# ముగిసిన శుభాంశు శుక్లా

అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరి క్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్సుల్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు.

అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

# గగన్‌యాన్‌కు శుభాంశు శుక్లా

దీనిపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో స్పందించింది. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో శుక్లా సొంతం చేసుకున్న అనుభవం గగన్‌యాన్ మిషన్‌కు ఎంతో కీలకం కానుందని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం దేశాయ్ అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. ఈ యాత్ర విజయంతో రోదసిరంగంలో భారత్ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇది యావత్ ప్రపంచానికి గర్వకారణం. ఈ క్షణం భారత్‌కు మాత్రం అత్యంత ప్రత్యేకమైనదని హర్షం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే.. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. భారత అంతరిక్ష కార్యక్రమాల్లో ఇది కీలకం కానుంది. ఈ క్రమంలో చేపడుతున్న పరీక్షలు విజయవంతం అవుతున్నాయి. ఈ గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది. గగన్‌యాన్ యాత్రను 2027 తొలి త్రైమాసికంలో చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఇటీవల వెల్లడించారు. రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన శుక్లా బృందం.. మంగళవారం మధ్యాహ్నం 3.01కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

### 23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు

**హైదరాబాద్,జూలై15:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్ ను హిమాయత్ నగర్ లోని ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అనిల్, జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎఐడిఎస్ఓ నేత నితీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ ,కిరణ్ పిడిఎస్‌యు నాయకులు హరీశ్ నవీన్,శ్రీను,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు....

(మొదటి పేజీ తరువాయి) : అందించామని అన్నారు. నాణ్య మైన సైకిల్ అందిస్తున్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని పేర్కొన్నారు. సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీ.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని కేంద్రమంత్రి గుర్తు చేసుకున్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గురైనప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచ్చించే స్థాయికి ఎదిగారని అన్నారు. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు. యూ.పి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహా రాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు. విద్యార్థులు ఉదయం సమయంలో చదువుకోవాలని, మన తల్లిదండ్రుల కష్టాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని కేంద్ర మంత్రి తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో పని చేస్తుందని, 2014 కంటే ముందు విద్య కోసం 68 వేలకోట్లు కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం ప్రస్తుతం 1,25,000 కోట్లు ఖర్చు చేస్తుందని, ఏకలవ్య పాఠశాలలు నవోదయ పాఠశాలలు సైనిక్ స్కూల్స్ క్రమశిక్షణకు మారుపేరుగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. రోడ్డుపై సైకిల్ నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. చిన్నతనంలో సర్వ శిక్షా అభియాన్ లో చదువుకునే రోజుల్లో తాను పడిన ఇబ్బందులు విద్యార్థులకు ఉండవద్దని బహుమతిగా సైకిల్స్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట అందిన సైకిల్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, రోడ్డు పై జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఎస్.ఆర్. ట్రస్ట్ తరపున విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఎటువంటి కెరియర్ ఆప్షన్స్ ఉంటాయో తెలుసుకునేందుకు వీలుగా పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సిరిసిల్ల జిల్లాలో 4 వేల సైకిళ్ళ పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. రక్త విద్యా సంవత్సరం సిరిసిల్ల జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరంఎంపీ మహేష్ బి గీతే మాట్లాడుతూ... విద్యార్థులకు ఎంపీ మంచి సైకిల్స్ అందించారని, వర్షా కాలంలో రోడ్లు స్కిడ్ అధికంగా అవుతాయని, విద్యార్థులు జాగ్రత్తగా నడపాలని అన్నారు. అనంతరం కాలేజీ గ్రౌండ్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంబించి కొంత దూరం సైకిల్ సవారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థులు, ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

(మొదటి పేజీ తరువాయి) : ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమ ంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వాని ంచారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగ ట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెల కొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదా వరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది.

కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు- రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.

ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది.

గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించు కొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# అసెంబ్లీ ఆవరణలో ఆషాడబోనాలు

### బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్



**హైదరాబాద్,జూలై15:** శాసనసభ ఆవరణలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఆషాఢ మాసం బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

కోవిడ్ సమ యంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటి ంచారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధా నాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పు కొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికా రంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధిం చామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసు కురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. దిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు- ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు- తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది. ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ ప్రక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్‌ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచాలి.. దీనివల్ల పారదర్శకతతో పాటు- ప్రజలు సులభంగా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్నికల సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం, జరిమానాలు విధించడం చేయాలి. స్థానిక పరిస్థితుల ప్రభావం ఎన్నికలపై పడకుండా బీఎల్‌వోలు, ఈఆర్వోలను తరచూ మారుస్తుండాలని అన్నారు. వలసదారులు, గిరిజన తెగలకు చెందిన వారు, నిరాశ్రయులైన వారి పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని టిడిపి తెలిపింది.

# స్థానిక సంస్థల్లో బీసీలకు

రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికే-టె-డ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

# బిసిల్లో ముస్లింలకు చోటు తగదు

### దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది: బండి

**కరీంనగర్,జూలై15:** తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింల కు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు. బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.?

# కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

### విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీ ఫ్ మురళీధరరావు అరెస్ట్

**హైదరాబాద్,జూలై15:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారా హిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు- ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు- పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# హ్యాపీ లైఫ్ (ఇంగ్లీష్)పుస్తకావిష్కరణ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**మరంపల్లి, జూలై 15(తెలంగాణ పత్రిక) :**ఎన్ని సంపదలు ఉన్నా జీవితంలో సంతోషం లేకపోతే ఆ జీవితంపరిపూర్ణం కాదని తెలంగాణా రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత టి. వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత,జర్నలిస్ట్ విజయార్కె కలిసి రాసిన వ్యక్తిత్వ వికాస రచన హ్యాపీ లైఫ్ మీ ఆనందం మీ చేతుల్లో పుస్తకాన్ని తెలంగాణాల రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి పుస్తకాల అవసరం ఉందని, ఈ పుస్తకం జీవితంలో సంతోషాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు.సమాజానికి



అవసరమయ్యే హ్యాపీ లైఫ్ పుస్తకాన్ని రాసిన రచయితలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగాఅభినందించారు.
పుస్తక రచయితల్లో ఒకరైన వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల పాటు శ్రమించి సంతోషకరమైన జీవితానికి ఉపయోగపడే ఎన్నో అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచాం జీవితంలో కోల్పోతున్న సంతోషాన్ని మీకు
ఈ పుస్తకం పరిచయం చేస్తుంది అన్నారు.రచయిత విజయార్కె మాట్లాడుతూ సంతోషం లేని జీవితం, ఆత్మ లేని దేహం లాంటిది సంతోషాన్ని మించిన సంతృప్తి లేదు.అలాంటి సంతోషకరమైన జీవితాన్ని మీకు ఈ పుస్తకం ద్వారా అందించే ప్రయత్నం చేశామని అన్నారు.

# సానబోయిన శ్రీనివాస్ గౌడ్ ఆశయాలను కొనసాగిస్తాం

- **టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి**

**తెలంగాణ పత్రిక జూలై 15 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):** దివంగత నేత ఖమ్మం రూరల్ మండల తెలుగుదేశం అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ సంస్మరణ సభ పాలేరు నియోజకవర్గ భాద్యులు కొండబాల కరుణాకర్ అధ్యక్షతన ఖమ్మం రూరల్ మండలం మారెమ్మ తల్లి సమీపం లోని అమ్మ ఫంక్షన్ యందు నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅదిగా టిటిడి బోర్డ్ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించి శ్రీనివాస్ గౌడ్ పార్టీకి చేసిన సేవలను కొనియాడి వారి మరణం పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటని వారి కుటుంబానికి అండగా వుంటామని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , మంత్రి వర్యులు లోకేష్ బాబు దృష్టికి తీసుక వెళ్లి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి వివరించి ఆదుకుంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు వారు చేసిన సేవలను కొనియాడారు జిల్లా పార్టీఅధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ పార్టీ ఒక గొప్పనాయకుడిని కోల్పోయిందని అలాంటి నాయకుడిని మరలా తయారు చేసుకోవాలని వారి కుటుంబానికి మనందరం






అండగావుండాలని కోరారు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు నా సహచరుడు బిసి నాయకుడిని పార్టీ నేను కోల్పోయానని విచారం వ్యక్తంచేసారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాపా క్రిష్ణమోహన్ ఐటిడిపి హరిక్రిష్ణ , కూసుమంచి మండల అధ్యక్షుడు మందపల్లి కోటి ,ఖమ్మం రూరల్ మండలపార్టీ ప్రధాన కార్యదర్శికొప్పుల నాగేశ్వరావు, నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఆర్కెట్ల కొండల్ రావు , ప్రధాన కార్యదర్శి నల్లమాస మల్లయ్య , తిరుమలాయపాలెం అధ్యక్షులు నామా ప్రసాద్ , కార్యదర్శి నరాటి బాలక్రిష్ణ, కొలిశెట్టి భిక్షం జిల్లా నాయకులు మల్లెంపాటి అప్పారావు , కేతినేని హరీష్ గడిపూడి వెంకటేశ్వర్లు, నాగార్జున శ్రీనివాస్ ,గుత్త సీతయ్య, పాలడుగు క్రిష్ణప్రసాద్ , రాయల కోటేశ్వరరావు , మాజీ సర్పంచ్ వెంకటనరసయ్య , పలసం వెంకటేశ్వర్లు నల్లమోతు సత్యనారాయణ , కోలేటి మస్తాన్ రావు , వీసం శ్రీనివాస్ ,గుండపనేని నాగేశ్వరరావు , దామా శ్రీనివాస్ మల్లెంపాటి లహరిన్ , గడిపల్లి మురళి చావారామారావు , ఉప్పతల విజయ్ , తిగుళ్ల రమణ, తాడిశెట్టి స్వాతి , మందపల్లి రజని , మంగమ్మ , కామా అనిత , కళ్యాణం రామారావు , దస్రు, అంగడాల భద్రయ్య, గార్ల సైదులు తదితరులు భారీగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎం.ఎల్.సి తీన్మార్ మల్లన్నపై దాడి హేయమైన చర్య

- **బీసీ ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు**
- **సొమిడి అంజన్న**

**ఉమ్మడి వరంగల్ జిల్లా జులై 15 తెలంగాణపత్రిక :**తెలంగాణ రాష్ట్రంలో బీసీ ల పక్షాన నిలబడి కొట్లాడుతున్న.న్యూస్ అధినేత, ఎం.ఎల్.సి తీన్మార్ మల్లన్నపై దాడి చేయడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ సొమిడి అంజన్న అన్నారు.జాగృతి ముసుగులో ఎం.ఎల్.సి కల్వకుంట్ల కవిత వారి అనుచరులపై కఠిన చర్యలు తీసుకొని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అంజన్న ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను హరిస్తూ ఇటివలనే మహాన్యూస్,ఏ.బి.ఎన్, %ు%.న్యూస్, వాటి యాజమాన్యాలపై వరుస దాడులకు



పాల్పడడం కల్వకుంట్ల కుటుంబానికి దినచర్యగా మారిందని ప్రజలకు పాలకులకు వారధిగా ఉన్న మీడియానే టార్గెట్ చేసి దాడుల పరంపర కొనసాగిస్తున్న దోషులనుకఠినంగా శిక్షించాలని అంజన్న సి.యం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.
బలహీన వర్గాల హక్కుల కోసం, బీసీ లకు రాజ్యాధికారం కోసం అనునిత్యం శ్రమిస్తున్న తీన్మార్ మల్లన్నపై దాడి చేసి సమాజంపైన దాడిగా భావించాలని అంజన్న అన్నారు. తెలంగాణలో బీసీ లపై కుట్ర జరుగుతుందని అగ్రవర్ణ అహంకారంలోకల్వకుంట్ల కుటుంబం
రాజకీయ అధికారం కోసం భౌతిక దాడులకు పూనుకుంటుందని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిది అని అంజన్న అన్నారు.సొమిడి అంజన సీనియర్ జర్నలిస్ట్,బీసీ ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సెల్.నెం: 8309827882

# ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ నాణ్యతగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ కె హైమావతి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 15 (తెలంగాణ పత్రిక):**ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇంటి నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం సిద్దిపేట ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జనగాం నియోజక వర్గం పరిధిలో గల సిద్దిపేట జిల్లాలోని 4 మండలాల్లో దాదాపు 415 మంది లబ్ధి దారులకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మండలాల వారీగా చేర్యాల 160, కొమురవెల్లి 84, దూల్ మిట్ట 76,



మద్దూర్ 95 మొత్తం 415 మంది లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణి చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ సొంత ఇల్లు అనేది గౌరవ సూచికమని, ఈ సువర్ణ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోని, వచ్చే ముహూర్తంలోగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. నిర్మాణం కొరకు 60 గజాలు లోపు స్థలం ఉండాలని, ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలి తెలిపారు. ఇల్లు మంజూరు అయిన ఆర్థిక స్తోమత లేని నిరూపేద లబ్ధిదారులకు ఎస్.హెచ్.జి ల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఇసుక సమస్యలు తలెత్తకుండా స్థానిక మండలంలోని తహసీల్దార్, యంపిడిఓల ద్వారా 8 ట్రిప్పుల ఇసుక అనుమతులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, నిర్మాణ స్థాయిని బట్టి లబ్ధిదారులకు స్లిప్ ఇచ్చిన రోజే ఇసుకను లబ్ధిదారులు కచ్చితంగా తెచ్చుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హౌసింగ్ పిడి దామోదర్ రావు, ఆయా మండలాల సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

- **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూలై 15 :** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాల పనులను ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభి ంచిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.
గొల్లపల్లి మండలం గుంజపడుగు, పెగడపల్లి మండలం నంచర్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు





ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి,వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు,సూచనలు అందించాలని అధికారులకు సూచించారు.ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని,వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, హౌసింగ్ డిఈ.భాస్కర్ ఎంపీడీవో లు తహసిల్దార్లు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పై దాడి చేయడం అంటే బాహుజనులపై దాడే

**మంచిర్యాల జిల్లా తుడుం జితేందర్, తెలంగాణ పత్రిక :**
బెల్లంపల్లి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మరియు %ు% న్యూస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలీసుశాఖ కఠినమైన చర్యలు తీసుకోవాలనీ బెల్లంపల్లి తీన్మార్ మల్లన్న టీం డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ, బెల్లంపల్లి ఇంచార్జి శ్రీనివాస్ రాంటెంకి, వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం లో ఈ కల్వకుంట్ల కుటుంబం చేస్తున్న అరాచకాలను గత 10 ఏండ్లగా చూస్తున్నామని, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై, వారి కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వసం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఒక ఎమ్మెల్సీ పరిస్థితి




ఇలా ఉంటే ఇక మాములు ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో తీన్మార్ మల్లన్న అధ్యక్షతన బీసీ బహుజనుల ల పార్టీ రాబోతుందని, అగ్రవర్ణాల రాజకీయ భవిష్యత్తును పాతాళానికి తొక్కుతామని వారికి రాజకీయ సమాధులు కట్టితీరుతామని హెచ్చరించారు. కల్వకుంట్ల కవితను వెంటనే అరెస్ట్ చేసి, కవిత ఎమ్మెల్సీని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. లేదంటే తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తీన్మార్ మల్లన్న టీం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దాస్యపు దీపక్, కార్యదర్శి పడాల శివతేజ,బెల్లంపల్లి ఉపాధ్యక్షులు పులుగం రాజేందర్,కాసిపేట అధ్యక్షులు ఎల్పుల కిరణ్, తాండూర్ వాసాలా అనిల్ కుమార్, నెన్నెల ఉపాధ్యక్షులు శంకర్, సభ్యులు చంద్ర శేఖర్, ప్రశాంత్, కిరణ్, చంద్ర శేఖర్ చండే తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర మహిళా శక్తి సంబరాలులి

- **మండల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రక్తహీనత పరీక్షలు నిర్వహణ కార్యక్రమంలి**
- **మండల ప్రాథమిక వైద్యులు డాక్టర్ సంఘమిత్ర,మండల సెర్ప్ ఏపీఎం రామ్ కుమార్**






**తెలంగాణ పత్రిక (న్యూస్)జులై 15:** ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని ప్రాథమిక వైద్య సెంటర్లో ఇందిర మహిళా శక్తి సంబరాల సందర్భంగా ఆళ్లపల్లి మండల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రక్త పరీక్షలు నిర్వహణ. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ మండలంలోని మహిళలకు రక్తహీనత పరీక్షలు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించి ప్రతి ఒక్క మహిళకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు రక్తం తక్కువగా ఉన్న మహిళలందరికీ పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు మునగాకు రక్తం తక్కువగా ఉన్న వాళ్ళందరూ ప్రతిరోజు భోజనంలో తీసుకోగలిగితే రక్త శాతం అభివృద్ధి అవుతుందని సూచించారు తీసుకునే ఆహారంలో తప్పనిసరిగా ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో.డాక్టర్ రేవంత్,టి రమాదేవి,పార్వతి,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో బిజెపి పాదయాత్ర విజయవంతం చేయండి

- **బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి**

**మల్లాపూర్ జూలై 15 (తెలంగాణ పత్రిక):** చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కొరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని కనక సోమేశ్వర కొండ క్రింది నుండి ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ వరకు జూలై 20వ తేదీ ఉదయం పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు మల్లాపూర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు



గోపిటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమాన్ని రైతులందరూ, మండల యువకులు, బిజెపి కార్యకర్తలు కలిసి ఐక్యతగా విజయవంతం చేయవలసిందిగా కోరారు

# ఆమె విజయం స్ఫూర్తిదాయకం

- **పొత్తికడుపును చీల్చి ఓ బిడ్డకు జన్మనిచ్చినా కూడా ఆ ధైర్య పడకుండా ముందుకు సాగిన వీరనారి**
- **ఓవైపు కుటుంబం మరోవైపు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని దృడ సంకల్పంతో విజయం సాధించిన ధోమ్మటి జ్యోతి**
- **ఇటీవల కానిస్టేబుల్ ఫలితాల్లో విజయం సాధించిన సరస్వతి పుత్రిక గౌడ జాతి ఆణిముత్యందోమ్మటి జ్యోతి**



**ఉమ్మడి వరంగల్ జిల్లా జులై 15 తెలంగాణపత్రిక :**సంగెం మండలం లోహితగ్రామానికి చెందిన దొమ్మటి జ్యోతిఓవైపు కుటుంబం మరోవైపు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని తపన, తమ భర్త సహకారంతో, తల్లిదండ్రుల అత్తమామల దీవెనలతో స్నేహితుల ప్రోత్సాహంతో లక్ష్యసాధన కొరకు నిరంతరం... పుస్తకాలతో కుస్తీ పడుతూ ముందుకు సాగిన జీవన జ్యోతి...
సంగెం పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాలని...కటోర దీక్షతో నిత్యం శ్రమించి పోలీస్ ఉద్యోగాన్ని సాధించిన లోహిత గ్రామానికి చెందిన దొమ్మటిజ్యోతి కి హృదయపూర్వక అభినందనలు...ఈ కార్యక్రమంలో... పులి రాజశేఖర్ సాక్షి దినపత్రిక సీనియర్ విలేకరు,గజ్జల,శ్రీనివాస్ , సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు... నలతీగల రవి , ఫైర్ కానిస్టేబుల్ రౌతు శ్రీనివాస్ యూత్ ఉపాధ్యక్షులు కాల్వ అశోక్ ... ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుసదా మీ సేవలో...పులి రాజశేఖర్

## నూతన కలెక్టరేట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయండి

- **కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్ జిల్లా జులై 15 తెలంగాణపత్రిక :**నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణా పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం వరంగల్ లోని పాత ఆజంజాహి మీల్స్ గ్రౌండ్లో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయాలను సందర్శించి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న కలెక్టరేట్ కార్యాలయాల సముదాయాలలో మూడు అంతస్తుల నిర్మాణాలను, కలెక్టర్ క్వార్టర్స్, అడిషనల్ కలెక్టర్ క్వార్టర్స్ మొదటి, రెండవ అంతస్తులలోడిజైన్ ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు స్ట్రక్చరల్ పనులు పూర్తయినందున ఫీనిషింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైన సిబ్బందిని వనరులను వియోగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్లు, కాంపౌండ్ వాల్, పైప్ లైన్ తదితర నిర్మాణ పనులను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా రోడ్ల భవన అధికారి రాజేందర్, డి ఈ శ్రీధర్ నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి ఉద్యోస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలి

- **డిపో మేనేజర్ టి.రఘు**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 15 తెలంగాణ పత్రిక):**ప్రతి ఉద్యోస్తులు ఆయురారోగ్యాలతో,
ప్రతి ఉద్యోస్తులు ఆయురారోగ్యాలతో, సంతోషాలతో ఉంటూ మంచిగా డ్యూటీ చేసుకోవాలనే సదుద్దేశ్యంతో బృహత్తర ఆలోచనతో చెట్లను నాటడం జరిగిందని టిజిఎస్ఆర్టీసీ సిద్దిపేట డిపోలో డిపోమేనేజర్ టి. రఘు అన్నారు. మంగళ వారం ఆద్వర్యంలో డిపో పరిధిలో మొక్కలు నాటారు. ప్రతి ఉద్యోగి అహ్లాదకరమైన వాతావరణంలో ఉండటానికి, ఉద్యోగస్థులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎడిసిలు ఆకుల రాజేందర్, కంచం రాములు, మరియు దుబ్బ రాజోళ్ల సత్తయ్య మొక్కలు నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో అసిస్టెంట్ డిపో మేనేజర్ మహేశ్వరి, ఎం ఎఫ్ రంజిత్, డిసి కే.మల్లేశం , ఏ.రవీందర్, ఎం డి. మౌలానా, ఎల్లయ్య, హేమలత సత్తయ్య మరియు ఉద్యోగస్థులు పాల్గొని విజయవంత%శీ% చేయడం జరిగింది.



RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## గురునగర్ కాలనీ మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ




**సదాశివపేట, జూలై 15, ( తెలంగాణ పత్రిక ) :** మంగళవారం నాడు సదాశివపేట పట్టణంలో గురు నగర్ కాలనీలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఆషాడ మాసం పురస్కరించుకొని మహిళలు బోనం నెత్తిన పెట్టుకుని పట్టణ పురవీధుల్లో గుండా దుర్గాభవాని మందిరం వరకు చేరుకున్నారు. ఊరేగింపులో కళాకారుల ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరిని చల్లగా చూడాలని గ్రామ దేవతను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మాజీ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్, ప్రకాష్, శ్రీనివాస్, మరియు బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్, బరాడి శివ, అవినాష్, మరియు గురు నగర్ కాలనీ వాసులు శివ స్వామి, నాగేష్, సంజీవ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు

## నూతన కమిషనర్ ను సన్మానించిన పెబ్బేరు జమే మస్జీద్ కమిటీ సభ్యులు




**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 15:** పెబ్బేరు మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఖాజా అరిఫోద్దీన్'ను మున్సిపల్ కార్యాలయంలో జమే మస్జీద్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి షలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధికి స్థానిక ముస్లిం ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమే మస్జీద్ అధ్యక్షులు(సదర్) ఎండీ.అప్సర్, ఉపాధ్యక్షులు ఎండీ.మస్జీద్, ఎండీ.సిరాజుద్దీన్, ఎండీ.ఉమర్ సాహబ్, యూత్ కమిటి అధ్యక్షులు ఎండీ.భద్రద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా




**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై15 :**మండలంలోని గొల్లగూడెం గ్రామం నందు ఉన్న ఏటి నుంచి ఇసుక తోడుకేల్తున్న అక్రమార్కులుఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా కూపన్ ఒక ట్రాక్టర్ కు తీసుకొని పదులసంఖ్యలో ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణాఈ ఇసుక అక్రమ దందాకు కొందరు ప్రభుత్వ అధికారుల, అధికారపార్టీ నాయకుల అండదండలున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాను, వారి ఆగడాలతో జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం అన్ని రహదారులపై పోలీసులు గస్తీ తిరుగుతుండటం, మరో వైపున రెవెన్యూ, మైనింగ్ అధికారుల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఈ అక్రమ ఇసుక దందా ఎలా కొనసాగుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ఇసుక డంపుల నుంచి దూర ప్రాంతాలకు రాత్రి వేళ ట్రాక్టర్లతో తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కొందరు ప్రజాప్రతినిధులు ఇసుక దందాకు పూర్తి మద్దతు ఇస్తుండటంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ చట్టాలను, ఆదేశాలను అమలు చేయాల్సిన అధికారులు కొందరు అక్రమార్కులతో చేతులు కలపడంతో ఇసుకమాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు

## ఆయిల్ పామ్ తోటలో గెలల కోత కార్యక్రమం




**నర్సంపేట జులై 15 తెలంగాణపత్రిక :**లక్ష్మీపురం గ్రామం దుగ్గొండి మండలంలో మాగంటి కిరణ్మయి ఆయిల్ పామ్ తోటలో గెలల కోత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయిల్ పంప్ తోటలలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు నీటి యాజమాన్యం మరియు ఎరువుల యాజమాన్యం కోత సమయంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను వివరించడం జరిగింది. దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలో మొదటిసారిగా గెలకోత అనేది చేపట్టడం జరిగింది. ఆయిల్ ఫామ్ సబ్సిడీ కోసం రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ ఉద్యాన అధికారుని సంప్రదించవలెను. ఈ కార్యక్రమంలో ధ్యాన శాఖ అధికారి జ్యోతి రామ్ చరణ్ జిఎం సతీష్ నారాయణ ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్స్ అదేవిధంగా రైతులందరూ బాలమోహన్ ,బాబూరావు ,సంపత్ రావు,రమేష్ ,జైపారెడ్డి ,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీ

- పాలిటెక్నిక్ డిప్లమా కోర్సు విద్యార్థులకు వరం
- మొదటి విడత సీట్లు పొందిన వారు తమ వివరాలను అప్డేట్ చేయించుకోవాలి




**నంగునూరు, జులై 15 (తెలంగాణ పత్రిక):**ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పాలిసెట్ ద్వారా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో మొదటి విడత సీటు పొందిన విద్యార్థులకు వారి ర్యాంకుతో సంబంధం లేకుండా ప్రభుత్వం పూర్తి ఫీజు రాయితీ ఇస్తుందని సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు, పాలిసెట్-2025 కౌన్సెలింగ్ రాజగోపాలపేట హెల్ప్ లైన్ కేంద్రం సమన్వయకర్త అలుగోజు గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, నవోదయ, సాంఘిక సంక్షేమ, తెలంగాణ మోడల్ స్కూల్, విద్యా శాఖచే నిర్వహించబడే రెసిడెన్షియల్ పాఠశాలలలో చదివిన అభ్యర్థులు, పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందడానికి అర్హులని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన ధృవీకరణ, అర్హత ప్రమాణాలకు లోబడి, సమీపంలోని టీజీ పాలిసెట్-2025 హెల్ప్ లైన్ సెంటర్ సంప్రదించి వివరాలను అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ హాజరైన రసీదుతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన బోనాఫైడ్ సర్టిఫికెట్లతో హెల్ప్ లైన్ కేంద్రంలో ఈనెల 18వ తేదీలోగా అప్డేట్ చేయించుకోవాలని సూచించారు. అప్డేట్ చేయించుకున్న అభ్యర్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ వస్తుందని చెప్పారు.

## లోహియా ఎడిబుల్ కంపెనీ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సత్య ప్రసాద్




**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూలై 15 :** మంగళవారం రోజున ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం పాల్గొన్న జగిత్యాలజిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆయిల్ పామ్ తోటల సాగు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా రైతు బుద్రవేణి తిరుపతి క్షేత్రంలో ఆరు ఎకరాలలో కలెక్టర్ ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు.ఆయిల్ ఫామ్ మొక్కలను 90 శాతం సబ్సిడీ పై 20 రూపాయలకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80-100 శాతం సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200 సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్,గొల్లపల్లి మండల ఎమ్మార్వో మరియు వ్యవసాయ అధికారి,ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రజాప్రతినిధులు,లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్,క్షేత్ర సిబ్బంది,డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 27న మాలల ఆత్మీయ సమ్మేళ సభను విజయవంతం చేయాలి

- డివిజన్ మండల అధ్యక్షులు సాయన్న, భూమేష్



**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 15 :** కోటగిరి మండల కేంద్రంలో బాన్సువాడలోని 27న నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళ సభను విజయవంతం చేయాలని డివిజన్ అధ్యక్షులు మిర్జాపూర్ సాయన్న మండల అధ్యక్షుడు దండు భూమేష్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ.... జులై 27న బాన్సువాడలోని మాలల ఆత్మీయ సమ్మేళ సభకు ముఖ్య అతిధులుగా కార్మిక భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరైతున్నారని పేర్కొన్నారు. ఆయనతోపాటు మాలల జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య రెంజర్ల రాజేష్ కంబ్లె దిగంబర్ హాజరవుతున్నారని ఉమ్మడి మండలాల మాల సంఘ నాయకులు మాలలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాలలు హక్కులపై సర్వాధికారులను దక్కించుకోవాలని మాలల ఐక్యత చాటే విధంగా పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో

బాన్సువాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న కోటగిరి పోతంగల్ మండలాల అధ్యక్షులు దండు భూమేష్ జ్యోతి పాల్ బాన్సువాడ నియోజకవర్గం ఆర్గనేజర్ బి. రాములు బాన్సువాడ డివిజన్ జనరల్ సెక్రెటరీ పుప్పల సైదయ్య మాల సంఘం సభ్యులు పాల గంగారం బ్యాగరి మారుతి సుభాష్ కోర్భ సాయిలు బైరాపూర్ లింగం మాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి శాఖంబారి ఉత్సవాల్లో వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో ప్రవచనాలు

- ప్రతి యువత ఆధ్యాత్మిక సేవలో ముందుండాలి, దాస్యం రంగనాథ స్వామి కార్యదర్శి పిలుపు




**నర్సంపేట జులై 15 తెలంగాణపత్రిక :**సర్వాపురం, నర్సంపేట మండలంలోని శ్రీ సంతోషి మాతా ఆలయంలో దుర్గాదేవి శాఖంభరీ ఉత్సవాల్లో భాగంగా దేవి ఉపాసకులు శ్రీ గట్టు. నారాయణచార్యులు ప్రధాన అర్చకులు వికాస తరంగిణి బాధ్యుల మధ్య ప్రవచనం వినిపించారు దుర్గా మాత మహిమలు కోరికలు భక్తుల భక్తితో మహిళలు ఇంటిల్లిపాధి సౌభాగ్యం కోసం పూజలతో కోలవాలనిదుర్గా దేవి చరిత్ర అవతారాలు 18 అధ్యాయాలు తొ వివరించారు దుర్గా దేవి ఒక హిందూ దేవత, ఆమె మహాదేవి రూపంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా కరువు కాలంలో ప్రజలకు ఆహారం అందించడానికి ఆమె శాకంబరిగా అవతరించింది. దేవీ భాగవతం, మార్కండేయ పురాణం వంటి గ్రంథాలలో ఆమె గురించి ప్రస్తావన ఉంది. శాకంబరి దేవి కథ పూర్వం, దుర్గమాసురుడు అనే రాక్షసుడు వేదాలను అపహరించి, తద్వారా లోకంలో కరువును సృష్టించాడు నీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది అప్పుడు, ఋషులు, మునులు కలిసి శాకంబరి దేవిని ప్రార్థించారు. వారి ప్రార్థనలకు కరుణించిన దేవి, తన నూటొక్క కన్నులతో లోకాలన్నింటినీ చూస్తూ, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో నిండిన రూపంతో అవతరించింది. ఆమె అవతరణతో, లోకాలన్నీ ఆహారంతో సమృద్ధిగా మారాయి. అందుకే, శాకంబరి దేవిని ఆహారం, పోషణకు దేవతగా భావిస్తారు. ఆమెను దుర్గాదేవి అవతారంగా కూడా పూజిస్తారు. శాకంబరి దేవి విశిష్టత శాకంబరి దేవి, కరువు కాలంలో ప్రజలకు ఆహారం అందించిన దేవతగా ప్రసిద్ధి చెందిందిఆమెను దుర్గాదేవి అవతారంగా పూజించడం వల్ల, భక్తులు ఆమెను శక్తి స్వరూపిణిగా కొలుస్తారనిఆమెను పూజించడం వలన, భక్తులు సమృద్ధి, ఆరోగ్యం, సంతోషం పొందుతారని దేవి ఉపాసకులు ప్రవచనం చొప్పుకుంటూ తన్మయత్వం దగ్గగ ఉగ్రరూపం రాక్షసుల సంహారం పలు మహిమలు ప్రదర్శించారు భక్తులనుద్దేశించి భగవత్ సేవలో కానీ అమ్మవారి సేవలో కానీ భక్తితో పూజాధికాలు చెయ్యాలని చెప్పారు అనంతరం తీర్థ ఘోస్టి తొ కార్యక్రమం సుసంపన్నం ఐనది... కార్యక్రమం వికాస తరంగిణి అధ్యక్షులు ఎంవీ. కృష్ణారావు కార్యదర్శి రంగనాథ స్వామి కోశాధికారి ఎం.రేణుక, కోట. శ్రీనివాస్ పెద్ది సాంబశివుడు కొట. కల్పన, సంధ్య, అన్నపూర్ణ, హైమ, ఇమ్మడి పద్మ భక్తులు పాల్గొన్నారు

## పేస్ క్యాప్చర్ కాక కుస్తీలు పడుతున్న అంగన్వాడి టీచర్లు

- సిఐటియు జిల్లా నాయకులు సురేష్




**కామారెడ్డి ,జూలై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లాలో వివిధ గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాల నిర్వహణ కోసం కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు రెండు యాప్ లను నిర్వహిస్తున్నాయని వాటిలో రాష్ట్ర ప్రభుత్వం. ఎన్ హెచ్ టీఎస్. యాప్ ను. కేంద్ర ప్రభుత్వం. పోషణ్ ట్రాకర్ యాప్ లను. అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్నారని ఎన్ హెచ్ టి హెచ్. యాప్ ను కొనసాగించిపోషణ్ ట్రాకర్ యాప్ ను తొలగించాలని సిఐటియుజిల్లా కమిటీ సభ్యులుసురేష్ అన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. పోషణ్ ట్రాకర్ యాప్ నిర్వహణ అంగన్వాడీలకు తలకు మించిన భారమైనదని. ఈ యాప్ ఒకసారి ఓపెన్ అయితే ఒకసారి ఓపెన్ కాదని గంటల సమయం కేటాయించవలసింది రోజు ఉదయం 10 గంటల సమయం కేటాయించి ఓపెన్ చేస్తే ఒక యాల ఓపెన్ అయితే ఎంతసేపు ఉంటుందో ఎంతసేపు ఉంటుందో అర్థం కాని పరిస్థితి ఈ యాప్ నిర్వహణ భారంతో అంగన్వాడి టీచర్లకుబీపీలు షుగర్లువచ్చే అనారోగ్య పాలు అయ్యే ప్రమాదం ఉన్నదని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ యాప్ ను రద్దు చేయాలని సురేష్ అన్న కేంద్ర రాష్ట్ర. ప్రభుత్వాలను కోరారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల నిర్వహణకు ఒక యాప్ ఉంటే సరిపోతుందని అది కూడా. ఎన్ హెచ్ టి ఎస్. యాప్ ను కొనసాగించి వారి ఇబ్బందులను తీర్చాలని పోషణ్ ట్రాకర్ యాప్ లోపేస్ క్యాప్చర్ అయితేనే ఫుడ్ ఇవ్వాల్సి వస్తుందని. ఈ పేస్ క్యాప్చర్ వలన అలబ్ధిదారులు కూడా ఇబ్బందులు పడవలసి వస్తుందని ఒక నెల అయితే ఒక నెల కావటం లేదని. ఏ డిపార్ట్మెంట్లో లేని విధంగా. ఐసిడిఎస్. లో. పేస్ క్యాప్చర్ విధానాన్ని ప్రవేశపెట్టడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. నెలకు లక్ష రూపాయలు జీతం తీసుకుంటున్న వాళ్లు కూడా ఈ ఇబ్బందులు. ఈ టెన్షన్లు పడటం లేదని వీరి పని భారాన్ని తగ్గించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని సురేష్ అన్న అన్నారు. అంగన్వాడి టీచర్లకు నెలకు 13వేల ఆరు వందల రూపాయలు వేతనం ఇస్తూ24గంటలు పని చేపిస్తున్నారని మహిళలని కూడా చూడకుండా వారిపై ఎంత పనిపారం పెంచడం న్యాయం కాదని అని అన్నారు.

## నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి:పోలీస్ కమిషనర్ వెల్లడి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 15:** ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.లిఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జె ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.లిఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలి.లిమాల్స్, సినిమా థియేటర్స్, హొటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాలి.లిడ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.

లిజిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

లినిజామాబాద్ జిల్లాలో " ఏ " (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.లిబహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తు న్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియో గదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది. ముఖ్యగమనిక : పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయినఅతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు / ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది:16-07-2025 నుండి తేది 31-07-2025 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

# గంభీరావుపేటలో భారీగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 15 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నిరుపేదలు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స చేయించుకోవడంలో వారికి ఆర్థికపరమైన సమస్యలు రావడం పట్ల సహాయ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోవడం వలన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థికంగా నిలబడడం కోసం 13 మంది నిరుపేదలకు 4,15,500 రూపాయల విలువగల సియంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు లబ్ధి పొందిన నిరుపేదలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన లొ కొనసాగుతున్న విధానాన్ని ఈ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు బిఆర్ఎస్ పాలనలో ఎనాడు పేద ప్రజలను



పట్టించుకున్న పాపాన పోలేదన్నారు,కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన వచ్చిన తర్వాత నిరుపేదలకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని దీమా వెక్తపరిచారు ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య మరియు అభివృద్ధి విషయంలో ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ పరితపించే మహా నాయకులు పొన్నం ప్రభాకర్,ఆది శ్రీనివాస్ ఈ ప్రాంత ముద్దుబిడ్డ కేకే మహేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .



ఈ కార్యక్రమంలో ఎయంసి డైరెక్టర్ కోటలింగం ఎడబోయిన ప్రభాకర్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య పార్టీ సోషల్ మీడియా శంకర్, పార్టీ సీనియర్ నాయకులు నుశ్రాతుల హుస్సేన్, బంగ్లా రాజుగౌడ్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం బాబు, నాంపల్లి పెద్దవేని మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతం చేయాలి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 15 :**సంగారెడ్డి జిల్లా మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతం చేయాలి మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి మహిళా శిశు సంక్షేమంపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య సంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృ ద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అవగాహన పెంచుతూ సౌండ్ లైబ్రరీ వంటి వినూత్న కార్యక్రమాలపై సమీక్ష, అలాగే సఖి కేంద్రం ద్వారా మహిళల హక్కుల పరిరక్షణ, జిల్లా మహిళా సాధికారత ద్వారా జరుగుతున్న కార్యక్రమ సేవలు, నైతిక, న్యాయ సహాయ సేవలపై కార్యాచరణ ప్రణాళికలను పునః సమీక్షించారు ఈ సందర్భముగా జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్ ద్వారా పూర్వ ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవల అమలును సమీక్షించారు. అలాగే, మిషన్ వాత్సల్య పథకం ద్వారా పిల్లలకు ఇవ్వబడే స్పాన్సర్‌షిప్, దత్తత, బాలసదనాలు, శిశురక్షణ కేంద్రాల నిర్వహణపై వంటి



అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య ... మాట్లాడుతూ జిల్లా మహిళ సాధికారత, సఖి కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతంగా చేయాలని సూచించారు .మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని తెలిపారు . అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆహారం, విద్య, ఆరోగ్య పరిరక్షణపై నిరంతర పర్యవేక్షణ జరపాలని పేర్కొన్నారు . దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు .ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మహిళా



శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓలు చంద్రకళ, జయరామ్, ప్రియాంక, అంజ మ్మ, సుజాత, డీసీపీఓ రత్నం, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సౌమ్య, జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, సఖి కేంద్రం కోఆర్డినేటర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆపరేషన్ ముస్కాన్ టీం అధికారుల తనఖీలు

**వాంకిడి జూలై 15 (తెలంగాణ పత్రిక):-**ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా 11వ విడతలో ఆసిఫాబాద్ డివిజన్ టీం అధికారులు మండల కేంద్రంలోని పలు వస్త్ర, కిరణ, ద్విచక్ర వాహనం సేవ కేంద్రాల్లో, బేకరి మరియు హెూటళ్ళలో తనిఖీలు నిర్వహించి, దుకాణాల యజమానులు 18 సంవత్సరాల లోపు బాల కార్మికులను ఎవరిని కూడా పనికి పెట్టుకోవద్దని ఎవరైనా పనిలో పెట్టుకుంటే ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50,000 జరిమాన విధించడం జరుగుతుందనిఅవగాహన కల్పించారు.అనంతరం టీం ఎస్సై గారు మాట్లాడుతూ.. దుకాణాల్లో బాల కార్మికులు ఎవరైనా పనిచేస్తూ ఉన్నట్లయితే



1098 మరియు 100 కు ఫోన్ చేసి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరని, తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపాలని,దేశ భవిష్యత్తు తరగతి గది లోనె నిర్మించ బడుతుందని , కావున పిల్లలు తరగతి గదిలో ఉండాలి కాని పనిచేస్తూ కాదు అని ,పిల్లలు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయి కి వెళ్ళాలని,డి.చంద్రశేఖర్ రావు గారు తమ విలువైన సందేశాన్ని అందించారు.రాష్ట్రంలో మరియు జిల్లాలో అసలు బాల కార్మికులు లేకుండా చేసి, పిల్లల మొఖం లో ఎల్లప్పుడు చిరునవ్వు చూడాలనే లక్ష్యంతో ఆపరేషన్ ముస్కాన్ పని చేస్తు ఒదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం సామాజిక కార్యకర్త డొంగ్రి ప్రవీణ్ కుమార్, పిల్లల సహాయ లైన్ కేసు లో పనిచేస్తున్న అధి కారులు సుకన్య, శ్రీనివాస్ డబ్లు.పి.సి లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

# చారకొండ యూనియన్ బ్యాంకులో జాతిపితకు అవమానం

- బ్యాంకు మేనేజర్ తీరుపై ఖాతాదారుల ఆగ్రహం
- బిబ్యాంక్ మేనేజర్ పక్కనే మూలకు వేసిన గాంధీజీ చిత్రపటం

**తెలంగాణ పత్రిక చారకొండ:** స్వాతంత్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి నాగరర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ లో అవమానం జరిగింది. బ్యాంక్ మేనేజర్ రమేష్ చాంబర్ లో గాంధీ చిత్రపటాని ఒక మూలకు పడేసిన ఎదుట బుక్కులు ,ఫైల్స్ అడ్డంగా పెట్టి ఉంచారు. బ్యాంక్ మేనేజర్ , సిబ్బంది జాతిపితను అవమానం పరచడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జాతిపిత చిత్రపటానికి సరైన స్థానంలో పెట్టి గౌరవించాలని పలువురు కోరుకుంటున్నారు. అలాగే అసభ్య పదజాలముతో నిత్యం ఖాతాదారులను



దూషిస్తున్న మేనేజర్ పై చర్యలకు డిమాండ్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్ బ్యాంక్ కు వచ్చే ఖాతాదారులపై నిత్యం దురుసు ప్రవర్తనతో వివాదాలకు కేరాఫ్ గా మారాడు. వివిధ పనుల నిమిత్తం వచ్చే రైతులు, మహిళలకు, వృద్ధులకు సరైన సేవలు అందించకుండా రోజుల తరబడి బ్యాంక్ చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బందులు పెడుతున్నాడని వారు వాపోతున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై విధి రౌడీలా ప్రవర్తిస్తూ తాము ఇలాగే పని చేస్తామని ఇక్కడ నచ్చకపోతే మీకు నచ్చిన బ్యాంక్ లో పని చేసుకోవచ్చని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని పేర్కొన్నారు. గట్టిగా ప్రశ్నిస్తే మీకు దిక్కున్న చోట చెప్పుకొండని నేను ఇలాగే పని చేస్తానని దమ్ముంటే నన్ను ఇక్కడ నుంచి ట్రాన్స్ ఫర్ చేయించాలని సవాలు విసురుతున్నాడని తెలిపారు. మరికొందరిపైన అయితే ప్రత్యక్ష దాడులకు సైతం పాల్పడుతూ బ్యాంక్ నుంచి బయటకు వెళ్ళిపోవాలని చెబుతున్నాడని ఖాతాదారులు తెలిపారు. ఇంతకు ముందు ఏ మేనేజర్ కూడా ప్రవర్తించని విధంగా ప్రస్తుత మేనేజర్ రమేష్ దురుసు గా ప్రవర్తిస్తూ ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి మేనేజర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రేషన్ కార్డులు పేదలకు వరం

- యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్

**జమ్మికుంట జూలై 15 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ చొరవతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి మరియు మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమనేని పరుశు రాం, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం లో పేదలు సుభిక్షంగా ఉండాలనే ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందనీ, రేషన్ కార్డు పేదవారి ఆత్మగౌరవం అని అన్నారు. 10 యేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వాలన్న ఆలోచన మాత్రం చేయలేదనీ, మన ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం కోసం రేషన్ షాపుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నరన్నారు. కొత్తగా 5.6 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు అయినవనీ, 26 లక్షల మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులలో నమోదు చేసి, 3.10 కోట్లమందికి సన్నబియ్యం పంపిణీ జరుగుతుందనీ తెలిపారు. రైతులు సంతోషంగా ఉంటేనే ఇందిరమ్మ ఆత్మ సంతోషంగా ఉంటుందనీ, సోనియమ్మ కల నెరవేరుతుందనీ అన్నారు.




బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజాధనాన్ని దోచుకుందే తప్ప, పేదవారికి పట్టడం అన్నం పెట్టాలన్న ఆలోచన మాత్రం చేయలేదన్నారు. ప్రజలంతా ఆశీర్వాదాలతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పాతకాల రమేష్, రేవంత్, మండల ఉపాధ్యక్షులు అరుణ్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబుషి అజయ్, యూత్ నాయకులు రాచపల్లి రాజు, ఏరెడ్డి సతీష్, జావిద్, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను, బండి పవన్, దీపక్, వెంకటేష్, అష్రఫ్, జాన్సన్, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరేయాలి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, వొడితల సతీష్ కుమార్






**హుస్నాబాద్, జులై 15 (తెలంగాణ పత్రిక) :**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో మంగళవారం హుస్నాబాద్ మండలం మరియు అక్కన్నపేట మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు.భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# వైద్యనాథ్ కు అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి

**తెలంగాణ పత్రిక జూలై 15 సంగారెడ్డి.జిల్లా :**వ్యవసాయ శాఖ లో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ వైద్యనాథ్ కు అసిస్టెంట్ డైరెక్టర్గా పదోతలు పొందారు.రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది.వైద్యనాథ్ మాట్లాడుతూ తనకు పదోన్నతి రావడం ఆనందంగా ఉందని అన్నారు.మరింత బాధ్యతగా పని చేస్తానని పేర్కొన్నారు.



# మల్లూరు మేడారం రామప్ప లక్నవరం విహార యాత్ర కోసం స్పెషల్ బస్

- జూలై నెల 20వ తేదీన ఆర్టీసీ స్పెషల్ బస్ హుజురాబాద్ డిపో మేనేజర్



**హుజురాబాద్ జూలై 15 (తెలంగాణ పత్రిక) :**హుజురాబాద్ పట్టణం, జమ్మికుంట మండలం లోని ప్రయాణికులకు మల్లూరు , మేడారం , రామప్ప , లక్నవరం వెళ్ళే వారికి అవకాశం కల్పిస్తున్నాం అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు.జూలై 20 తేదీన ఉదయం 06:00 గంటలకు హుజురాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్ ఏర్పాటు చేశాం అని ప్రయాణికులకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని తెలిపారు. బస్ టికెట్ ధర పెద్దలకు 800 /- మరియు పిల్లలకు 430 /- అడ్వాన్స్ బుకింగ్ కొరకు డియం:99 59225 924ఎస్ టి ఐ:9704833971మరియు 9866117385,924 71595 35,9177324963 సంప్రదించండి. అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు. అలాగే ప్రయాణికులతో పాటు, విహార యాత్ర కోసం వెళ్ళే వారికి మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలకు అతి తక్కువ ధరకు స్పెషల్ బస్ ఇస్తాము అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలి అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు.

# అంతంతమాత్రమే అధికారుల పర్యవేక్షణ

- కాంట్రాక్టర్ తప్పిదమా



**దుబ్బాక, జూలై15(తెలంగాణ పత్రిక):**అంతంత మాత్రమే అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ చేసి... ఏం జరుగుతుందో చూసి చూడనట్టుగా అధికారుల తీరు వర్ణనాతీతం. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. గర్భిణీలకు, బాలింతలకు, వారి పిల్లల ఎదుగుదలకు, ప్రభుత్వం గుడ్లు, బాలమృతం పంపిణీ చేస్తున్నది. ఈ క్రమంలో ఓ బాలింత స్త్రీకి అంగన్వాడి కేంద్రం సెంటర్ 2 లో వచ్చిన గుడ్లతో బాలింతలకు నిరాశే ఎదురైంది. ఆ గుడ్డులో మాత్రం నల్లటి రంగులో గడ్డలాగ కంపు కొట్టి దుర్వాసన రావటం దుబ్బాక మండలంలోని చీకోడ్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చోటుచేసుకుంది. గుడ్లు కుల్లిపోయినట్లు గతంలో రాజక్కపేటలో ఉన్న ఓ అంగన్వాడి కేంద్రంలో ఇలాంటి సంఘటనే జరిగింది. ఇంత జరుగుతున్నా అధికారులు ఎం చేస్తున్నట్టు, ఇందుకు ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు.

కాంట్రాక్టర్ పై చర్యలు ఏవి.ఇదంతా జరుగుతున్న కూడా కాంట్రాక్టర్ నాణ్యమైన గుడ్లు ఎందుకు సరఫరా చేయడం లేదు, ఇలానే చేస్తే గర్భిణీ, బాలింతల ప్రాణాలు ఏమైనపోతవి ఐసిడిఎస్ అధికారులు ఎందుకు మౌనంతో ఉన్నట్లు.జిల్లా ఉన్నత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# బీడీ కార్మికులకు ఎలాంటీ షరతులు లేకుండా 4016 రూ,ల జీవన భృతి ఇవ్వాలని మంత్రి సీతక్కకు వినత



**కామారెడ్డి, జూలై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** హైద్రబాద్ లో ప్రజా భవనం లలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ అభివృద్ధి మరియు స్త్రీ శీశు సంక్షేమ మంత్రి వర్యులు,సీతక్క గారికి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆద్వర్యంలో వినతిపత్రం అంద జేసినారు, తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులందరికి ,2014,పిబ్రవరి 28,కటాఫ్ తేదిని తొలగించి ,ఎలాంటి షరతులు లేకుండా,4016,రూ,ల జీవన భృతి బీడీ పరిశ్రమ లో పనిచేయు, బీడీ కార్మికుల కు, ప్యాకర్లకు,బట్టి చటన్, టేకేదార్ ,ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నగరపు యెల్లయ్య, లు,బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న సహా కారంతో, మంత్రి సీతక్క ను కలిసి వినతిపత్రం అందజేసినారు,

మంత్రి సీతక్క ఇట్టి సమస్య పై,అనుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకేల్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు, అనుకూలంగా స్పందించి న, మంత్రి గారికి, మంత్రి గారిని కల్పించిన బహుజన యుద్ధ నౌక సోమన్న కృతజ్ఞతలు,

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన: బంటు భూమేష్



ఎల్లారెడ్డి, జులై15(తెలంగాణ పత్రిక ):కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్కను జిల్లా కాంగ్రెస్ నాయకులు బంటు భూమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించడం జరిగింది.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



పరకాల నియోజకవర్గం జులై 15 తెలంగాణ పత్రిక :గీసుకొండ గ్రామంలో సోమవారం రోజు అనారోగ్యంతో మరణించిన తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ సిటిజన్, నిరుపేద వ్యక్తి అయిన చిలుక యాకూబ్ అంత్యక్రియల సహాయార్థం, మన గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి పంపిన రూ5000/- ల ఆర్థికసహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అంద జేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాం మూర్తి, ముల్క సత్యనారాయణ, యాదగిరి కుమారస్వామి,
కత్తి వెంకటేశ్వర్లు, ఇనుముల ప్రభా కర్, తెలంగాణ ఉద్యమకారులు నాంపెల్లి శ్రీనివాస్, మేకల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బీసీల మహాధర్నాలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి జూలై 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో బీసీల మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ .కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని, అలాగే విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఊరికనే బీసీలకు 42 శాతం అని ఓట్ల కోసం చేస్తున్నటువంటి గ్రామము కాంగ్రెస్ ప్రభుత్వం బయటపెట్టాలని ఆయన వివరించారు. బీసీ బిల్లు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికల నిర్వహించినప్పుడే విద్య ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచినప్పుడే బిసి బిల్లు అయినట్లుగా భావిస్తామని ఆయన తెలిపారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనగానే అందరూ బీసీలు ఓ అయిపోయింది అనుకొని తల పట్టుకుంటున్నారని ఆయన వివరించారు. ప్రతి గ్రామంలో చూసినట్లయితే బీసీ డిక్లరేషన్ ఇంకా కాలేదు కాబట్టి కరెక్ట్ అయిన పద్ధతిలో బిసి ప్రజా ప్రతినిధులు ఫోరం అధ్యర్యంలో బీసీలకు 42 శాతం డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో ఇవ్వాలని ఆయన కోరారు. అలాంటప్పుడే బీసీలకు రిజర్వేషన్ అమలుపరిచినట్టు బీసీలు నిలబడి ఓట్లలో గెలిస్తేనే రిజర్వేషన్ వచ్చినట్లని ఆయన తెలిపారు.

# వివాహ వార్షికోత్సవంలో వేడుకలు ఘనంగా



తెలంగాణ పత్రిక జూలై 15మునిపల్లి మండల :బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మునిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి న్యాయవాది శ్రీ మంతూరి శశి కుమార్ బుసారెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీమతి మంతూరి స్వప్న గార్ల వివాహ వార్షికోత్సవము వారి నివాసంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థానిక నాయకులతో కలసి పాల్గొన్న మునిపల్లి మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మలిదశ ఉద్యమకారుడు బండారి పాండు ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు ఎం ఆనంద్ రావు మునిపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు చీలపల్లి మౌలానా నాయకులు గొర్రె గట్టు విట్టల్
డాక్టర్ సుల్తాన్ హద్దు నాన్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా



సంగారెడ్డి జూలై 15 (తెలంగాణ పత్రిక ) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :శిగాచి పరిశ్రమ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,వీరయ్య మాట్లాడుతూ సిగాచి యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శివాజీ పరిశ్రమలో జరుగుతున్నటువంటి పరిణామాలు నాటకీయ పరిణామాలను ఏమని పిలువాలో అర్థం కాకుండా ఉందని ఆయన తెలిపారు. ఇలాంటప్పుడు పరిశ్రమ యజమాన్యాన్ని అరెస్టు చేసి సరియైన పద్ధతిలో తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేస్తామని చెప్పి ఇంతవరకు పట్టించుకోవడంలేదని ఆయన యొక్క కార్యక్రమంలో తెలిపారు. అప్పటివరకు మంత్రులు గాని కలెక్టర్ గాని ఎమ్మెల్యేలు గానీ ఎవరైనా వచ్చి మాట్లాడి చేతలు దులుపుకున్నారని ఇలాంటి ఘోరమైన పరిస్థితులు రాకుండా కార్మికులకు ముందే చట్టబద్ధత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి విషయంలోనూ చి గాచి పరిశ్రమ యజమాన్యం ఇప్పటికైనా కళ్లు తెరిచి మరణిస్తే కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు తరపున కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్లేశం, యాదగిరి, జయరాజ్ సిఐటియు కార్మికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధర్ వాగు తండ లో ఘనంగా శీత్ల పండుగ వేడుకలు



అక్కంపేట్ మండల్..15.. తెలంగాణ పత్రిక :అక్కన్నపేట మండల కేంద్రంలోని బోధర్వాగు తండాలో శీతల పండగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతల పండుగ అనేది బంజారాల యొక్క సాంప్రదాయ ఆనవాయితీగా జరుపుకునే పండుగ ఈ పండుగలో ఏడుగురు భవాని మాతలు దోలాంగర్, కేంకాళి, మేరామ, శీతాల, తుల్జా, హింగ్లా, మంత్రాల్ ఇలా ఏడుగురు భవాని మాతలను పూజిస్తారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురవాలని గోర్లు మేకలు కోళ్లు పశుసంపద పెరగాలని దూర్చకు పాలు సరిపోను ఉండాలని గడ్డి బాగా దొరకాలని అటవీ సంపద త్వరగా కూడదని శీతల పండగ జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం వాన కాలం సీజన్లో పెద్ద పూసల కార్తెలో ఈ పండుగను నిర్వహించుకుంటాము గిరిజనుల సాంప్రదాయంగా ఈ పండుగను జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో గోర్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు రాజు నాయక్, మరియు తండా నాయకులు గుగులోతు ఇక్కా నాయక్, సర్దార్ నాయక్ శ్రీనివాస్ నాయక్, శివలాం నాయక్, శ్రీకాంత్ నాయక్, తిరుపతి నాయక్ మరియు తండా పెద్దమనుషులు పాల్గొన్నారు...

# ఏం సింగ్ తండాలో. ఘనంగా శీత్ల పండుగ వేడుకలు



అక్కంపేట్ మండల్..15.. తెలంగాణ పత్రిక : అక్కన్నపేట మండల కేంద్రంలోని. ఏం సింగ్ . తండాలో శీతల పండగ ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతల పండుగ అనేది బంజారాల యొక్క సాంప్రదాయ ఆనవాయితీగా జరుపుకునే పండుగ ఈ పండుగలో ఏడుగురు భవాని మాతలు దోలాంగర్, కేంకాళి, మేరామ, శీతాల, తుల్జా, హింగ్లా, మంత్రాల్ ఇలా ఏడుగురు భవాని మాతలను పూజిస్తారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురవాలని గోర్లు మేకలు కోళ్ల పశుసంపద పెరగాలని దూర్చకు పాలు సరిపోను ఉండాలని గడ్డి బాగా దొరకాలని అటవీ సంపద త్వరగా కూడదని శీతల పండగ జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం వాన కాలం సీజన్లో పెద్ద పూసల కార్తెలో ఈ పండుగను నిర్వహించుకుంటాము గిరిజనుల సాంప్రదాయంగా ఈ పండుగను జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో గోర్ సేన . రాజు నాయక్, మరియు తండా నాయకులు రిప్లై నాయక్. జగ్ మాల్. నాయక్ పాల్గొన్నారు...

# జన్మదిన వేడుకల్లో కొలన్ హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా అవిజె జేమ్స్ మనవరాలి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టరేట్లో వైద్యనాథ్ కు అసిస్టెంట్ డైరెక్ట్ గా పదోన్నతి



సంగారెడ్డి జూలై 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :సంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖలో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న వైద్యనాథ్ కు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్యనాథ మాట్లాడుతూ తనకు పదోన్నతి రావడం ఆనందంగా ఉందని తెలిపారు. పదోన్నతి రావడం అనగానే సంతోషంగా ఒక రకంగా బరువు బాధ్యతలు పెరిగాయని ఆయన తెలిపారు. ప్రతివారికి పదోన్నతి ఉంటుంది కానీ బరువు బాధ్యతలు కూడా పెరుగుతాయి అన్నది నిజమని తెలుసుకోవాలి అలాంటప్పుడు బరువు బాధ్యతలను మరింత కష్టపడి పని చేస్తేనే బాధ్యతయుతంగా పనిచేసిన వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ అని తెలుస్తుందని ఆయన తెలిపారు. బాధ్యత పెరిగినందుకు మరింత బాధ్యతగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఆధారం



ఎల్లారెడ్డి, జులై15(తెలంగాణ పత్రిక ):సదాశివనగర్ మండలం మర్కల్ సాంఘిక మహిళా డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం సందర్భంగా విద్యార్థినీలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారమని ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పచ్చదనం అత్యవసరమన్నారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సెక్రెటరీ,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సొసైటీ వద్ద రైతులు ధర్నా





కోటగిరి తెలంగాణ పత్రిక జులై 15 : కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘం వద్ద లింగాపూర్ గన్నారం రైతులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా సందర్భంగా దేగం హనుమంతు మాట్లాడుతూ.... లింగాపూర్ శివారులో 18వందల ఎకరాల భూమిని రైతులు పంటలను పండిస్తున్నారని అన్నారు. ఎరువులు కొత్తపల్లి సహకార సంఘం గోదాం నుండి నుండి తీసుకపోవడంలో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘం తరపున భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతుల ఎరువుల కొరకు గోదాం నిర్మాణం చేపట్టాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని చైర్మన్ పై అగ్రహం వ్యక్తం చేశారు. సహకార సంఘంలో రుణాలు ఇవ్వడం లేదంటూ మండిపడ్డారు. సహకార సంఘంలోని పరిధిలో ఉన్న రైతులకు పెట్టుబడి కోసం రుణాలు ఇవ్వకపోవడంపై రైతులు మండిపడుతున్నారు. ఎప్పటికైనా చైర్మన్ స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు. లేనియెడల డిసిఒ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడె కొండారెడ్డి శంకర్ శేఖర్ రవి లింగాపూర్ గన్నారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెన మండల ఆటో యూనియన్ అధ్యక్షునిగా బొంగు నర్సింగరావు



తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల ఆటో యూనియన్ అధ్యక్షునిగా బొంగు నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు అదేవిధంగా ఉపాధ్యక్షులుగా మూడెం రాజా గౌడ్ ను ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఆటో యూనియన్ కు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటామని అన్నారు ఆటో యూనియన్ సంఘాన్ని బలోతున్ చేయడానికి అన్ని సాయి శక్తులు కృషి చేస్తామని వారు తెలిపారు మండల గౌరవ అధ్యక్షులుగా గుడిసెల వెంకటేశ్వర గౌడ్, కమిటీ సభ్యులుగా చిట్యాల శంకర్ బొడిగెల ఉమేష్ గౌడ్ లక్ష్మణ్ ,విజయ్ మోతిరామ్, విజయ్ కుమార్ రాజకుమార్ వెంకటేష్ సతీష్ లు ఉన్నారుఈ సమావేశంలో పాల్గొన్నవారు ,నందు, వెంకటేష్ ,కృష్ణ ,బాబా ,లతీఫ్ , శంకర్. ప్రశాంత్ ,కళ్యాణ్ ,నరేష్ ,భీమయ్య

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిసిన కొదురుపాక గ్రామ గొర్రె ల కాపర్ల సంఘం సభ్యులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 15): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన గొర్రె ల కాపర్లు చాల మంది తమ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కోదురు పాక పాత గ్రామం నుంచి ఆరెండర్ కాలనీకి వచ్చిన అనంతరం గొర్రె ల కాపర్లు అనేక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొ



ంటున్నారు. గడిచిన ఎనిమిదేళ్ల కాలంలో వారి సమస్యలకు ఎలాంటి పరిష్కారం లభించలేదు. ఈ సమస్యలపై ఈరోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్,ఆధ్వర్యంలో కరీంనగర్ లో కలవడం జరిగింది . గొర్రెల మేత కోసం ఐదు ఎకరాల స్థలాన్ని, గొర్రెల మంద కోసం షెడ్లను నిర్మించాలని ఎమ్మెల్యే,ని కోరడంతో వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడటంతో పాటు లెటర్ రాశారు. గ్రామంలో 5 ఎకరాల స్థలాన్ని అతి త్వరలోనే కేటాయిం చనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అలాగే గొర్రె ల కాపర్ల మంద ఏర్పాటు చేసుకోవడానికి షెడ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకుం టానని తెలిపారు. గొర్రెల కాపరుల సమ స్యల పరిష్కారానికి చొరవ తీసుకొని సాను కూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్,కి నాగుల వంశీ గౌడ్, యాదవ సంఘం సభ్యులు.ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### రైతులపై పలక భూ నీ న వర్షం

మా పై అలక బునకు
మా చేలాన్ని బిల్లు
అయ్యి బిక్కు బిక్కు
మంటున్నాయి
రైతు ఆకాశం వైపు
ఆతృతగా చూస్తున్నాడు
ఉల్లాన్ని కప్పకప్ప కావడి
అడుతున్నాయి
ఊరు దేవతల
పండుగలు చేస్తున్నాయి
నీకై తపిస్తూ
సకల జీవ రాశి
వేచి చూస్తుంది
రావమ్మాజి
నిన్నే నమ్మిన రైతు
పై చూపు కరుణ
తొలకరితో పలకరించి
మరుసటి కి మాయం
అయ్యి దాగుడు మూతలు
అడుతున్నావు
చేతులెత్తి మొక్కుతున్నాం
రావమ్మా మా చేన్లలో
కురువమ్మాజి
పచ్చని పంటలు పండిస్తాం
అమ్మ
మేము బుక్కెడు తిని
నలుగురికిజి
బుక్కెడు పెట్టె రైతునమ్మా
రైతు బతుకు రౌతు
అవునమ్మ
కురువు అమ్మ కరువు తరుము
అమ్మ మా వానమ్మ

ఉమాశేషారావు వైద్య
లెక్చరర్జి
కామారెడ్డిజి
9440408080

# సీసీ కెమెరాలు చాలా ప్రాముఖ్యం



■ చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీ

చిన్నకోడూరు / సిద్దిపేట, జులై 15 (తెలంగాణ పత్రిక):గ్రామాలలో నేరాల నియంత్రణకు అపరిచితమైన వ్యక్తుల గుర్తింపుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరికి సిసి కెమెరాల ప్రాముఖ్యత పట్ల అవగాహన అవసరమని చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీ తెలిపారు. మంగళవారం మండలంలోని గోనపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడారు. హనుమాన్ మందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ ప్రజాప్రతినిధులు ఎస్ఐని శాలువాతో సత్కరించారు. గ్రామాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు.

# ఎంపిడివో ను సన్మానించిన భారాస నాయకులు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 15 :-నేరడిగొండ నూతన ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్ ను నేరడిగోండ అభివృద్ధి అధికారి కార్యాలయంలో భారాస నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం మండల అభివృద్ధికి తోడ్పడలని కోరారు. సన్మానించిన వారిలో బోరిగాం మాజీ సర్పంచ్ జాదవ్ పవన్, నేరడిగొండ మాజీ వార్డు సభ్యులు రాథోడ్ రాజశేఖర్, యువ నాయకులు బాక్రే లక్ష్మణ్, రాథోడ్ పాండు, రాథోడ్ నకులుడు, వడ్డెర సంఘ మండల అధ్యక్షులు బొంతుకుల శ్రీను, నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పురుషోత్తం, ప్రసాద్, బొదాస్ శంకర్, కుంచపు గోవింద్, గోగుల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



■ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంచరాదు

■ మున్సిపల్ పరిధిలో పరిశుభ్రతను పరిశీలించిన కమిషనర్ మల్లికార్జున్



హుస్నాబాద్, జూలై 15 (తెలంగాణ పత్రిక) : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు ఇంటి పరిసర ప్రాంతంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో వందరోజుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిం చారు. మున్సిపల్ సిబ్బంది చేస్తున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలిం చారు.16 వ వార్డులోని పబ్లిక్ టాయిలెట్ ను పర్యవేక్షించడం జరిగిం దని,అనంతరం 5 వ వార్డు లో సిపిఐ కార్యాలయం ముందు నిల్వ ఉన్న నీటిని మోటార్ సహాయంతో తొలగించడం జరిగిందని అన్నారు.7 వ వార్డులోని డిపో వెనకాల ఉన్న పార్క్ ను క్లీనింగ్ చెయ్యడం జరిగిందని,పార్క్ క్లీనింగ్ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ, కమిషనర్ అనబేరి చౌరస్తా వద్ద నిర్మాణంలో ఉన్న కల్వర్టును పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఇంచార్జ్ ఆర్ ఐ ప్రసాద్ ,పర్యావరణ అధికారి రవికుమార్ గారు,వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ

- డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**జమ్మికుంట జూలై 15 (తెలంగాణ పత్రిక) :**స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందని. ఎన్నికల బరిలో నిలిచేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జమ్మికుంటలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సిపిఐ పోటీ చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే మండలాల వారిగా పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించుకుంటూ కార్యాచరణను రూపొందించుకుంటూ ముందుకు వెళ్తామని స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిపిదేయంగా ఎన్నికల బరిలో నిలుస్తామని హుజురాబాద్ నియోజకవర్గం లో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేస్తామని ఇందుకు అనుగుణంగా క్యాడర్ ను సన్నద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేటికీ అర్హులకు పంపిణీ చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్లు నిర్మించి పేదలకు పంచకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుందని అటు

బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోవడం పేదల పట్ల ఆపార్టీలకు ఎంత ప్రేమ ఉందో తెలియజేస్తుందని అన్నారు. తక్షణమే జమ్మికుంట మండలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లలో ఇండ్లను పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకొని అర్హులైన వారందరికీ సిపిఐ ఆధ్వర్యంలో ఆక్రమిస్తామనిఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జమ్మికుంట, ఇల్లందకుంట సిపిఐ మండల కార్యదర్శిలు గజ్జి ఐలయ్య, మాదారపు రత్నాకర్ నాయకులు బొజ్జం రామ్ రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు రేషన్ కార్డ్ అందించడంలో డీల ఇచ్చోడ మండల ప్రజలందరూ విలవిల

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జులై 15:-** ప్రజల ఆశలతో....ప్రభుత్వాలు..అధికారులు కలిసి సామాన్య ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు... గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో అప్పుడిప్పుడు అంటూ నిరాశ పరిస్థితి ఇకనైనా ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలో నైనా సామాన్య ప్రజలకు రేషన్ కార్డులు అందుతాయని ఆశతో ప్రజా పాలనలో చేసిన దరఖాస్తులుఇటు మళ్ళీ తీసుకొని రేషన్ కార్డులు మేమే ఇస్తామంటూ హామీలు బలికిన ప్రజా ప్రభుత్వం సామాన్యుడి నోటికాడికుడు లాక్కున్నట్టు చేసిన రెవెన్యూ అధికారులు...సేవలో చుట్టూ... ఇటు రెవెన్యూ కార్యాలయము చుట్టూ చెప్పులు అడిగే వరకు తిరిగిన ఎలాంటి ఫలితం లేకుండా పాయే. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం 14 తేదీన 4 రేషన్ కార్డులు విడుదల నుండి 15 తేదీ వరకు 50 60 విడుదల అయినట్టు తెలుస్తుంది అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమక్షంలో 14 వ తారీకు రోజున యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందారికి కొత్త రేషన్ కార్డులు




అందించామని మీడియా ముందు ప్రకటించారు. అయితే మరి ఇచ్చోడ మండలంలో కేవలం 100 శాతంలో ఒకటి రెండు శాతం కూడా ఇష్యూ చేయలేదు... దీనిపై వివరణ కోరగా రెవిన్యూ అధికారుల ... నిర్వాకం... ఉన్నత అధికారి సిగ్నేచర్ స్టాంప్ వెయ్యకుండానే డి ఎస్ ఓ ఆఫీస్ కు ఫార్వర్డ్ చేయడం జరిగింది.. అయితే అక్కడ వెరిఫికేషన్ చెయ్యగా ఇచ్చోడ మండలం ఎమ్మార్వో సైన్ అలాగే స్టాంప్ లేదని గ్రహించి రిజెక్ట్ చేసి పంపడం జరిగిందని డీఎస్ఓ అధికారి తెలియజేశారు.. ఇలా నిర్లక్ష్యంగా పనిచేసే సామాన్యుల ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న అధికారులను పై ఉన్నత అధికారులు దృష్టి సారించాలి.... సామాన్య ప్రజలు రేషన్ కార్డ్ బాధితులు వచ్చి అడిగితే మేము ఇంకా ఫీల్డ్ వర్క్ చేస్తున్నాం సర్వే చేస్తున్నాం అంటూ... రెవెన్యూ అధికారులు అంటున్నారు. బాధితునితో దురుసుగా ప్రవర్తిస్తూ నట్టు.. బాధితులు పేర్కొన్నారు అయితే పై అధికారి మాటలను కూడా లెక్క చేయని ... రెవెన్యూ అధికారి రేషన్ కార్డులు మొదలై ఇప్పటివరకు కేవలం నాలుగు నుండి మొదలుకొని 60 కూడా పూర్తి చేయని రేషన్ కార్డులు ఇలా అయితే ఇచ్చోడా మండలం ప్రజల కు మొత్తానికి ఈ ఏడాది రేషన్ కార్డులు అందినట్టే....... అందరూ రేషన్లు తీసుకున్నట్టే.....మరి ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని... బాధితులు కోరుతున్నారు...

## పంతులు తండాలో.. ఘనంగా శీత్ల పండుగ వేడుకలు



**అక్కంపేట్ మండల్..15.. తెలంగాణ పత్రిక :** అక్కన్నపేట మండల కేంద్రంలోని. పంతులు తండాలో..శీతల పండగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతల పండుగ అనేది బంజారాల యొక్క సాంప్రదాయ ఆనవాయితీగా జరుపుకునే పండుగ ఈ పండుగలో ఏడుగురు భవాని మాతలు దోలాంగర్, కేంకాళి, మేరామ, శీతాల, తుల్జా, హింగ్లా, మంత్రాల్ ఇలా ఏడుగురు భవాని మాతలను పూజిస్తారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురవాలని గోర్లు మేకలు కోళ్లు పశుసంపద పెరగాలని దూడ్చకు పాలు సరిపోను ఉండాలని గడ్డి బాగా దొరకాలని అటవీ సంపద త్వరగా కూడదని శీతల పండగ జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం వాన కాలం సీజన్లో పెద్ద పూసల కార్తెలో ఈ పండుగను నిర్వహించుకుంటాము గిరిజనుల సాంప్రదాయంగా ఈ పండుగను జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో గోర్ సేన . శీను . లావుడియా. తిరుపతి. . రాజు . అఖిల్. చిన్న. శీను.. వేణు. అనిల్. బానోత్ రాజు. రాకేష్.. జాటోద్ వినోద్.., వీర నాయక్. రైనా పాల్గొన్నారు..

## బిసి ప్రజా ప్రతినిధులు ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా

- ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** బీసి ప్రజా ప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్దంగా 42% బీసీ రిజర్వే షన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహి ంచాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద బిసి నాయకులు మహాధర్నా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేత శంబీపూర్ కృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేత శంబీపూర్ క్రిష్ణ డిమాండ్ చేశారు.

# చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లలో వసతి పొందుతున్న పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధిజులై 15 తెలంగాణ పత్రిక :** జిల్లాలోని చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ల లో వసతి పొందుతున్న చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.

ఈ మేరకు జిల్లాలోని 44 మంది అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. దీంతో వారు ప్రభుత్వంతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఏకంగా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అర్హత కలిగారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసిన రెండవ జిల్లా నిర్మల్ కావడం గర్వకారణమన్నారు.

# ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు



**రాయికల్ జూలై 15(తెలంగాణ ప్రతిక):**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో మంగళవారం పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు జిల్లా లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న, కోశాధికారి మాధవి, మండల అధ్యక్షుడు ఎనుగందుల వీరేశం తదితరులు పాల్గొన్నారు

# దొంగే..దొంగ దొంగ అని అన్నట్లుగా భూ కబ్జాదారులు

- భూ కబ్జాలకు పాల్పడిన వాళ్ళే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు..
- నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు..
- బహిరంగంగా చర్చకు సిద్ధం..
- ఆధారాలతో సహా కలెక్టర్ కి ఫిర్యాదు..
- భూ కబ్జాదారులారా ఖబర్దార్
- బోయిని సమ్మయ్య మాజీ సర్పంచ్..



**హుజురాబాద్ జూలై 15 (తెలంగాణ పత్రిక) :**భూ కబ్జాలకు పాల్పడిన వాళ్లే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని, బోయిని సమ్మయ్య మాజీ సర్పంచ్ అన్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. గత కొంతకాలంగా గ్రామంలో రాజకీయంగా నేనంటే గిట్టని కొంతమంది కలిసి, నేను భూమి కబ్జా చేశానని తప్పుగా ఆరోపణలు చేశారన్నారు. ఈ క్రమములో కోరపల్లిలో జమ్మికుంట మండలం తాసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన భూభారతి కార్యక్రమంలో బ్యానర్ పట్టుకొని నాపై అసత్యపు ప్రచారం చేసారన్నారు.కానీ దొంగే..దొంగ దొంగ అని అన్నట్లుగా బ్యానర్ ప్రదర్శించిన వాళ్లే భూ కబ్జాలకు పాల్పడ్డారని, వాళ్ల అన్ని వివరాలు నిన్నటి సోమవారం నాడు ప్రజావాణిలో కలెక్టర్ కి ఇవ్వడం జరిగిందన్నారు. మండల్ తాసిల్దార్ కార్యాలయం నుండి సమాచార హక్కు చట్టం ప్రకారం వాళ్ల కబ్జాల బాగోతం తీయడం జరిగింది అని తెలిపారు. పత్రికా ముఖంగా చూపెట్టడం జరుగుతుంది అని అన్నారు.అలాగే పాస్టర్ అనిల్ కుమార్ ఇతను మా గ్రామానికి ఆరు సంవత్సరాల క్రితం రావడం జరిగిందన్నారు. కానీ 20 సంవత్సరాల క్రితమే తనకి నారాయణరావు రాసినట్టుగా అతను మాట్లాడుతున్నాడని, కానీ పోల్సని నారాయణరావు చేతిరత అందరికీ తెలుసు అని, బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు. 969 / బి 5 గుంటలు భూమి రాయించుకొని 968 / ఏ మా తల్లి యొక్క భూమి పైకి వచ్చుకుంటా అమాయకులైన కొంత మందిని, ఎప్పుడు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తూ రాజకీయంగా గిట్టని వాల్ల తో చేతులు కలిపి నా మీద కక్ష పూరితమైన ఆరోపణ లు చేయడం జరుగుతుంది అని అన్నారు. అలాగే గిరవెన శ్రీనివాస్ వీళ్ళకి తోడుగా ఇతను ,,పాడి లీలాదేవి భూమిని నేను నాతో పాటు కొంతమంది యాదవులు కొనుగోలు చేస్తే దానిని కూడా 12 ఎకరాల 13 గుంటలు ఒక తప్పుడు ఆర్ వో ఆర్ సర్టిఫికెట్ సృష్టించుకుని తాసిల్దార్ భాస్కరరావు ఇచ్చినట్టుగా ఫేక్ సర్టిఫికెట్ సృష్టించడం జరిగింది అన్నారు తాసిల్దార్ భాస్కరరావు 2011 సంవత్సరం 6 నెలలో ఇక్కడ నుండి బదిలీపై వెల్లగా భాస్కరరావు 9 నెలలో ఉన్నట్టు అక్రమంగా రెవెన్యూ రికార్డులో భూమి ఎక్కించుకొని నాదే అనుకుంటూ అధికారుల చుట్టూ తిరుగుకుంటూ, నా మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఈ సందర్భంగా వివరించారు. అతనే స్వయంగా సివిల్ కేస్ కోర్టులో వేసిన దాంట్లో 40 ఎకరాల కబ్జాకు పాడి లీలాదేవి యొక్క భూమి వాళ్ల తండ్రి పేరు మీద వన్ బి లో ఎమ్మార్వో ఆఫీస్ లో భద్రంగా ఉన్న వన్ బీలో 12 ఎకరాల 11 గుంటలు ఎక్కించి రెవెన్యూ రికార్డులో ట్యాప్ రింగ్ కు పాల్పడ్డట్టుగా తెలిపారు. ఇతనితో పాటు పింగిలి రాకేష్ కాంగ్రెస్ పార్టీ ఫిషరీష్ చైర్మన్ అని చెప్పుకుంటూ మా ఊరి గోపాల్ రెడ్డి తల్లి పింగిలి నరసమ్మ పేరు గల భూమి971 సర్వే లో 18 గుంటలు భూమి వీళ్ళ తాత పేరు పింగిలి నరసయ్యగా ఉంటే పింగిలి నరసమ్మను, పింగిలి నరసయ్యగా దిద్దుకొని ఆ 18 గుంటలు మాది అని ఆ రికార్డులో మార్పు చేసుకొని వాళ్ళ తండ్రి పింగళి చెక్రపాణి పేరు మీద అట్టి భూమిని విలాసతూ చేసుకున్నారని అన్నారు. వారిదేమో రెడ్డి కులం, ఈ పింగిలి రాకేష్ దేమో తెనుగు కులం, పింగిలి రాకేష్ అనే వ్యక్తి చీటింగ్ చేసుకుంటూ,కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని దౌర్జన్యాలకు దిగుతూ,ఇతను నామీద ఫేస్బుక్లో, సోషల్ మీడియాలో,అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మా ఊరి కోరపల్లి మాజీ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ అనే వ్యక్తి, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి ద్వారా 889 సర్వేనెంబర్ 5 ఎకరాల 14 గుంటల భూమిని వాళ్ల భార్య కందికట్ల సంధ్యారాణి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. కానీ పింగళి వెంకటేశ్వర రెడ్డి కి,,నేను తీసుకున్న సమాచార హక్కు చట్టం పాహ నీ లో పట్టగనీ లేదు, కావాలని వెంకటేశ్వర రెడ్డి నీ మభ్యపెట్టి,రెవెన్యూ అధికారులను కూడా మభ్యపెట్టి, మధుసూదన్ దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా తెలిపారు. గత 15 సంవత్సరాలుగా మోకా మీదికి రాకుండా కొంతమంది పోలీసు వారి దగ్గరికి వెళ్లి,తప్పుడు సమాచారం ఇచ్చి, గత సంవత్సరము గొడవ పెట్టి అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. దీనికి అంతటికి కారణం కందికట్ల మదుసూదన్ , గరవేనా శ్రీనివాస్, ఫాస్టర్ అనిల్ లు వీరందరూ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కోరపల్లి గ్రామంలో బహిరంగా చర్చకు నేను సిద్ధమని తెలిపారు.వీళ్ళందరూ ఒక గ్రూపుగా ఏర్పడి వీళ్ళే తప్పుడుగా రెవెన్యూ రికార్డులను మార్చి, భూ కబ్జాలకు పాల్పడి తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి ఈ భూములు కబ్జా చేసిందే కాకుండా, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. తనపై పబ్లిక్ లో సోషల్ డ్యామేజ్ చేస్తున్నారని, వారిపై పరువు నష్ట ధావా వేసానాని,నోటీసులు కూడా ముట్టినాయని త్వరలో కోర్టుకు కూడా ఇడుస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఘనంగా సంతాప సభ హాజరైన టిడిపి శ్రేణులు



**తెలంగాణ పత్రిక జూలై 15 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఖమ్మం నగరం: ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ సంస్మరణ సభ పాలేరు ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిటిడి బోర్డ్ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొని ప్రసంగించి ఘననివాళ్ళులు అర్పించారు, మరియు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కాపా క్రిష్ణమోహన్, ఐ టిడిపి హరిక్రిష్ణ, హాజరై సానబోయిన శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అతిథులు జిల్లా నేతలు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ ఆది నుంచి పార్టీని అంటిపెట్టుకొని రూరల్ మండలంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా తిరుగులేని సేవలందించారని అంతేకాక తెలంగాణ రాష్ట్ర కమిటీ లో పనిచేశారని నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీని బలోపేతం చేయడంలో తనదైన కృషి చేశారని వారి గురించి టీడీపీ నేతలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షుడు మందపల్లి కోటి, పలసం వెంకటేశ్వర్లు, కోపుల్ల నాగేశ్వరావు, ఆర్కెట్ల కొండల్ రావు, నల్లమాస మల్లయ్య, నామ ప్రసాద్, నరాటి బాలక్రిష్ణ, కొలిశెట్టి భిక్షం, మల్లెంపాటి అప్పారావు, కేతినేని హరీష్, గడిపూడి వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉపేందర్, గుత్త సీతయ్య, పాలడుగు క్రిష్ణప్రసాద్ , చంద్ర రవి, నాగార్జున శ్రీనివాస్, వాసిరెడ్డి భాస్కరరావు, దోమందుల సామేల్, మల్లాది హనుమంతరావు, రావట్ల సత్యనారాయణ, నల్లమోతు సత్యనారాయణ, నల్లమల రంజిత్, జేమ్స్, అనిల్, రవి, గడిపల్లి మురళి, తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజని, కామ అనిత, మంగమ్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫుల్ నాయక్ తండాలో ఘనంగా సీత్లా భవాని వేడుకలు

- గిరిజనులు అడవిలో ఆరాధించే దేవత సిత్లా భవాని





**హుస్నాబాద్ జులై 15 (తెలంగాణ పత్రిక) :**గిరిజనులు అత్యంత వైభవంగా ఆరాధించే సిత్లా భవాని వేడుకలు మంగళవారం హుస్నాబాద్ మండలంలోని వంగరామయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఫుల్ నాయక్ తండాలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఈ భవాని వేడుకలకు గిరిజన ఆడపడుచులు నైవేద్యాలు తెచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఆషాడ మాసంలో అడవిలో ఈ అమ్మవార్లను ప్రతిష్ఠించి పూజించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు అన్నారు. అదేవిధంగా తరతరాలుగా ఈ ఆచార సంస్కృతి, సాంప్రదాయం భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా ఈ పండుగలను జరుపుకుంటున్నట్లు అన్నారు. ఈ పండుగ జరుపుకోవడం వల్ల వర్షాలు బాగా కురవాలని భవాని దయ వల్ల పిల్లా పాపలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉండాలని అదేవిధంగా పాడి పంటలు సమృద్ధిగా పండాలనే ఉద్దేశంతోటి అమ్మవారిని పూజిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ వంగా విజయ వెంకటరామిరెడ్డి,ఎస్సై శ్రీకాంత్ నాయక్, మరియు తండా నాయకులు లావుడియా చంద్రు నాయక్, లావుడియా సక్రు నాయక్, లావుడియా రూప్ సింగ్, ఫుల్ సింగ్ నాయక్, భీమా నాయక్, ఉమా నాయక్, స్వామి నాయక్, సోమ నాయక్, సంపత్ నాయక్, నిమా నాయక్, దీపా నాయక్, రాంపతి నాయక్ ,వీరన్న నాయక్ భీమానాయక్, రవి నాయక్' రోహిత్ నాయక్ తోపాటు తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థి దశ దిశను మార్చేది చదువు ఒక్కటే

- విద్యార్థి దశలో చెడు అలవాట్లకు బానిస కావద్దు
- హుస్నాబాద్ ఎస్సై పి. లక్ష్మారెడ్డి



**హుస్నాబాద్, జులై 15 (తెలంగాణ పత్రిక) :**విద్యార్థి దశలో ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కావద్దని విద్యార్థి దశనే భవిష్యత్తులో దిశ ను నిర్ణయిస్తుందని అలాంటి మంచి జీవితాన్ని గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు బానిసై నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ ఎస్సై పీ. లక్ష్మారెడ్డి అన్నారు. హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ గ్రామంలో గల గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా అపరిచిత వ్యక్తులు బెదిరిస్తే 100 నెంబర్ కు ఫోన్ చేయాలని వెంటనే పోలీసులు స్పందించి సహాయం అందిస్తారని అన్నారు.యువత చదువుకునే వయసులో ప్రేమ పెళ్లిళ్లు అనే పేరుతో జీవితాలను నాశనం చేసుకోవద్దని అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని నెంబర్ల నుండి ఫోన్లు వస్తే వాటికి రెస్పాండ్ కావద్దని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును ఆలోచించి వారికి చదువు పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రోత్సహించాలని, బాల్యవివాహాలు లాంటివి జోలికి వెళ్లొద్దని అన్నారు.ఎవరైనా వేధిస్తే సిద్దిపేట షిటీం కు 8172647434 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజు మరియు ఉపాధ్యాయ బృందం హుస్నాబాద్ షిటిం బృందం కానిస్టేబులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక, జూలై15 (తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల కేంద్రంలోని పిఆర్ గెస్ట్ హౌస్ లో 4,17,500 రూపాయలు విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 11 మంది లబ్ధిదారులకు మంగళవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి(అమర్), మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, పాగాల కొండల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి, కొంగరి నరసింహులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూస నిరంజన్ రెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం కల్పించడం హర్షనీయం



**కామారెడ్డి ,జులై 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** :తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. అని తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్ అన్నారు ఈ మేరకు ఆయన మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారుఈ సందర్భంగా తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లేషన్ పేరుతో పారి బహిరంగ సభ నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీని ఇచ్చింది ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకుంది కామారెడ్డి జిల్లాతెలంగాణ జన సమితి తరపున ముఖ్యమంత్రి కి మహమ్మద్ అలీ షబ్బీర్ కోదండరాంకి ప్రత్యేక ధన్యవాదాలు ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా ఈరోజు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడుతుంది తెలంగాణ సాధించుకుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయానికి అడుగులు పడతాయని జయశంకర్ నాడు తాను ముచ్చట్లో చెప్పినట్టుగానే ఈరోజు అడవుల దిశ మొదలైందని మేం భావిస్తున్నాం. గత పది ఏళ్ల కాలంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి టిఆర్ఎస్ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచింది అని 32 శాతం రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించి బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేసింది. ఈ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సాహసో పేతమైనది ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి అభినందిస్తుంది. ఈ నిర్ణయాన్ని శాస్త్రీయంగా అమలులోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి కోరుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్ పట్టణ నాయకుడు రాజు మొదలగునవారు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా అభివృద్ధి పనులపై అలసత్వం వద్దు

■ స్త్రీ శిశు మహిళ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





**కామారెడ్డి జూలై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** :కామారెడ్డి జిల్లాలో అభివృద్ధి పనుల పై అధికారులు అలసత్వం వహించవద్దని తెలంగాణ రాష్ట్ర శిశు మహిళ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఆరోగ్య. ఇందిరమ్మ ఇల్లు. భూభారతి. తాగు సాగునీరు . ఎరువులు విత్తనాలు వ్యవసాయం. శిశు మహిళా సంక్షేమం. పరిశుభ్రత పచ్చదనం (వన మహోత్సవం) మరియు ఇతర అభివృద్ధి పనులపైజిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన ఇన్చార్జి మంత్రి.అనసూయ ( సీతక్క) , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,మదన్ మోహన్ రావు, లక్ష్మీ కాంతారావు. స్త్రీశిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రం, పంచాయత్ రాజ్ కనక రత్నం,జిల్లా కలెక్టర్, ఎస్పీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం

■ రైతులకు శిక్షణ కార్యక్రమం





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 15)** :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం పైన విలసాగర్ క్లస్టర్ లోని రైతులకి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.బోయినిపల్లి మండలం లో ఈ పథకం క్రింద విలసాగర్ గ్రామంలోని 125 మంది రైతులను గుర్తించి వారికి శిక్షణ నిర్వహించారు.ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వివిధ పంటల్లో దిగుబడులు సాధిస్తూ విషరహితమైనటువంటి రసాయన రహిత పద్ధతుల ద్వారా పంటల దిగుబడి పొందేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుంది ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు, ప్రకృతి వ్యవసాయంపై పనిచేస్తున్న ఏవైఈఈ స్వచ్ఛంద సంస్థ స్థాపకుడు శ్రీకాంత్, రైతులకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో, రసాయన/ క్రిమిసంహారక మందులు వాడకుండా పంటలను పండించడం వల్ల పెట్టుబడి తగ్గించుకుని, నాణ్యమైన దిగుబడి సాధించి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. దీని కొరకు ఒక దేశీ ఆవు ఉంటే చాలునని, జీవామృతం, భీజమృతం మొదలగునవి తయారు చేసుకొని, రసాయన ఎరువులు వాడకుండా పంటలు పండించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రణీత, ఏఈఓ రజిత పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు నిర్మాణం జరిగేనా ఆపితే బస్టాండ్ అభివృద్ధి ఎలా

■ భవిష్యత్తు దృష్ట్యా సరైన ఆలోచన చేయాలి అంటున్న విద్యావంతులు





**తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 15 :** దమ్మపేట మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణంపై సోమవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సందర్శించి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు రాష్ట్ర వ్యాప్తంగా వారి సంస్థకు ఆదాయం పెంచాలి అనే ఉద్దేశ్యంతో ఏ బస్టాండ్లలో అయితే 25 సంవత్సరాలు పైగా నిర్మాణం జరిగి, శిథిలాస్థితికి చేరి, ప్రజా రవాణా సౌకర్యం కొరకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ల లిస్టులో దమ్మపేట బస్టాండ్ ఉంది అని, అందులో భాగంగానే దమ్మపేట బస్టాండ్ ప్రాంగణంలో బంకు నిర్మాణం జరుగుతుంది అని దమ్మపేట గ్రామ ప్రజలకు తెలియజేశారు. దమ్మపేట ప్రజల ఆకాంక్ష మేరకు, బస్టాండ్ లేని దమ్మపేట ఊహించుకుంటున్న ప్రజల ఆందోళన మేరకు దమ్మపేట బస్టాండ్ అభివృద్ధి పై కూడా తన కార్యచరణ ఉంటుందని చెప్పారు, దానికి స్పందించిన ప్రజలు ముందు అభివృద్ధి చేసిన తర్వాతే బంకు నిర్మాణ పనులు చేపట్టాలని జారే ఆదినారాయణకి బదులు చెప్పగా, మంగళవారం సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి సిబ్బందితో బస్టాండ్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున చేరుకొని ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మితో బంకు వద్దు, బస్టాండ్ కావాలి అని వాగ్వాదానికి దిగారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణం జరిగే ప్రదేశాన్ని మార్పు చేయాలని కోరారు దమ్మపేటకు చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూడా గ్రామ ప్రజల నిర్ణయం మేరకు మాత్రమే బంకు నిర్మాణం జరగాలి అని అధికారులకు తెలియచేయగా దమ్మపేట బస్టాండ్ కి తూర్పు దిక్కున మెయిన్ రోడ్డు వైపు ఉన్న వాణిజ్య సముదాయాలకు బస్టాండ్ కి మధ్య గల స్థల సమీకరణకు కొలతలు తీసుకుంటూ ఉండగా అసలు బస్టాండ్ లో పెట్రోల్ బంకు కట్ట వద్దు అని వాదించారు. దిక్కుతోచని స్థితిలో అధికారులు దమ్మపేట బస్టాండ్ ప్రాంగణం నుండి వెనుతిరిగి వెళ్తుండగా దమ్మపేట గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకోవాలని తదనంతరం మాత్రమే బస్టాండ్లో పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టాలని మరికొందరు గ్రామస్తులు ఆర్టీసీ అధికారులకు తెలియజేశారు. అనిశ్చితిగా ఏర్పడిన ఈ పరిస్థితిని చూసి ప్రజలు పెట్రోల్ బంకు నిర్మాణం చేయబోయే స్థలంలో మార్పు జరుగుతదా? ఆర్.టి.సీ అధికారులు వారి కున్న ఆర్డర్ పై బంకు నిర్మాణ పనులు యధావిధిగా మొదలు పెడతారా? బస్టాండులో అసలు పెట్రోల్ బంకు కట్టకుండా గ్రామస్తులు అడ్డుకుంటారా? బస్టాండు అభివృద్ధి చేస్తాను, బస్సు సర్వీసులు పెంచుతాను అన్న ఎమ్మెల్యే మాటను పెడచెవిన పెట్టి, ఇటు ఆర్.టి.సి వారితో వాదనలు జరుగుతున్నవేళ ఇక దమ్మపేట బస్టాండు అభివృద్ధి అంధకారమే నా అని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారనుందా అని ఆవేదన చెందేవారు సైతం లేకపోరు అనడంలో ఆశ్చర్యం లేదు. మెయిన్ రోడ్డు వెంబడి నిర్మించిన వాణిజ్య సముదాయాలు, బస్టాండ్ కు ఉత్తరం వైపు ఉన్న వాణిజ్య సముదాయాలు కూడా బస్సు రాకపోకలు జరిగితే ఖాళీ చేయాల్సిన పరిస్థితి నెలకొనడంతో చిరు వ్యాపారులు కూడా అయోమయ స్థితిలో ఉన్నారు. భవిష్యత్తు దృష్ట్యా సరైన ఆలోచన చేయకపోతే దమ్మపేట మండల కేంద్రం లో మెయిన్ రోడ్డు వెంబడి కోట్ల రూపాయలు విలువ చేసే ఆర్టీసీ బస్టాండ్ మరియు ప్రాంగణం ఉన్న స్థలము అధోగతి అవ్వడంలో ఆశ్చర్యం అవుతుంది అనడంలో అతిశయోక్తి లేదు.

# దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయండి



**నంగునూరు, జులై 15 (తెలంగాణ పత్రిక)**:సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించే దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ దివ్యాంగుల ఐక్య కార్యాచరణ కమిటీ (టీజీడీజేఏసీ) జిల్లా గౌరవ సలహాదారుడు బొంగోని శ్రీశైలం గౌడ్, జిల్లా కార్యదర్శి పిల్లి అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధ మల్ల జగన్, మహిళా విభాగం నాయకురాలు ఆకారం రాణి, మండల ఇంఛార్జి పిట్టల సుధాకర్, బండి శివప్రసాద్, వెంకవ్వ, ఎంఎస్పీ నంగునూరు మండల అధ్యక్షుడు దూలపల్లి బాలరాజు, ఎమ్మార్పీఎస్ మండల ఇంఛార్జి ఆరెపల్లి కనకయ్య మాదిగ కోరారు. మంగళవారం వారు నంగునూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికలాంగుల పింఛన్ రూ.4016ల నుండి రూ.6016లు, వృద్దులు, వితంతువులు పింఛన్ రూ.2016ల నుండి రూ.4016లకు పెంపు ఆర్టీసీ ద
ఉచిత బస్ పాస్, స్థానిక సంస్థలలో రాజకీయ రిజర్వేషన్లతో పాటు 26 డిమాండ్ల ను అమలు చేయాలనే డిమాండ్ చేస్తూ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు, వికలాంగుల ఆత్మ బంధువు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఈ మహాసభకు హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఇతర డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో "జిల్లా దివ్యాంగు"ల మహా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## మండలంలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం పర్యటన



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 15** :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం పర్యటించారు గంభీరావుపేట గ్రామపంచాయతీ తో పాటు సముద్రాలి ంగాపూర్ గ్రామపంచాయతీనీ స్వచ్ఛ సర్వేక్షన్ బృందం 2025 పర్యటించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, ఎస్ బిఎం జిల్లా కోర్డినేటర్ తోపాటు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## యూరియా వాడకాన్ని తగ్గించాలి

■ జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్





**సోన్ మండల రిపోర్టర్ జూలై 15 ( తెలంగాణ పత్రిక)** : సోన్ మండలంలో పలు ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని సూచించారు. నకిలీ ఎరువులను, విత్తనాలను అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు దుకాణాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. కూచన్ పల్లిలో పలు పంట పొలాలను సందర్శించి రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దని కోరారు. ఆయన వెంట ఏడిఏ విద్యాసాగర్,మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి వినోద్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని 311 సహకార సంఘాల అధ్యక్షులు సీఈఓలతో సమావేశం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 15:**ఈ రోజు హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం నందు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 311 సహకార సంఘాల అధ్యక్షులు , సీఈఓలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అదేవిధంగా సహకార బ్యాంకు అధ్యక్షులు రవీందర్ రావు ,నిజామాబాద్ డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,వివిధ జిల్లా ల డీసీసీబీ ల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బీసీల మహా ధర్నాకు తరలి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు



**సదాశివపేట, జూలై 15, ( తెలంగాణ పత్రిక )** :సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు సదాశివపేట మండలంలోని ముఖ్య నాయకులు బీసీ మహాధర్నాను విజయవంతం చేయడానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలు చేసే విషయంలో రేవంత్ రెడ్డి ఆడుతున్న కొత్త నాటకాన్ని బిసి మేధావులు బిసి కులాల వారందరూ గ్రహించాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని బీసీలను మభ్యపెట్టడం మానుకోవాలని పార్లమెంటులో రాహుల్ గాంధీ చేత ఒత్తిడి చేసి బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించి నిజాయితీ చాటుకోవాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల అంజనేయులు మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎక్స్ ఎంపీటీసీ పెద్ద గొల్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సంతోష్, మాజీ ఎంపిటిసి శివకుమార్,మండల సీనియర్ నాయకులు యాద గౌడ్ మరియు రైతు సమన్వయ కమిటీ రాజు గౌడ్ మరియు మాజీ గ్రామ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గడ్డమీది సత్యనారాయణ, మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ , మాజీ గొర్రె కాపరుల సంఘం డైరెక్టర్ నగేష్, బాపూజీ , సంతోష్ గౌడ్, విద్యార్థి విభాగం మండల జనరల్ సెక్రెటరీ అక్షయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## గొల్ల కేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు



**సదాశివపేట, జూలై 15, ( తెలంగాణ పత్రిక )** :సదాశివపేటలోని గొల్ల కేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. 108 బోనాలతో మహిళలు ఊరేగింపుగా నిర్వహించి దుర్గమ్మ మందిరం వరకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి చింతా అరుణ, కమిషనర్ ఉమా, మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్,మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, పట్టణ పద్మశాలి గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, చిల్వర్ రవి, గొల్ల కేరి పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జర్ ఆంజనేయులు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా ఆనంద్, కార్యదర్శి చింత శేఖర్, కార్యవర్గ సభ్యులు వెంకటాపురం నాగేష్, ఉపాధ్యక్షులు నర్సింలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## 16 సహకార సంఘాలకు ఎఫ్ పి వో నిధుల విడుదల



**జగిత్యాల జిల్లా (తెలంగాణ పత్రిక) జూలై 15** :జిల్లాలోని పదహారు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలకు ఎఫ్ పి వో లకు సంబంధించి మొదటి విడత నిధులను మంగళ వారం అందజేశారు. హైదరాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జగిత్యాల జిల్లా కు సంబంధించి చెక్ ను జైన సొసైటీ చైర్మన్ సొల్ల నరేష్ కు అందజేశారు.జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లో పదహారు సహకార సంఘాల ను ఎఫ్ పి వో లు గా ఎంపిక చేసారు. ఇందుకు సంబంధించి మొదటి విడత నిధులను మంగళ వారం విడుదల చేశారు.ఈ నిధులతో ఆయా సంఘాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. జిల్లాలో జగిత్యాల, రాయికల్, మల్యాల, కొడిమ్యాల, నంచర్ల,గొల్లపల్లి,వెల్గటూరు,జైన, ధర్మపురి,మల్లాపూర్,మెట్పల్లి, భూషణ్ రావు పేట, బీర్పూర్, సారంగాపూర్, పైడిమడుగు, ఇబ్రహీంపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఎఫ్ పి వో లుగా ఎంపిక చేశారు.

# వన మహోత్సవంలో పాల్గొన్న సీతక్క





**కామారెడ్డి టౌన్, జూలై 15 ( తెలంగాణ దినపత్రిక) :** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో మొక్కలు నాటిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క .అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు మనసుపెట్టి పనిచేస్తే ఎన్నో అద్భుతాలు చేయవచ్చు అన్నారు. ఈ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కలిసి పనిచేద్దామన్నారు. అధికారులు అంకితభవంతో పనిచేసి ప్రజల ప్రశంశాలు పొందాలని. ప్రభుత్వానికి ప్రజలకు వారదులాగా అధికారులు ఉంటూ వాళ్ళ సమస్యలు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేసినప్పుడే అధికారులకు విలువ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మి కాంత్ రావు, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విక్టర్, ఏఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

# వరి నారుతో అభిమానం చాటుకున్న రైతు



**నంగునూరు, జులై 15 (తెలంగాణ పత్రిక):** రాజకీయ నాయకుల పై అభిమానాన్ని చాటుకోవడం సహజం. కొందరు తమ అభిమానాన్ని వినూత్న రీతిలో ప్రదర్శిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన రైతు చిట్యాల సురేశ్ మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు, నంగునూరు మండలం మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డిపై తనకున్న అభిమానాన్ని చాటేందుకు వినూత్న పద్ధతి ఎంచుకున్నాడు. ఆ రైతు తన వరి పొలంలో వరి నాట్లు వేసే పద్ధతిలో ఒక మడిలో "టీహెచ్ఆర్" "జేఎస్ఆర్" ఆంగ్ల అక్షరాలతో నాట్లు వేయడం విశేషంగా మారింది. సాధారణంగా ఫ్లెక్సీలు బ్యానర్లు కటౌట్లు పెట్టి అభిమాని చాటుకుంటారు. ఈ రైతు ప్రకృతిని వ్యవసాయాన్ని వేదికగా చేసుకుని తన అభిమానం వ్యక్తం చేయడం ఆకట్టుకుంటోంది. సాగునీటి ప్రాజెక్టు అయిన కాళేశ్వరం నిర్మించేందుకు మాజీ మంత్రి హరీష్ రావు ఎంతో కష్టపడ్డారని సురేశ్ ఈ సందర్భంగా తెలిపారు. రంగనాయక సాగర్ ద్వారా తమ గ్రామాలకు గోదావరి జలాలు వచ్చి చెరువుల కుంటలు నిండాయని చెప్పారు. ఆ నీటితో వ్యవసాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గోదావరి జలాల ద్వారా సాగు నీరు అందిన ఆనందంలో తన అభిమానాన్ని చాటుకున్నానని రైతు చిట్యాల సురేశ్ తెలిపాడు.

# డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని వినతి



**బిక్నూర్ మండల్, జూలై 15 ( తెలంగాణ దినపత్రిక ) :** భిక్నూర్ మండల కేంద్రంలోని కాచాపూర్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేద ప్రజలకు కేటాయించాలని అలాగే అట్టి డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి వాటిని అర్హులైన పేద ప్రజలకు కేటాయించాలని కాచాపూర్ గ్రామ ప్రజలు బిక్కనూరు మండలం ఎమ్మార్వోకి వినతి పత్రం అందించారు.

# జిల్లా స్థాయి కామిక్ లెవల్ పోటీలు

- మొదటి బహుమతి సాధించిన కోదురుపాక ప్రభుత్వ స్కూల్ విద్యార్థి



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 15) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం సిరిసిల్ల జిల్లాలోని గీత నగర్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జిల్లా స్థాయి కామిక్ లెవెల్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీ లో కొదురుపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని కుడుదుల మహేశ్వరి, తండ్రి ఎల్లయ్య,జిల్లా స్థాయిలో మొదటి స్థానం రావటం జరిగింది.మొదటి స్థానం గెలిచినందుకు పాఠశాలలో విద్యార్థులు, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఇలాగే విద్యార్థులు అందరు భవిష్యత్తులో అనేక రంగాల్లో ముందుండాలి.ఉన్నత స్థానాలను చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

# పంతులు తండాలో.. ఘనంగా శీత్ల పండుగ వేడుకలు



**అక్కంపేట్ మండల్..15.. తెలంగాణ పత్రిక :** అక్కన్నపేట మండల కేంద్రంలోని. పంతులు తండాలో..శీతల పండగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతల పండుగ అనేది బంజారాల యొక్క సాంప్రదాయ ఆనవాయితీగా జరుపుకునే పండుగ ఈ పండుగలో ఏడుగురు భవాని మాతలు దోలాంగర్, కేంకాళి, మేరామ, శీతాల, తుల్జా, హింగ్లా, మంత్రాల్ ఇలా ఏడుగురు భవాని మాతలను పూజిస్తారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురవాలని గోర్లు మేకలు కోళ్లు పశుసంపద పెరగాలని దూర్చకు పాలు సరిపోను ఉండాలని గడ్డి బాగా దొరకాలని అటవీ సంపద త్వరగా కూడదని శీతల పండగ జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం వాన కాలం సీజన్లో పెద్ద పూసల కార్తెలో ఈ పండుగను నిర్వహించుకుంటాము గిరిజనుల సాంప్రదాయంగా ఈ పండుగను జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో గోర్ సేన . శీను . లావుడియా. తిరుపతి. . రాజు . అఖిల్. చిన్న. శీను.. వేణు. అనిల్. బానోత్ రాజు. రాకేష్.. జాటోద్ వినోద్.., వీర నాయక్. రైనా పాల్గొన్నారు...

# అంగన్వాడీ పిల్లలకి కుర్చీలు పంపిణి చేసిన ఎన్నారై



**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జులై 15 :** (రిపోర్టర్ వంకాయల కార్తీక్)చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో మంగళవారం అంగన్వాడీ పిల్లలకు ఎన్నారై అంబిరీ రాజు టీచర్ పుష్ప లత ఆధ్వర్యంలో 25 కుర్చీలు పంపిణి చేసారు.ఈ సందర్బంగా ఎన్నారై రాజు మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం వారు పిల్లలకు ప్రాథమిక విద్య పరిజ్ఞానం కల్పిస్తున్నారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహారాలు అందించడమే కాకుండా ఎన్నో అమూల్య సేవలు ప్రజలకు అందిస్తున్నారు. ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు అక్కడి పరిస్థితులను బట్టి చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రైమరీ ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ సిబ్బంది మంజుల,గ్రామ యువకులు అంబిరీ మహేష్, రామోజీ, విద్యాసాగర్, పాల్గొన్నారు.

# వేములవాడలో జోడు కోడెలు, బోనాల పూజలు

- వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు



**వేములవాడ జులై 15 తెలంగాణ దినపత్రిక :** వేములవాడ బద్దీ పోచమ్మ వీధిలో మంగళవారం రోజు శ్రీరాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో జోట కోడెలు, బోనాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వర స్వామికి కోడెలు కట్టి ప్రత్యేక పూజలు చేయడం, బద్దీ పోచమ్మ తల్లికి బోనం, గొర్రె పిల్లలతోపాటు దప్పు చప్పులతో అమ్మవారికి అర్పణ చేయడం వంటి సంప్రదాయ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతుండగా, ప్రతి ఆషాఢ మాసంలో జరుపుకునే ఈ కార్యక్రమం స్థానిక ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు మాట్లాడుతూ, "మా వ్యాపారాలు అభివృద్ధి చెందాలని, మా కుటుంబాలు చల్లగా ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని, సమాజం సుఖశాంతులతో నిండిపోవాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి, బద్దీ పోచమ్మ తల్లిని ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు.
కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ఎల్ల పోశెట్టి, చేనిల్లపతి కూర దేవయ్య, కుస హరీష్, నక్క వేణు, ఆడెపు శ్రీనివాస్, మంత్రి రమేష్, ఐతం శంకర్, ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల నాగరాజు, వంగల శ్రీధర్, బేంద్రం తిరుపతిరెడ్డి, మిరియాల సుధాకర్, దుస్స మల్లేశం, యాదగిరి సూర్, గంగయ్య, ముద్ర కోల లింబాద్రి,
నాగుల చంద్రశేఖర్, బొడ్ల రమేష్, జయారం దేవయ్య, మారం శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, దొంతుల నవీన్, దయ్యాల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, రాము, దుస్స శ్రీనివాస్, మహాదేవ్, జిందము మహేష్, దుంపెటి లక్ష్మణ్, గంప పందరి, సాంబయ్య, జవాడ శ్రీనివాస్, మిర్యాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ పెద్దపల్లి ఆధ్వర్యంలో





**తెలంగాణ పత్రిక 15-06-2025 పెద్దపల్లి :** ఈరోజు మై భారత్ పెద్దపల్లి మరియు సుభాష్ చంద్రబోస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి మహిళా జూనియర్ కళాశాలలో (%ఔశీతీశ్రీ౨ ౯శీబ్ష ాాఎఅశ్రీశ్రీం ఋు౧% ) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి రవీందర్ గారు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నరహరి గారు ఇంచార్జ్ టీచర్ రమాదేవి గారు మాట్లాడుతూ జులై 15, 2025 ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం 10వ వార్షికోత్సవం మరియు గ్లోబల్ స్కిల్స్ అకాడమీ 5వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరం థీమ్ %ాూ×% మరియు డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువత సాధికారతపై దృష్టి పెడుతుంది . యువత తన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకొని భవిష్యత్తులో మెరుగైన జీవితాన్ని స్వీకరించాలని సూచించడం జరిగింది విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి మరియు ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమం లోప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సంతోష్ రెడ్డి ప్రసన్న రామకృష్ణ అశ్విని దీప నవ్య రాజమణి శ్రీలత కుమారస్వామి మరియు మై భారత్ పెద్దపల్లి ప్రతినిధి రేషవేణి మహేష్ గారు మరియు యూత్ క్లబ్ సభ్యులు ఇర్ఫాన్ రాకేష్ ధీరజ్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు బీసీల మహాధర్నాలో ఉత్తేజిత ప్రసంగం

- కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తమకిచ్చిన హామీ మేరకు 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని ప్రభుత్వాన్ని బీసీలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు



**తెలంగాణ పత్రిక జులై 15 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం (బీసీపీఎఫ్) ఆధ్వర్యాన ఇందిరాపార్క్ వద్ద మంగళవారం "ఛలో హైదరాబాద్"పేరిట మహాధర్నా జరిగింది రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్,తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్,ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్,కోరుకంటి చందర్,జాజాల సురేందర్, జైపాల్ యాదవ్,ఐఏఎస్ రిటైర్డ్ అధికారి చిరంజీవులు తదితర ప్రముఖులు ప్రసంగించారు ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుత మన తెలంగాణ ప్రజల ఐకమత్యాన్ని దేశానికి మరోసారి చాటి చెప్పే సమయమిది బీసీలం ఆనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నాం దేశ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మనం న్యాయమైన హక్కుల సాధనకు గర్జించే,పోరాడే,పాలకులపై తిరుగుబాటు చేసే సరైన సందర్భమిది స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా కూడా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం,చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లభించకపోవడం బాధాకరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ అయినప్పటికీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం విచారకరం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలుపుకోవాలి అలవికాని హామీలిచ్చి, మాయమాటలు చెప్పి మన ఓట్లతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది ప్రజలకిచ్చిన హామీలను పాలకులు నెరవేర్చలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు 42% రిజర్వేషన్స్ ఇస్తామని హామీనివ్వడమే కాదు ఇచ్చిన హామీని నిలుపుకోవడం అనేది న్యాయం,ధర్మం అందుకోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ పోరాడుతూనే ఉంటుంది కేసీఆర్ మొదటి నుంచి కూడా చట్టసభలలో లు,మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నారు ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానాలు చేయడం కూడా జరిగింది కేసీఆర్ బీసీలు,బహుజనుల పక్షపాతి కేసీఆర్ పాలనలో బీసీలకు సముచిత గౌరవం దక్కింది కాంగ్రెస్ పాలనలో బీసీలు అన్ని రంగాలలో అన్యాయానికి గురవుతున్నారు మంత్రివర్గంలో 3గురు మాత్రమే బీసీలు ఉన్నారు, వారికి అప్రధానమైన శాఖలు ఇచ్చారు కులగణన తప్పుల తడకగా ఉందని గొంతెత్తి నిరసన వ్యక్తం చేసినా పాలకులు పట్టించుకోలేదు కేంద్ర ప్రభుత్వం జరిపించే జనగణన,కులగణన తర్వాత చట్టసభల్లో మహిళలతో పాటు ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేయక తప్పదు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ఆర్డినెన్సు వల్ల ఒరిగేదేమీ లేదు రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానించి పంపిన బిల్లు ఇప్పటికే రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది ఇప్పుడు తిరిగి ఆర్డినెన్స్ అనడం అర్థం లేనిది రిజర్వేషన్లకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి ఇందుకోసం అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు తీసుకు పోవాలి బీసీ బిల్లు గురించి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం,కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలి బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే కేసీఆర్ మార్గదర్శనంలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుంది
ఈ సందర్భంగా రవిచంద్ర, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్ లను బీసీ ప్రముఖులు గజమాలతో సత్కరించారు
కార్యక్రమంలో జై బీసీ జై జై బీసీ, పోరాడుదాం పోరాడుదాం మన న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుదాం అనే నినాదాలు హోరెత్తాయి

# ఉద్యమాల నిర్మాణమే దోపిడి నివారణకు మార్గం

- పాలకుల విధానాలతో పెరుగుతున్న అసమానతలు
- ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్
- కామ్రేడ్ సాగర్,రామస్వామి నాయకత్వంలో ఎంసిపిఐ(యు) చేరిన వందలాదిమంది కార్యకర్తలు, ప్రజలు







**నర్సంపేట జులై 15 తెలంగాణపత్రిక :** పాలకుల విధానాలతో ప్రజల మధ్యన అసమానతలు పెరిగి దోపిడీకి గురవుతున్నారని అందుకు ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా ప్రజా ఉద్యమాల నిర్మాణమే ఏకైక పరిష్కారమని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. కామ్రేడ్ మాలోత్ సాగర్, కామ్రేడ్ ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి కుటుంబాల కార్యకర్తలు ప్రజలు ఎంసిపిఐ(యు) పార్టీలో జాతీయ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు మద్ది కాయల అశోక్ ఓంకార్ గాదగోని రవి పెద్దారపు రమేష్ ల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన శంభునిపేటలోని ఆర్ఆర్ గార్డెన్లో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్ది కాయల అశోక్ ఓంకార్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టులను, ప్రజా ఉద్యమాలను బలహీనపర్చాలని పాలకులు అన్ని విధాల కుట్రలు చేస్తున్నారని నిర్బంధాలను ప్రయోగించి కుట్ర కేసులు పెడుతున్నారని అయినా సమాజంలో దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఉద్యమాలు ఉంటాయని ఎంత అణగదొక్కితే అంతకు రెట్టింపు స్థితిలో బలపడతాయని అయితే దోపిడి వర్గాలకు ఉన్న ఐక్యత కమ్యూనిస్టుల మధ్యన లేకపోవడం పాలకులకు ఒక వరంగా మారింది అన్నారు. సమాజంలోని సంపద అందరికీ సమానంగా దక్కేలా శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా కమ్యూనిస్టులు సామాజిక తరగతులు ప్రజా సంఘాలు ఐక్యంగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తే తప్ప ప్రత్యామ్నాయంగా లభించదని ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టులు ఐక్యతకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నదని కార్యకర్తల్లో బలహీనతలను లోటుపాట్లను సరిచేసి సరైన దృక్పథంతో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై భారాలు వేయడమే పనిగా పనిచేస్తున్నాయని ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రభుత్వ భూములకు సైతం పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా తమ స్వార్ధ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలే పేద ప్రజల సమస్యలు పరిష్కారం చూపాయని అన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామిలు మాట్లాడుతూ తమ ప్రజా ఉద్యమ జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న కడవరకు ఎర్రజెండా నీడన నిలవాలని నీతిగా నిజాయితీగా ఆచరణకు నిలబడే సిద్ధాంత విలువలతో పనిచేస్తున్న ఓంకార్ స్థాపించిన ఎంసిపిఐ(యు) లో చేరడం మాకు గర్వకారణంగా ఉందని గతంలో పనిచేసిన ఉద్యమంలో సర్వశక్తులు వడ్డీ ఎన్నో నిర్బంధాలను తట్టుకొని కేసులో పాలై నిబద్ధతతో పనిచేసిన గుర్తించకుండా కొంతమంది వ్యక్తులు తమ సుప్రయోజనాల కోసం బలి పశువులను చేశారని అయినా మాకు ఒరిగిందేమీ లేదని అంతకంటే నీతి నిజాయితీలులతో కూడిన పార్టీలో చేరుతున్నందుకు మమ్మల్ని సాదరంగా ఆహ్వానించినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు జిల్లాలో ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తామని తెలిపారు.పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మాలోత్ ప్రత్యూష గణిపాక ఓదేలు మహమ్మద్ అబ్బు తాటికాయల రత్నం సింగారపు దాసు మాధవి మీరు నిసా రామస్వామి రమేష్ లక్ష్మణ్ ఆశా బేగం అనిల్ సుభాష్ కుమార్ కోటేశ్వర్ యాకయ్య బాబు రాజు రఘుపతి స్వప్న కళ లావణ్య రేణుక ముంతాజ్ ఉమాదేవి తదితరులతోపాటు వెయ్యి మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం వల్లపు ఉపేందర్ రెడ్డి గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి నర్ర ప్రతాప్ కన్నం వెంకన్న వంగల రాగసుధ కనకం సంధ్య మాస్ సావిత్రి గడ్డం నాగార్జున కర్ర రాజిరెడ్డి సుంచు జగదీశ్వర్ నాగెల్లి కొమురయ్య కొత్తకొండ రాజమౌళి మహమ్మద్ ఇస్మాయిల్ లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# మహిళలు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

■ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 15:** మహిళలు చిన్న చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ఇందుకు ప్రభుత్వం, బ్యాంకులు చేయూతనిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మస్థైర్యంతో మంచి ఆలోచన ,పెట్టుబడి,నిబద్ధతతో వ్యాపారాలను ఏర్పాటు చేసి సమాజంలో పెద్ద వ్యాపారవేత్తలుగా రాణించవచ్చని సూచించారు.ఈ సందర్భంగా ఆమె చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్న ప్యాషన్ రంగంలో రాణిస్తున్న నాయిక ఫౌండర్ ఫల్గుణి నాయర్,అలాగే పిజ్జా తదితర వ్యాపారాలు ప్రారంభించిన వ్యాపారవేత్తలు ముందుగా చిన్నగా వ్యాపారాలు మొదలుపెట్టి ప్రస్తుతం కోట్లాది రూపాయల వ్యాపారాలు చేస్తున్నారని,వీరందరినీ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సూక్ష్మ, చిన్న మధ్య తరహా వ్యాపారాల,సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఉద్దేశించి నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఒకరోజు అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి కంటే ప్రైవేటు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారే ఎక్కువ మందికి సహాయం అందించవచ్చని ,అంతేకాక ఎక్కువ మందికి మేలు చేయవచ్చు అని చెప్పారు .ఎంఎస్ఎంఈ ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించే అవకాశాలు ఉన్నాయని, ముద్ర లోన్లు, పీఎంఈజీపి కింద వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేతివృత్తులు,చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని, వ్యాపారాల నిర్వహణకు బ్యాంకులు పెట్టుబడిగా లోన్లు మంజూరు చేస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అంతేకాక ప్రభుత్వం సైతం ఆర్థిక సహాయంతో పాటు ,శిక్షణ కార్యక్రమాలను ఇస్తుందని తెలిపారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,తదితరులు పాల్గొన్నారు.

# భేటి బచావో భేటి పడావో అంకురం కార్యక్రమం నిర్వహించిన మహిళా అభివృద్ధి శాఖ




**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూలై 15 :** జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం వారు,నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం పేరు అంకురం.అందులో భాగంగా ఈరోజు రాయికల్ మండలం ఆలూరు పాఠశాలలో ఉన్న పిల్లలకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం బృందం వారు మాట్లాడుతూ,లింగ సమానత్వం గురించి మరియు లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కారచట్టం మానసిక ఆరోగ్యం గురించి,చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనేదాన్ని గురించి మరియు ఋతు పరిశుభ్రత పై అవగాహన ,భేటీ బచావో భేటీ పడావో,గురించి వివరించడం జరిగింది,ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు,ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది ఆడపిల్లల పైన వివక్షత,ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి, మరియు చదివించాలి అనే విషయాలు చెప్పడం జరిగింది,హక్కులు చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది,మహిళ హక్కులు మరియు రక్షణల గురించి,మరియు వారికి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని గురించి వివరించడం జరిగింది.పోక్సో చట్టం గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ సర్వీసెస్ గురించి,సఖి అందించే సేవలు గురించి, సైబర్ నేరాల గురించి,వాటి వలన కలిగే అనర్థాల నుండి ఎలా బయటపడాలి విషయాలు వివరించడం జరిగింది.181,1098, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు తదితర హెల్ప్ లైన్స్ గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ హెడ్ మాస్టర్ జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి,సఖి కేంద్ర బృందం శారద,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొనడం జరిగింది.

# వేణుగౌడ్ ఇంట్లో మంత్రి శ్రీహరి ముదిరాజ్‌కు ఘన స్వాగతం

■ రాష్ట్ర పథకాలపై చర్చ బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్ సత్కారం





**శంషాబాద్, జూలై 15 తెలంగాణ పత్రిక (ప్రతినిధి):** పశు సంవర్ధక, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ శంషాబాద్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగౌని వేణుగౌడ్ నివాసాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నేతల మధ్య ఆత్మీయ ముచ్చట జరిగింది. అనంతరం మంత్రి ఘనంగా సత్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, "ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పథకాల అమలులో ప్రగతిశీలంగా పనిచేస్తోంది. రైతులకు మద్దతు ధర, గృహలక్ష్మి, ఉచిత విద్యుత్, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనతో ప్రభుత్వ కార్యక్రమాలు ముందడుగు వేస్తున్నాయి. పశుసంవర్ధక రంగ బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం" అని వివరించారు.కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగౌని వేణుగౌడ్ మాట్లాడుతూ, "ప్రజల నాడిని అర్థం చేసుకుని ప్రభుత్వ పథకాలను నేరుగా ఇంటి ముంగిటకు తీసుకెళ్లే విధంగా సీఎం దిశానిర్దేశం చేస్తున్నారు. మంత్రి పర్యటనతో మా ప్రాంత అభివృద్ధికి మెరుగైన అవకాశం అందుతుంది" అని అన్నారు.యువ నాయకుడు బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్ మంత్రి శ్రీహరిని శాలువాతో సత్కరించారు. "గ్రామీణాభివృద్ధి, యువత ప్రగతికి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు సానుకూలంగా ఉన్నాయి. శ్రీహరి వంటి నిబద్ధత గల నాయకులతో పని చేయడం గౌరవంగా భావిస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువత నాయకులు పాల్గొన్నారు. మంత్రికి పెద్దఎత్తున స్వాగతం పలికారు.

# భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు :: చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్

■ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ



**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూలై 15 :** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు.మంగళవారం సిసిఎల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు .ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూ... రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు .ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ డి సెక్షన్ సూపర్డెంట్ రామచంద్రం, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 15 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. యువత రక్తదానం ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ,మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు మరియు కార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురికి ఎల్ వోసీ పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**తెలంగాణ పత్రిక జులై 15 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్స కోసం కారేపల్లి మండల వాసులకు రూ. 6లక్షలు మంజూరు ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో నలుగురికి మోకాలి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. కారేపల్లి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మొండేపూడి కృష్ణారావు, మండేపూడి సత్యమ్మ లు మోకాలి శస్త్ర చికిత్స అవసరమై..ఆర్థిక తోడ్పాటు కోసం ఇటీవల ఎంపీ ని కలిసి విన్నవించగా.. వెంటనే స్పందించి మంజూరు చేయించిన ఎల్ వోసీ పత్రాలను మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధితులకు అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లో మోకాలి ఆపరేషన్ కోసం ఒక్కొక్కరికీ రూ. 1.50 లక్షల చొప్పున కేటాయించారని, శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారంతా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# బి జె పి రాష్ట్ర నూతన అధ్యక్షునికి ఘనంగా సన్మానం



**మఠంపల్లి, జూలై 15(తెలంగాణ పత్రిక) :** సూర్యాపేట జిల్లా కోదాడ కు మంగళవారం వచ్చిన బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికై న మన సూర్యాపేట జిల్లా వాసి నారపరాజు రామచంద్ర రావు మఠంపల్లి మండల బిజెపి నాయకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల మాజీ బి జె పి అధ్యక్షుడు దుండిగల ఎల్లయ్య, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా నాయకులు బాణోతు రంగానాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆరాల సైదులు, బిజెపి సీనియర్ నాయకులు ఉప్పు తల పుల్లయ్య, మహిళా నాయకురాలు భూక్యా సీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రదోష కాలంలో స్వామివారికి అభిషేక పూజలు



**వేములవాడ జులై 15 తెలంగాణ దినపత్రిక :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి సంబంధించినటువంటి భీమేశ్వర సదన్లో కొలువైన విఘ్నేశ్వర సమేత పరమశివునికి (శివలింగానికి) ప్రతి సోమవారం ప్రదోషకాలంలో అభిషేక పూజ కార్యక్రమాలు స్థానిక భక్తులు నిర్వహిస్తున్నట్లు అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఇలా చేయడం ద్వారా కోరిక కోర్కెలు తీరుతాయని పేర్కొన్నారు.

# వైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు





**భిక్నూర్ టౌన్, జూలై 15 ( తెలంగాణ దినపత్రిక) :** బిక్నూర్ ఆర్యవైశ్య యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద మల్లారెడ్డి ఎక్స్ రోడ్ హనుమాన్ ఆలయం వద్ద వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి వనభోజనాల్లో పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. వైశ్య సంఘం అధ్యక్షులు పురాం రాజమౌళి మాట్లాడుతూ వనభోజనాలు అనే కార్యక్రమం ఎంతో గొప్పదని దీనివలన కుటుంబాల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని పల్లెటూర్లలో ఇట్లాంటి వనభోజనాల కార్యక్రమం ఎక్కువగా ఉంటుందని పాత పద్ధతులను పాటించడం వలన మన సంస్కృతిని మన పద్ధతులను కాపాడుకున్న వాళ్ళమవుతామని ఇలా వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందరు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

# హత్య చేసిన వారిని కఠినమైన శిక్ష విధించాలి

■ దళిత సంఘాల డిమాండ్



**తెలంగాణ పత్రిక/ కొల్చారం/జిల్లా :** కేంద్రమైన, గుల్షన్ క్లబ్, ఈరోజు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, సోమవారం రోజు, రాత్రి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి, మరిల్లి అనిల్ పై తుపాకులతో దాడి చేసి హత్య చేసిన వారిని, కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు, 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో, దళితులపై దాడులు జరుగుతున్నాయి, ఈ దేశంలో దళితులుగా పుట్టడమే నేరమాని, ప్రశ్నించారు, దేశంలో ఇంత పెద్ద చట్టాలు ఉన్నప్పటికీ కూడా దళితులకు రక్షణ లేకుండా పోతుందని వారన్నారు, అనిల్ ను, హత్య చేసిన వారిని, తక్షణమే పట్టుకొని, తీరమైన శిక్ష విధించాలని కోరుతున్నాం, లేకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేయవలసి ఉంటుందని వారు డిమాండ్ చేస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, జంగర్ల గోవర్ధన్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆస్తగల్ల బాల్రాజ్, %దీజీ% వ్యవస్థాపక అధ్యక్షులు, గొషికే, యోహాన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు, గడ్డం ప్రభాకర్, టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బంగరిగల్ల, దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, అరికెల ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ హవేలీ ఘణపుర్, మండల అధ్యక్షులు, ఏం సంజీవులు, రవి, రాజు, పుర్ర మహేష్, ఉషన్ గల్ల, బాబయ్య, నాయకులు, శ్రీనివాస్, ప్రవీణ్, జాన్, ప్రతాప్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

# చుంచుపల్లి గ్రామపంచాయతీలో బైపాస్ రోడ్డు కి ఆనుకొని చెత్తాచెదారం

■ పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

**చూసి సూరన్నట్టుగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది తక్షణమే ఆ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని. ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు**





**చుంచుపల్లి మండల రిపోర్టర్. జులై 15 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. చుంచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల. బైపాస్ రోడ్డు పక్కన. అక్కడున్న హెూటల్స్ హెూటల్స్ వారు. టీ గ్లాసులు కవర్లు పాల కవర్లు. చెత్తాచెదారం అక్కడే. వేసి. పందులు కుక్కలు. నిత్యం అక్కడే బోర్లాడుతున్న. గ్రామపంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే చుంచుపల్లి సెక్రటరీ స్పందించి. మల్టీ పర్పస్ వర్కర్ ని. చెప్పి ఎం పటేల్ చెత్తని తొలగించాలని. బైపాస్ రోడ్ లో ఉన్న ఆ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు. నిత్యం వందల సంఖ్యలో. ప్రజలు సంచరిస్తున్న వేళ. పారిశుద్ధ్యలో లోబడటం వల్ల. రోగాలు బారిన పడే అవకాశం ఉందని. అలాంటి వాటికి తావివ్వకుండా. చర్యలు తీసుకోవాలని. లేని పక్షంలో జిల్లా అధికార దృష్టికి తీసుకుపోతామని. ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. తక్షణమే చెత్తను తొలగించి బీసీ పౌడర్ చల్లించాలని. కోరుకుంటున్నారు.

# నూతన తహసిల్దార్ బి. మాలతి గారిని సన్మానించిన జాతీయ మానవ హక్కుల సంఘం నాయకులు



**చిన్నశంకరంపేట. జూలై.15 (తెలంగాణ పత్రిక) :** చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన తహసిల్దార్, బి. మాలతి గారిని జాతీయ మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షుడు సిరి గద్దె దామోదర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మాలతిని ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో, చిన్న శంకరంపేట మండల అధ్యక్షులు సిరిగద్దె దామోదర్ , మండల ప్రధాన కార్యదర్శి పుట్టి అనిల్ కుమార్ మరియుమెదక్ జిల్లా అధ్యక్షులు ముల్కల సాయిప్రసాద్ యాదవ్, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు పోగుల రాధాకృష్ణ. తదితరులు పాల్గొన్నారు

## టీబీ (క్షయ వ్యాధి) టెస్టుల కొరకు ప్రజల నుండి స్ఫూటం సేకరణ



**చర్ల జులై 15(తెలంగాణ పత్రిక) :**చర్ల మండల పరిధిలో ఉన్న గుంపెన గూడెం గ్రామంలో డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ శిబిరంలో వివిధ చిరు వ్యాధులకు 56 మంది వైద్య సేవలు పొందారని తెలిపారు.అనంతరం "టీబీ ముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా టీబీ (క్షయ వ్యాధి) టెస్టుల కొరకు ప్రజల నుండి స్ఫూటం సేకరించి టెస్టు కొరకు పంపించడం జరిగిందని అన్నారు. వారానికి మించి దగ్గు, రాత్రిపూట జ్వరం రావడం, బరువు తగ్గడం, తెమడతో కూడిన దగ్గు వచ్చినట్లయితే టీబీ వ్యాధి టెస్ట్ చేయించుకోవాలని సాధ్యమైనంత త్వరగా క్షయ వ్యాధిని గుర్తించినట్లయితే వైద్యం చాలా సులువు అవుతుందని తెలియజేశారు. క్షయ వ్యాధులకు ఉచితంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో మందులు ఉన్నాయని ఎవరు భయపడవద్దని తెలియజేశారు. అనంతరం జూనియర్ కాలేజీ చర్ల, గర్ల్స్ హైస్కూల్ పాత చర్లలో జరుగుతున్నటువంటి సికిల్ సెల్ టెస్ట్ కార్యక్రమాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ కనకదుర్గ, రామ్ ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష, తులసి హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి, లలిత, స్వరూప, స్వరాజ్యలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు

- చందుర్తి మండల బీజేవైఎం అధ్యక్షులు అంబాల శ్రీకాంత్



**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జులై 15. :**(రిపోర్టర్ వంకాయల కార్తీక్)కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను అందిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి చందుర్తి బీజేవైఎం మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నారు . ఈ మేరకు నాణ్యమైన సైకిల్ కంపెనీల ద్వారా ఈ సైకిళ్లను పంపిణి చేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ సంస్థల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ ద్వారా ఈ సైకిళ్లను కొనుగోలు చేశారు. ఈ సైకిళ్ల పంపిణీ ప్రారంభ కార్యక్రమానికి కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం వేదిక అయినది. తొలుత కరీంనగర్ టౌన్‌లో పదవ తరగతి చదువుతున్న బాల బాలికలకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. బండి సంజయ్ కుమార్ పేద విద్యార్థుల కష్టాలను చూసి సైకిళ్ళ ను ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. పాఠశాల దూరం గా ఉన్న వాళ్ళు నడుచుకుంటూ వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ఆ కష్టాలు తీరనున్నాయని అన్నారు.వీలైనంత త్వరగా ప్రతి సర్కార్ పాఠశాల లకు పంపిణి చేయబోతున్నారని తెలిపారు.

## ఇందిరా పార్క్ దగ్గర జరిగిన బి సి,ల మహా ధర్నాలో పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,వనమా రాఘవేందర్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 15 (తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ బిసి నాయకులు స్థానిక సంస్థలలో 42% వెనుకబడిన తరగతుల ( బిసిపిఎఫ్) రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తునా,బి సి,ల హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటానికి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బలమైన మద్దతు తెలియజేస్తూ వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో బిసి నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. ఈ బిసి మహా ధర్నా లో జాతీయ బిసి సంఘం భద్రాద్రి జిల్లా యువజన అధ్యక్షులు బత్తుల మధుచంద్, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మెన్ బత్తుల వీరయ్య, బిసి నాయకులు ముత్యాల ప్రవీణ్, ఎండి. హుస్సేన్, మధుసూదన్ రావు,జూపెల్లి దుర్గా ప్రసాద్, బండ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు

## పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు ఫకీరా రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జులై 15 (తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్వంచ కో ఆపరేటివ్ సభ్యులు,గంగుల ఫకీరా రెడ్డి,గుండెపోటుతో మరణించారు. మంగళవారం నారాయణరావుపేట లోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి సొసైటీ ల డైరెక్టర్ చౌగాని పాపారావు నాయకులు గంగుల వెంకటేశ్వర రెడ్డి, పర్వా సురేందర్ రెడ్డి, గంగుల నరేందర్ రెడ్డి, గంగుల పుల్లా రెడ్డి,కోట్ల సుబ్బారెడ్డి, గడ్డం రాంబాబు, గంగుల వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వీధి దీపాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించిన ఈవో రాహుల్



**జన్నారం జూలై 15 (తెలంగాణ పత్రిక ) :**జన్నారంలోని సుందరయ్య నగర్ లో రాత్రివేళ ప్రజలు ఇబ్బంది పడకుండా వీధి దీపాలను ఏర్పాటు చేశామని పంచాయతీ ఈవో రాహుల్ తెలిపారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు మంగళవారం ఆ కాలనీలో ఉన్న విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను బిగింప చేశారు. సుందరయ్య కాలనీ, జువ్విగూడ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. వీధి దీపాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించామని ఈవో రాహుల్ వివరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**లక్సెట్టిపేట్ ( తెలంగాణ పత్రిక ప్రతినిధి ) జులై 15 :**అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహశిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్రావు, తహశిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి లబ్దిదారులకు రేషన్కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డులు లేకుండా అర్హత కలిగిన వారు మీ-సేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒక కుటుంబానికి సంబంధించిన రేషన్కార్డులో ఉన్న వారు ప్రత్యేక కార్డు కావాలనుకుంటే ముందుగా తమ వివరాలను పాత కార్డులో తొలగించుకొని నూతన రేషన్కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిసెంబర్-2024లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్కార్డు కొరకు తీసుకున్న వివరాలను డిజిటలైజ్ చేయడం జరిగిందని, జనవరి 26, 2025 నుండి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి నూతన రేషన్కార్డు కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో దాదాపు 21 వేల దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, 9 వేల రేషన్కార్డులను సర్దుబాటు చేసి 3 వేల దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగిందని, సంబంధిత అభ్యర్థులకు సమాచారం అందించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 2 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలో 1 వేయి 538 నూతన రేషన్కార్డులు అందించడంతో పాటు 2 వేల 84 మందిని రేషన్కార్డులలో చేర్పించి సర్దుబాటు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు / మున్సిపల్ సిబ్బంది విచారణ కొరకు వస్తారని, వివరాల సేకరణ అనంతరం అర్హులకు రేషన్కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. 3 నెలలు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించి ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా రేషన్కార్డు దారులకు సన్నబియ్యం ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో లబ్దిదారులకు ఇండ్లు అందించడం జరిగిందని, ఇంకా మూడు విడతలు ఉన్నాయని, పి.వి.టి.జి., ట్రాన్స్‌జెండర్లు, ఎస్.టి. అందరికీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని, లబ్దిదారులు తమకు కేటాయించిన ఇండ్లను నిబంధనలకు లోబడి త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, సొంత ఇంటి స్థలం ఉండి అర్హత గల వారు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత పంపిణీ, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం / మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు రేషన్కార్డు, విద్యుత్ బిల్లు తీసుకువచ్చిన ఈ-పాస్ ద్వారా అనుసంధానం చేసినట్లయితే పథకం అమలు అవుతుంని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమానికి రావచ్చని, ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతాలో గ్యాస్ రాయితీ జమ చేయడం జరుగుతుందని, అర్హత కలిగి రాయితీ పొందని వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన బీసీ ధర్నాలో పాల్గొన్న

- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ

**కొత్తగూడెం ఆర్ సి జూలై 15 (తెలంగాణ పత్రిక ) :** హైదరాబాద్:-42% బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలి,స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి: కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ,గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్




పార్టీ నాయకులు కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగిన బీసీల మహా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ అన్నారు.ఆర్డినెన్స్ పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం బీసీ రిజర్వేషన్ డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ బీసీల మహా ధర్నాలో తెలంగాణ ఉద్యమకారులు దిండిగాల రాజేందర్, హుస్సేన్, రంగనాధ్, తుమ్మ శ్రీనివాస్, నిరోషా, మధు, గౌస్, నాగరాజు, విజయ్, సన్నీ, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం

- నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరిక
- ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష





**తెలంగాణ పత్రిక,హైదరాబాద్ జూలై 15:**నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్సిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్నందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు.వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు.నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు.ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,వ ఎహాత్మగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ సమస్యా కాల్ చేయండి

- తీగలు తెగితే సమాచారం ఇవ్వండి
- వర్షాల వేళ ప్రమాదాలకు అవకాశం
- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు



**నార్సింగి జులై 15 తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం రామాయంపేట,నిజాంపేట్, నార్సింగి,చేగుంట విద్యుత్ శాఖ ఏడీ ఆదయ్య మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే అధికారులకు సమాచారం అందించాలని అని అన్నారు.అధికారుల అనుమతి లేకుండా వ్యవసాయ భూముల్లో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లల మరమ్మతులు చేపటొద్దని సూచించారు. ఎలాంటి ఇబ్బందులున్నా అధికారులకు సమాచారం అందించాలన్నారు. తుప్పుపట్టిన, విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు ఎక్కడున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.విద్యుత్ ప్రమాదాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇటీవల విద్యుత్ ప్రమాదాలకు ఎంతోమంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు.రైతుల తొందరపాటులో విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారని విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారని తెలిపారు.విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నా లైన్మెన్, ఏఈలకు లేదా ఏడీలకు ఫోన్ చేస్తే సమస్యను పర్షికరిస్తారని తెలిపారు. రైతులు స్వయంగా విద్యుత్ మరమ్మత్తులు నిర్వహిస్తూ ఈ మధ్యకాలంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని రైతు ప్రాణం పోతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని దయచేసి ఎవరు కూడా సొంతంగా మరమ్మత్తులు నిర్వహించకుండా విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వామి,విద్యుత్తు సిబ్బంది తదితరాలు పాల్గొన్నారు.

## సదాశివపేట పట్టణంలో ఘనంగా నిర్వహించిన కాశమ్మ తల్లి బోనాలు



**సదాశివపేట, జూలై 15, (తెలంగాణ పత్రిక ) :**సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ కాశమ్మ తల్లి బోనాలను ఆశాడమాసాన్ని పురస్కరించుకొని కాలనీవాసులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మొదట బోనాలను మాణిక్ ప్రభు మందిరం నుండి దుర్గభవాని మందిరం వరకు ఉత్సహంగా డప్పు చెప్పుళ్లతో, పోతరాజుల విన్యాసాలతో, ఆటపాటలతో ఊరేగింపుతో నిర్వహించారు. తదుపరి కాశమ్మ కు మరియు మహంకాలమ్మకు బోనాలను సమర్పించారు. తదుపరి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిర్ ఓదెల రాజేశ్వరి -మాణిక్ రావు, మాజీ చైర్మన్ మునిపల్లి సత్య నారాయణ, మాజీ కౌన్సిలర్లు గుండు రవి, కోవూరి శంకర్ గౌడ్, నాగరాజు, మాణిక్ ప్రభు ఆలయ కమిటీ అధ్యక్షులు చిదానందం, మన్నె విజయ్, బల్లెం భారతమ్మ, లక్ష్మయ్య, యస్. కిరణ్, మనోహర్, వైద్యం పవన్, మన్నె వెంకటేశం, బల్లెం శిరీష -రాజేష్, ఎం. ప్రభు, అమృతం స్వామి, కె.రఘు, విశ్వేశ్వర్, ఏ. శ్రీధర్, వాదోని చంద్రశేఖర్, పి. విజయ్ కుమార్, ఎం. హరీష్, గాజుల కృష్ణ, భూషణం, బాబు, కె. శంకర్, ధనమ్మ, ఉషా, మున్నేమ్మ, ఎం.అంజమ్మ, నరేష్, ప్రవీణ్, గాండ్ల సత్యం, ఇ. పాండు, కిషన్ మొదలగు వారు మరియు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# అభివృద్ధిని చూసి ఓర్వలేక మతి కోల్పోయి మాట్లాడుతున్నారు

- 18 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు.
- తెలంగాణ మహిళ సోదరిమణులకు ఉచిత బస్సు.
- 200 యూనిట్ల కరెంట్ బిల్లు ఉచితం.
- 500 కి వంట గ్యాస్ పథకం.
- 22.500 కోట్ల రైతు రుణమాఫీ.
- 9500 కోట్ల రైతు భరోసా.
- సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్.
- ఇల్లు లేని నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
- 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు.
- డ్వాక్రా గ్రూప్ మహిళలకు వడ్డీ లేని రుణాలు.
- తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ.
- 5.61 వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు.
- బీసీలకు బీసీలకు 42% రిజర్వేషన్.
- ఈ అభివృద్ధి పథకాలు జరిగింది వాస్తవం కాదా.
- విలేకర్ల సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి.



**నల్లబెల్లి జులై 15 తెలంగాణపత్రిక :**నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అధికార దాహంతో మాత్రమే పరిపాలించారు కానీ వారి ఆస్తులు పెంచుకోవడానికి పరిపాలించారు కానీ 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఏమి చేయని నాయకులు కూడా ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతి కోల్పోయి ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్ లు పెట్టడం కాదు, 18 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిజం కాదా అభివృద్ధి కార్యక్రమంలో కొన్ని మొదట తెలంగాణ మహిళా సోదరీమణులందరికీ ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల కరెంటు బిల్లు ఉచితం 500 కే వంటగ్యాస్ పథకం 22, 500 కోట్ల రైతు రుణమాఫీ 9500 కోట్ల రైతు భరోసా సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్,ఇల్లు లేకుండా ఇల్లు కట్టుకునే వారందరికీ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు,60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీ లేని రుణాలు పేదవారందరికీ ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం 5.61 వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు బీసీలకు 42% రిజర్వేషన్ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పథకం ఈ అభివృద్ధి పథకాలు జరిగింది వాస్తవం కాదా మీలాగా మీ ప్రభుత్వాలు ఏర్పడిన రోజుల్లో మీ ఆస్తులు ఎన్ని ఇవాళ మీ ఆస్తులు ఎలా ఉన్నాయి అనేది ప్రజలు గమనిస్తున్నారు, మీ పార్టీ నాయకుల లాగా ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడలేదు అలాగే బలహీనవర్గాలకు సంబంధించిన పట్టాదారులను బెదిరించి కూడా పట్టాలు చేయించుకున్న నాయకులు నయీమ్ బ్యాచ్ తో మీ నాయకుల లాగా కుమ్మక్కై ఇతరులను ఎవరిని బెదిరించి బ్రతకలేదు, సివిల్ సప్లై లో మీ నాయకుడు గోనె సంచుల గోల్మాల్ మీద మీ నాయకుడు 312 కోట్లు అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంది నిజం కాదా ఎలక్షన్లు దగ్గర పడుతున్న సమయంలో మీలాగా కండువాలు కప్పుకుంటేనే ఇండ్లు ఇస్తామని దొంగ ప్రోజెడింగ్ తీసుకొచ్చి చూయించి అమాయక ప్రజలను మోసం చేసి ఆఖరికి మీ నాయకులు అక్కడో ఇల్లు ఇక్కడో ఇల్లు కట్టుకున్నట్టు కాదు మా నాయకుల పనితీరు అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇవ్వడానికి కూడా మీ పార్టీ కండువాలు కప్పుకున్న వారికే ఇచ్చిన లేనివారి చెక్కులు కాలం పూర్తయ్యే సమయానికి ఇచ్చిన చిల్లర బుద్దులు మీవి కావా,మీ నాయకులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఏరకంగా దోపిడీ చేసి కోట్ల రూపాయలు దండుకున్నారు అలాగే ఏమి తెలియని అమాయక రైతులపై ఆ దండుకున్న రూపాయలను అప్పులుగా చూయించి బతికే జీవితాలు మీవి కావా .మా ప్రభుత్వం ఏర్పడినాక పార్టీలకు అతీతంగా మేము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు ఇస్తున్న పనితీరును గమనించాలి అలాగే ఎన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ మీ నాయకులు వారి ఆస్తులు పెంచుకోవడానికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామనే దొంగ సాకుతో చేసిన అప్పులు కు కూడా మా ప్రభుత్వమే మిత్తిలు చెల్లిస్తుంది నిజం కాదా ,తండాలు పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఆ తండాలకు పరిపాలన విధానానికి అనుగుణంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా పది సంవత్సరాలు మీ ప్రభుత్వంలో ఏర్పడినటువంటి సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా వారి కుటుంబాలను ఆగం చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీ నాయకులది కాదా,ఇవాళ మీ చిల్లర మనస్తత్వంతో అదే తండాల నాయకులను రెచ్చగొట్టి మా ప్రభుత్వం పై మా పరిపాలనకు విధంగా గ్రామపంచాయతీ నిర్మాణాలు జరగాలని.మీ దొంగ బుద్ధిని ప్రజల మీద కు మల్చడం ప్రజలు గమనించి మీకు తగిన గుణపాఠం రాబోయే స్థానిక ఎలక్షన్లో చెప్పి మిమ్మల్ని నాయకులకు తగిన విధంగా బుద్ధి చెప్తారు.ఇప్పటికైనా చిల్లర వేషాలు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం.ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాలోతు రమేష్, చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, పూల్ సింగ్, కార్యదర్శులు జిల్లా మునీందర్, రామ్మూర్తి, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షులు భేతి భరత్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింధూరి తిరుపతిరావు, కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య బాబు సింగ్, సొసైటీ డైరెక్టర్ బత్తిని మహేష్, మాజీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు వేముల సంపత్ రెడ్డి,వెంగల దాస్ రమేష్, జంగిలి మోహన్, అజ్మీర తిరుపతి, బైరి వెంకన్న, ఎరుకలి నరేష్ రెడ్డి, బిక్షపతి, కోడం బుచ్చన్న, ప్రవీణ్, శ్రీనివాసరెడ్డి, హరీష్, రమేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖులతో ఆత్మీయ సమావేశం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు ప్రముఖులు ఘన సత్కారం
- కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం -కోదాడ గడ్డ బిజెపి అడ్డా
- యువత రాజకీయాలపై ఆసక్తి చూపాలి
- బూతులు తిట్టడం రాజకీయ లక్షణం కాదు
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు






**కోదాడ : జూలై 15 :**ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ విద్య, వైద్యం, రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. కోదాడ స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రముఖులతో ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కోదాడ ప్రాంత వాసి అయిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది రామచందర్ రావు తన సొంత ప్రాంతంపై మమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు.ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామని గుర్తు చేశారు. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు. బిజెపి నేతృత్వంలో 2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం వివాదాలు సృష్టించటం దాడులు చేయటం కాదని రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని పార్టీ తమకు అదే నేర్పిందన్నారు.ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామ న్నారు.ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిరవిల్లుతుందని. నేటి యువత రాజకీయాలపై ఆసక్తి చూపాలని తెలిపారు. భారత దేశ యువత యువకులు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు, బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు బండారు కవిత రెడ్డి, అక్కిరాజు యశ్వంత్ కనగాల వెంకటరామయ్య, జుట్టు కుండ సత్యనారాయణ. నూనె సులోచన, కనగాల నారాయణ, నాగాచారి డాక్టర్ రంగాచారి డాక్టర్ రాఘవరావు బొలిశెట్టి కృష్ణయ్య. ఓరుగంటి కిట్టు, జల్లా జనార్దన్ రావు, ఇస్లావత్ రవి నాయక్, సుంకర లింగారెడ్డి, నాగేంద్ర చారి, న్యాయవాది ఎస్ ఆర్ కె మూర్తి ,మేకల వెంకట్రావు, నీల సత్యనారాయణ, పందిరి నాగిరెడ్డి, ముత్తినేని సైదేశ్వర రావు, చెన్నకేశవరావు బిజెపి నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పట్టణ ప్రముఖులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రాష్ట్రాల్లో ఏకంగా 785 మంది భర్తలు హత్య

- పెళ్లికి ముందు ఉన్న వివాహేతర సంబంధాలే ప్రధాన కారణం
- యువతకు పెళ్లిపై పెరుగుతున్న భయం





**తెలంగాణ పత్రిక బ్యూరో :**దేశవ్యాప్తంగా ఇటీవల భార్యల చేతిలో భర్తల హత్యలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి.గత ఐదేళ్లలో ఐదు రాష్ట్రాల్లో ఏకంగా 785 మంది భర్తలు హత్యకు గురయ్యారని అధ్యయనంలో వెల్లడైంది.ఈ గణాంకాలు సమాజంలో పెరిగిపోతున్న వివాహేతర సంబంధాలు,వాటి వల్ల తలెత్తుతున్న దారుణ పరిణామాలను కళ్ళకు కడుతున్నాయి. ఒకప్పుడు మహిళల భద్రతపై చర్చ జరిగేది,కానీ ఇప్పుడు పురుషులు అందులో ముఖ్యంగా భర్తల భద్రత ప్రశ్నార్థకంగా మారడం గమనార్హం.ఆ ఐదు రాష్ట్రాల్లో ఆందోళనకర పరిస్థితిఈ హత్యలు కేవలం ఒక రాష్ట్రానికి పరిమితం కాకుండా ఉత్తర ప్రదేశ్, బీహార్,రాజస్థాన్,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాల్లోనూ ఎక్కువగా నమోదవుతున్నాయి.పోలీసులు విడుదల చేసిన గణాంకాలు ఈ పరిణామం యొక్క తీవ్రతను తెలియజేస్తున్నాయి.ఉత్తర ప్రదేశ్ లో ఈ ఐదేళ్లలో అత్యధికంగా 274 మంది భర్తలు హత్యకు గురి కాగా 2020లో 45,2021లో 52, 2022లో 60,2023లో 55, 2024లో 62 మంది పురుషులు భార్యల చేతిలో హత్యకు గురయ్యారు.బీహార్ లో 186 మంది భర్తలు హత్యకు గురయ్యారు.2020లో 30, 2021లో 35,2022లో 40, 2023లో 39,2024లో 42 మంది హత్యకు గురయ్యారు.రాజస్థాన్ లో 138 మంది భర్తలు హత్యకు గురయ్యారు.2020లో 20, 2021లో 25,2022లో 28, 2023లో 30,2024లో 35 మంది హతమయ్యారు.మహారాష్ట్ర లో 100 మంది భర్తలు హత్యకు గురయ్యారు 2020లో 15, 2021లో 18,2022లో 20, 2023లో 22,2024లో 25 మంది అసువులు బాసారు.మధ్యప్రదేశ్ లో 87 మంది భర్తలు హత్యకు గురయ్యారు 2020లో 12, 2021లో 15,2022లో 18, 2023లో 20,2024లో 22 మంది హత్యకు గురి అయ్యారు. పెళ్లికి ముందు ఉన్న వివాహేతర సంబంధాలే ప్రధాన కారణంపోలీసుల విచారణలో ఈ హత్యలకు ప్రధాన కారణం పెళ్లికి ముందు ఉన్న వివాహేతర సంబంధాలే అని తేలింది. కొందరు భర్తలు ఇతర మహిళలతో సంబంధాలు పెట్టుకోగా మరికొందరు భార్యలు తమ ప్రియులతో కలిసి భర్తలను అడ్డు తొలగించుకోవాలని చూశారు.ఈ క్రమంలో తలెత్తిన ఘర్షణలు చివరకు దారుణ హత్యలకు దారి తీశాయి.ఈ కేసుల దర్యాప్తులో మొబైల్ కాల్ డేటా కీలక పాత్ర పోషించిందని పోలీసులు తెలిపారు.ఫోన్ లొకేషన్లు, సందేశాలు,కాల్ రికార్డుల ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేయగలిగారు.ఇప్పటికే చాలావ ంది నిందితులు జైలు పాలయ్యారు.యువతకు పెళ్లిపై పెరుగుతున్న భయంఈ తరహా ఘటనలు యువతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పెళ్లి అనే బంధం పట్ల యువతలో భయం,అపనమ్మకం పెరుగుతోంది. హనీమూన్‌కు వెళ్లిన భర్తలను సైతం భార్యలు మోసపూరితంగా హత్య చేసిన కొన్ని ఉదాహరణలు సమాజంలో మరింత కలకలం రేపుతున్నాయి.

ఈ సంఘటనలు మహిళలందరినీ తప్పుబట్టడానికి ఉద్దేశించినవి కావు,కానీ సమాజంలో చోటు చేసుకుంటున్న ఈ విపరీత ధోరణులను విశ్లేషించి,వాటి పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని చెబుతున్నాయి.పురుషుల భద్రతను కూడా సమాజం సీరియస్‌గా పరిగణించాలి. సంబంధాలు నమ్మకం,ప్రేమ, గౌరవం మీద ఆధారపడి ఉండాలి తప్ప పగ,ప్రతీకారాలకు వేదిక కారాదని నిపుణులు సూచిస్తున్నారు.సంసారంలో సమస్యలు ఎదురైనప్పుడు,వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి కానీ,ప్రాణాలను బలి తీసుకోవడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని సమాజం గుర్తించాలి.ఈ దారుణ ఘటనల నేపథ్యం లో,పెళ్లి పట్ల యువతలో నమ్మకాన్ని తిరిగి పెంపొందించడానికి సామాజిక అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్‌లు అవసరమని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు క్యాంపస్ బాయ్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

- బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేసిన
- డిఎస్ఎఫ్ఐ జిల్లా ఇన్చార్జి రామ్ చరణ్ తేజ్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 15 (తెలంగాణ పత్రిక ) :**కొత్తగూడెం:-భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యులు స్థానిక కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు క్యాంపస్ బాయ్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ %జు%. ఇందిరా మేడం కి డీఎస్ఎఫ్ఐ జిల్లా ఇన్చార్జి రామ్ చరణ్ తేజ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ తేజ్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల దగ్గరలో బాయ్స్ హాస్టల్ లేదన్నారు. జూనియర్ కాలేజీ విద్యార్థులు కాలేజీ నుంచి వేరే బాయ్స్ హాస్టల్స్ కి వెళ్లాలంటే సుమారు రెండు నుంచి మూడు కిలోమీటర్లు దూరం నడవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు వర్షాకాలం కాలేజీకి రావాలంటే వర్షాలకు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. కావునా కళాశాల క్యాంపస్లో విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా బీసీ అభివృద్ధి అధికారి ఈ . ఇందిరా మేడం, డిఎస్ఎఫ్ఐ నాయకత్వం డిమాండ్ ను పరిశీలించి హాస్టల్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాగర్ పాల్గొన్నారు.
డిఎస్ఎఫ్ఐ జిల్లా ఇన్చార్జి,రామ్ చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే అంతిమంగా సమస్యలకు పరిష్కారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె, సాబీర్ పాషా



**కొత్తగూడెం ఆర్ సి జిల్లా 15 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల మహాసభలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో రోల్లపాడు ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతాన్న సస్యశ్యామలం చేయడానికి అవకాశం ఉన్న గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతాలన్నీ బీడు భూములుగా మారాల్సివచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రోల్లపాడు ప్రాజెక్టు ద్వారా కిన్నెరసానిపై అనుసంధానం చేస్తూ గుండాల ఆళ్లపల్లి మర్కోడు ప్రాంతాల్లో చెక్ డాం నిర్మించి ఈ ప్రాంతంలో ఏడాదికి రెండు పంటలు పండించుకునే అవకాశానికి రైతులకు కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ని కోరుతున్నామని,ఈ ప్రాంతంలో కనిజనిక్షేపాలు పుష్కలంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో నిరుద్యోగ మాత్రం పెరుగుతూ పోతుందని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ సమస్యని పరిష్కరించాలని, ప్రజాసమస్యలు ఎజెండాగా చేసుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు పని చేయాలని పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వారన్నారు,

## అభయ హస్తం కాలనీలో బోనాల పండుగ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 15 :**నిజామాబాద్ నగరంలోని 17వ డివిజన్ అభయహస్తం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండగ ఘనంగా నిర్వహి ంచారు. కాలనీ ప్రజలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్,అభయ హస్తం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు థ్యారంగుల కృష్ణ లు మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని,సమృద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించుకోవడం జరిగిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని,అందులో భాగంగానే అభయ హస్తం కాలనీ నీ మోడల్ కాలనీగా మార్చేందుకు కృషి జరుగుతుందని,అది త్వరగా నెరవేరాలని కోరు కోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, భాస్కర్, మంజుల,కల్పన, కొమురయ్య,రామచందర్, కుటుంబ సభ్యులతో అభయ హస్తం కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జంపన్న సతీమణిని పరామర్శించిన

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకత్వం



**కొత్తగూడెం ఆర్ సి జూలై 15 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మనం పత్రిక ఇంచార్జ్, జర్నలిస్ట్ జంపన్న సతీమణి జాడి మంజుల గత కొన్ని సంవత్సరాలనుండి గుండె, లివర్,సం బంధిత సమస్యలతో బాధపడు తున్న మంజుల ఆరోగ్య పరిస్థితి చూసి చలించిపోయారు. ఉద్యమంలో అండగా ఉన్న వారేరి, ప్రజా ఉద్యమంలో, పార్టీలో, తోడుగా ఉన్నవారు ఎవరు.. మీకు ఆపద వస్తే ఆదుకునే వారెవరని గుర్తు చేసుకున్నారు. హైదరాబాదులోని మహావీర్ ఆస్పత్రిలో మంజుల చికిత్స పొందుతున్నారు. వారం రోజుల తర్వాత ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, జిల్లా కార్యవర్గం సభ్యులు వచ్చి అన్ని విషయాలు తెలుసుకుని మందులకు ట్రీట్మెంట్ కు అవసరవ ంయ్యే విధంగా ఆర్థికంగా మా వంతుగా సహకరిస్తామని, విద్యార్థి, మహిళ నాయకురాలు మంజుల అంటే తెలియని వారు లేరని వందలో ఒకరికి వచ్చేటటువంటి డిసీజ్ తో బాధపడుతున్నటువంటి మంజుల విషయం తెలిస్తే ఎవరైనా ముందుకు రావాల్సిందేనని, జంపన్న కూడా ఉద్యమకారుడిగా, కళాకారుడిగా, ఒక జర్నలిస్ట్ గా అందరికీ చూపరచితమైన అని కొనియాడారుటీయూడబ్ల్యూజేయు (ఐజేయు ) తరుపున మీ కుటుంబాన్ని అండగా ఉంటానని అన్నారు

## ఎండుతున్న వరి నారు .అన్నదాత ఆవేదన..



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై15 :**నెల రోజులుగా అనుకున్నంత వర్షం పడక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు లోటు తప్ప అధిక వర్షం కురువలేదు. చెరువులు, కుంటలు నీళ్లు లేక వెల వెల బోతున్నాయి. బోర్ల ఆధారపు పంటలు తప్ప చెరువు, కుంటలు, వర్షధార పంటలు పండవని రైతులు ఆందోళన చెందుతున్నారు. బోరు ఉన్న రైతులు మినహా ఇతర రైతులు ఎవరూ ఇప్పటి వరకు వరి నారు పోయలేదు. అక్కడక్కడ నారు పోసిన రైతుల నారు మల్లు, నీటి తడి లేక ఎండి పోతున్నాయి.ఇప్పటికే నారు పోయడం ఆలస్యం అయిందని నారు పోయడం ఆలస్యమైతే నాట్లు వేయడం ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు పోసి ఉన్న నారుమల్లు నీరు లేక ఎండుతున్నాయని పూర్తిస్థాయిలో నీరు వచ్చాక పంట వేద్దామన్న నారు ముదిరిపోతుందని రైతులు వాపోతున్నారు వర్షం ఆధారంగా సాగు చేసే వరి మండలంలో 10 శాతం కూడా సాగుకు నోచుకోలేదని. పొలాలన్నీ ప్రస్తుతం బీడు గా ఉన్నాయని చెరువులు కుంటలు నీరు లేక బోసిపోతున్నాయ ని మండలంలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# ఎడిబుల్ ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న

■ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**గొల్లపల్లి జూలై 15 తెలంగాణ పత్రిక :** గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆయిల్ పామ్ తోటల సాగు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రైతు బుర్రవేణి తిరుపతి క్షేత్రంలో 6 ఎకరాలలో కలెక్టర్ ఆయిల్ పామ్ మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగుననితెలిపారు. ఆయిల్ ఫామ్ మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి



4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం ఆర్డిఓ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, తాసిల్దార్ వరంధన్ , మండల వ్యవసాయ అధికారి కరుణశ్రీ, ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి,ఉద్యాన , వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రజా ప్రతినిధులు, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, లోహియా, డ్రిప్ కంపెనీ సిబ్బంది,
రైతులు అనంతుల భూమయ్య, ముస్కు నారాయణరెడ్డి, నల్ల సతీష్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి,పాల్గొన్నారు.

# 24 న వైరాలో జిల్లా టి యు డబ్ల్యూజే (ఐజేయు) మహాసభలు

**తెలంగాణ పత్రిక, జులై 15 ఖమ్మం /స్టాపర్ వైరా :**ఈనెల 24న ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ మహాసభ వైరాలో నిర్వహించనున్నారు. ఈ జిల్లా మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, మరియు ఎంపీలు ఐజేయు జాతీయ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొనున్నారు. మంగళవారం వైరాలో కృషి విజ్ఞాన కేంద్రం నందు జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు వైరా యూనియన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు, మరియు



ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు జిల్లా మహాసభల నేపథ్యంలో నాలుగు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కమిటీలు పర్యవేక్షణలో జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అతిపెద్ద జర్నలిస్టు సంఘం అంటే యూడబ్ల్యూజే ఐజేయు అని నిత్యం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడే ఏకైక పెద్ద యూనియన్ అని అన్నారు .వైరాలో జరిగే జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్ట్ సోదరులు తరలిరావాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, గొల్లమందల విజయ్, మెరుగు కృష్ణ ,ఎక్కిరాల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్, గద్వాల రవీందర్, ఆది శ్రీకాంత్, నల్లమోతు శ్రీనివాసరావు, మోటపోతుల బాబురావు, సూతగాని శ్రీకాంత్, మోదుగు వినోద్ ,సత్తెనపల్లి లక్ష్మాచారి ,సాధం సాయి , అక్కిశెట్టి రవితేజ,అతాహుల్లా, ధర్మపురి రవితేజ, ప్రశాంత్, ఇజ్జగాని మురళీకృష్ణా, నల్లబోలు వెంకటరెడ్డి ,పమ్మి రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెన్షనర్ల ధర్నా

■ జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కి మెమోరాండం అందజేత

**భద్రాద్రి కొత్తగూడెం జులై 15(తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ఉదయం 11 గంటలకు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సమస్యలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ, ప్లకార్డులు పట్టుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, అధ్యక్షులు ఎంవీఎస్ నారాయణ, భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు.
ఈ ధర్నాలో పెండింగ్ లో ఉన్న 5 డి ఆర్ లను వెంటనే ప్రకటించాలని, పి ఆర్ సి ఇవ్వాలని, రిటైర్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం 398 రూపాయలకు పని చేసిన ఉపాధ్యాయులకు పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంటు మంజూరు చేయాలని పెన్షన్ కు కలపాలని, సీనియర్ సిటిజనులకు బస్సు, రైలు, విమానాలలో రాయితీలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు.



ఈ ప్రదర్శనలో జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎంవీఎస్ ఎస్ నారాయణ, భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, పెన్షనర్స్ మహిళా నాయకులు శ్రీమతి డి గ్రేస్ మేరీ, శ్రీమతి కే వరలక్ష్మి, ఏసు పాదం, భద్రాచలం డివిజన్ ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, సుబ్బయ్య చౌదరి, జివి రమణ, రమణారావు, మాదిరెడ్డి రామ్మోహనరావు, రాజబాబు, బంధు నరసింహారావు, పంపన సత్యనారాయణ, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, బైరు నరసింహారావు, మురళీకృష్ణ, అక్కయ్య, బి రాజు, కొండలరావు, చింతా రాధాకృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ కి మెమోరాండం అందజేసారు.
తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్




కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా నిర్వహించి కలెక్టర్ కి కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలతో కూడిన మెమోరాండం సమర్పించి, సమస్యలు పరిష్కరించాలని ఈ మెమోరాండమును కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించవలసినదిగా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ని కోరారు. జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు,ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కోశాధికారి డి కృష్ణమూర్తి అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు హాజరయ్యారు.

# ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

■ రాష్ట్ర మంత్రి సీతక్క

**కామారెడ్డి, జులై 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లాలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లో రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు లతో కలిసి జిల్లాస్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క. మాట్లాడుతూ వానాకాలం ప్రారంభమై దోమలు అధికంగా పెరిగి అవి కాటు వేయడం వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు త్వరగా వ్యాపించేందుకు ఇది సరైన సమయమని ఈ సమయంలోనే అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాలు మరియు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని, త్రాగునీరు కలుషితమైతే డయేరియా వ్యాపిస్తుందని త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లను సరి చూసుకోవాలని ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగునీటి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని ఈ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి అందులో జిల్లా మండల స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను చేర్చి పర్యవేక్షించాలని అన్నారు. ప్రతివారం రెండుసార్లు డ్రైడేగ నిర్వహించాలని అన్నారు. దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జిల్లా లోపల వేరే వేరే ప్రాంతాల్లో సర్దుబాటు చేయాలని అన్నారు.
హై రిస్క్ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర మందులు, పాముకాటు, కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని అన్నారు. ఎల్లారెడ్డి ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ను కేటాయించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా మాట్లాడుతాను అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇకనుండి పరుగెట్టాలని అన్నారు. ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందుగా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణం కొనసాగిన కొద్దీ అందించేపేమెంట్ పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని,ఇసుక సరఫరాకు ఒక సిస్టమ్ ఏర్పాటు చేసుకువాలన్నారు. ఇసుక రవాణకు ట్రాక్టర్ చార్జీలు లబ్ధిదారులకు భారం కాకుండా అధికారులు ఫిక్స్ చెయ్యాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టని వారు ఎందుకు కట్టడం లేదో జిల్లాలో 5 రోజులు ప్రత్యేక డ్రైవ్ చేసి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వంను నమ్ముకొని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు




చేపట్టారు. అధికారులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.మిషన్ భగీరథ అధికారులు గ్రూప్ పెర్పాటుచేసుకొని ఏ ఒక్క గ్రామంలో కూడా సమస్య రాకుండా త్రాగునీరు సరఫరా చెయ్యాలన్నారు.అలాగే పట్టణాల్లో కూడా సరఫరా చెయ్యాలి.
పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా మంజూరై టెండర్ స్థాయిలో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలని, ఇందిరా మహిళా శక్తి భవనం నవంబర్ లో ప్రారంభించేలా డే అండ్ నైట్ పనిచెయ్యాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు త్వరగా పూర్తి చెయ్యాలి. ఇవి పూర్తయితే మళ్ళీ మిగతా వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.14 వేల 500 అంగన్వాడీ పోస్టులను త్వరలో ప్రభుత్వం భర్తీ చేయనున్నదని తెలిపారు.ఎరువుల కొరత లేకుండా వ్యవసాయశాఖ మంత్రితో మాట్లాడి జిల్లాకు అవసరమైన ఎరువులను సరఫరా చేయిస్తానన్నారు. పేదలను ఇందిరమ్మ ఇండ్లలోకి పంపించినప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన లక్ష్యం నెరవేరుతుందన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధికి కృషిచేయ్యాలన్నారు.బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేదవారి కి సంభందించిన అంశంపేమెంట్ త్వరగా వచ్చేలా చూడాలి.క్షేత్రస్థాయిలో అధికారులు తిరగాలి.
దూరంలో ఉండే ఇసుకను తీసుకు రావడానికి టిప్పర్ లకు అనుమతివ్వాలి. ప్రతీ అంగన్వాడీ కి ఖచ్చితంగా త్రాగునీరు, మరుగుదొడ్లు నిర్మించాలి.ఎంపీ సురేష్ సెట్కార్ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మొరం ప్రాబ్లెమ్ లేకుండా చూడాలి.
కామారెడ్డి పట్టణానికి సమస్య రాకుండా త్రాగునీరు సరఫరా చెయ్యాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ
వారంలో రెండు రోజులు డ్రై డే నిర్వహిస్తూన్నాము. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రెగ్యులర్ గా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది పూర్తిగా ఉన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో 4 స్థానంలో ఉంది.
నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు నిర్మించుకునేందుకు ముందుగా ఎస్ హెచ్ జి నుండి రుణాలు ఇప్పిస్తున్నాము. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడం ఇష్టం లేని వారి నుండి రాతపూర్వకంగా తీసుకొని మంజూరైన ఇందిరమ్మ ఇల్లు క్యాన్సలేషన్ కు చర్యలు తీసుకుంటున్నాము. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గ్రామాలలో క్రమం తప్పకుండా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలి. డెంగ్యూ ఐ రిస్క్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే అధికారులు సరిచేసి ఇండ్ల నిర్మాణాలకు ప్రారంభించాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను అపద్దని సూచించారు.జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఇందిరమ్మ గృహాలు ప్రభుత్వ ప్రతిష్టత్మాక కార్యక్రమంభూమి లేని వారికి భూమి ఇచ్చి ఇల్లు మంజూరు చెయ్యాలి.నిర్నిత సైజ్ కంటే తక్కువ స్థలం ఉన్న కట్టుకోవడానికి అనుమతివ్వాలి.ఎస్ జి టి ద్వారా లోన్ ఇప్పివ్వాలి.ట్రాక్టర్ చార్జీలు మానిటర్ చెయ్యాలి.ఎల్లారెడ్డి శాశనసభ్యులు సభ్యులు కే. మదన్మోహన్ రావ్ పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ సక్రమంగా జరగాలి. ఆ విషయాలు ప్రజాప్రతిని తెలిపేలా అధికారుల చర్యలు తీసుకోవాలి. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వం ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలి. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గైనకాలజిస్ట్ డాక్టర్ ను కేటాయించాలి.
ఇందిరమ్మ లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం చేసినప్పుడే ఈ పథకం విజయవంతమైనట్టు. అధికారుల క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేదాంతం చేయాలి. అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు త్వరగా పూర్తి చెయ్యాలి.మహిళా శిశు అభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా ప్రభుత్వ మార్చుండి. అంగన్వాడి టీచర్లకు దేశంలోనే అత్యధికంగా 13600 రూపాయలను ప్రతి నెల జీతం గా ఇస్తున్నాము.
అంగన్వాడీ టీచర్ల అర్హత ఇంటర్మిడియట్ ప్రభుత్వం మార్చింది.
అంగన్వాడి టీచర్లకు వాలంటరీ రిటైర్మెంట్ కింద 2 లక్షలు ఇవ్వబోతతుంది.1 నెల వేసవి సెలవులు మంజూరు చేసింది.
అంగన్వాడి చిన్నారులకు 2 సెట్ల యూనిఫామ్ ఇవ్వబోతుంది. లైఫ్ స్కిల్స్ నేర్పిస్తున్నాము.దివ్యంగులకు ఉపకరణాలు అందించేందుకు జిల్లాలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాలరాజు, జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర, జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్లో ఉన్న ఐకేపీ మహిళా సంఘాలు నడిపిస్తున్న క్యాంటీన్లో ఆహార పదార్థాలను రుచి చూసి మెచ్చుకున్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలయ్ బలయ్



**కామారెడ్డి, జూలై 15 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలయ్ బలయ్ ప్రోగ్రామ్ విజయవంతం చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో వాటి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఇందులో మాజీ జడ్పీటీసీ తిర్మల్ గౌడ్, మాజీ సర్పంచ్ ఐరేని నర్సయ్య, అబ్రబోయిన స్వామి, నిమ్మ శంకర్ మాజీ ఎంపీటీసీ, పట్టణ అధ్యక్షులు సీతారాం మధు పాల్గొన్నారు. ఆహ్వానించినవారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు గ్యార చంద్రం,బీబీ పేట్ మండల అధ్యక్షులు పరకాల రవి, బీబీపేట్ మండల ఉపాధ్యక్షులు రొడ్డ రాజు, పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో రికార్డు అసిస్టెంట్ మృతి

**మెదక్ జిల్లా చేగుంట మండలం జులై 15. తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా చేగుంట మండల ఇబ్రహీంపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం జరిగింది ఇబ్రహీంపూర్. గ్రామానికి చెందిన మరిపల్లి శ్రీనివాస్. 35. తూప్రాన్ ఆర్డీవో ఆఫీసులో రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు మంగళవారం ఉదయం తన వ్యవసాయం పొలం వద్ద వరి నాట్లు వేస్తున్న సందర్భంగా బోరు మోటర్ నడవకపోవడంతో మరమ్మత్తు చేస్తుండగా కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే.



మృతి చెందినాడు మృతుడు శ్రీనివాస్ కు భార్య రమ్య కొడుకులు భరత్ దీక్షిత్ ఉన్నారు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# వేగవంతంగా వనమహోత్సవ లక్ష్యాన్ని సాధించాలి

## అదనపు కలెక్టర్ నారాయణ అమిత్





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 15:**నిర్దేశించిన సమయంలో గా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఎంపీడీవోలకు సూచించారు.ప్రతి వారం నిర్వహించే వారాంతపు సమీక్షలో భాగంగా మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో సోక్ పిట్ల నిర్మాణం పాఠశాలలు ,అంగన్వాడి కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ల పెంపకం, వనమహోత్సవం కింద గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం, నర్సరీలను చేపట్టడం, స్వచ్ఛభారత్ కింద పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ ,ఇందిరమ్మ ఇండ్లల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వర్మి కంపోస్ట్ తయారీ, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సమీక్ష సమావేశానికి గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,డిపిఓ వెంకయ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఈ ఈ ,ఇతర అధికారులు , తదితరులు హాజరయ్యారు.

# టీఎన్జీవో ఎస్ అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా బోనాల ఉత్సవాలు





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 15 :**ప్రతి ఆషాడమాసంలో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ నవదుర్గ ఆలయంలో మంగళవారం టీఎన్జీవోఎస్ అధ్యక్షుడు సుమన్ ఇతర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,సిపి సాయి చైతన్య, నుడా ఛైర్మెన్ కేశ వేణు,లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సవాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వారు అన్నారు. టీఎన్జీవో ఎస్ వారు ప్రతి సంవత్సరం నవదుర్గ మాత ఆలయంలో బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని అమ్మవారి దయ వివిధ శాఖలు పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, అవరోధాలు లేకుండా ఎలాంటి మహమ్మారిలు రాకుండా కోరారు.అలాగే ఇంత పెద్ద ఎత్తున టీఎన్జీవో అధ్యక్షుడు సుమన్ కులమతాలకు తేడా లేకుండా అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు చేయడంతో పాటు మహా అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు

# రాయికల్ ప్రెస్ క్లబ్ (రి) అధ్యక్షునికి సన్మానం

**రాయికల్ జూలై 15(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 9తేదీన జరిగిన టియుడబ్లూజె(ఐజెయు) జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో రాయికల్ ప్రెస్ క్లబ్(రి) అధ్యక్షుడు నాగిరెడ్డి రఘుపతిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మంగళవారం మెట్ పల్లి పట్టణంలోని లిమ్రాగార్డెన్ లో స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టియుడబ్లూజె(ఐజెయు)అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి సంపూర్ణచారి,ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ,మహమ్మద్ హైదర్ అలీ, అల్లె రాము కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు హరీష్, సాజిత్ పాషా, కవి రాజేష్,పవిత్ర,నరేష్, మనోజ్, శ్రీకాంత్, వేణుగోపాల్, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు..?

# 108 సూర్యనమస్కారాలు108 రోజులు






**మందమర్రి టౌన్ జులై 15 (తెలంగాణ పత్రిక) :**మందమర్రి పట్టణంలో సింగరేణి సహాకారంతో యోగా శిక్షణనిస్తున్న యోగా గురువులు ముల్కల్ల శంకరన్న నైపుణ్యమైన శిక్షణలో యోగా నేర్చుకొని యోగా పై అవగాహన పెంచడానికి దృఢమైన సంకల్పంతో గత ఉగాది రోజు నుండి నేటివరకు 108 రోజులు ప్రతి రోజు 108 సూర్య నమస్కారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మందమర్రి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, శ్రీ హరిహర దేవస్థాన మిత్రబృందం, గ్రౌండ్ ఇంఛార్జి తిరుపతి సన్మానించుకోవడం జరిగింది.

## ఘనంగా ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే ఉత్సవాలు

■ ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శోభారాణి




వీణవంక ప్రతినిధి,జులై 15( తెలంగాణ పత్రిక) :వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామ పరిధిలో గల మోడల్ స్కూల్లో మంగళవారం ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, మై భారత్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శోభారాణి హాజరై, విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలని , చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆదర్శ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డిని అభినందిస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ యువతను మంచి మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయ బృందం, ఆదర్శ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కేపీపై దాడి దారుణం

■ నిజం రాస్తేనే టార్గెట్ చేస్తారా

■ దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల డిమాండ్



షాద్‌నగర్, జూలై 15 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):ప్రజలకు నిజాన్ని తెలిపే జర్నలిస్టుపై దాడి ఇది పత్రికా స్వేచ్ఛపై పడ్డ మచ్చ అని షాద్‌నగర్ జర్నలిస్టులు మండిపడ్డారు. సీనియర్ జర్నలిస్టు కేపీ వాహనంపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు.”నిజం చెప్పినందుకు దాడి చేస్తే ఎవరూ నోరు తీసే పరిస్థితి ఉండదు. ఇది పత్రికా రంగానికి అవమానం” అంటూ మండిపడ్డారు.ఈ ఘటనపై షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టులు లటుపల్లి మోహన్ రెడ్డి, టంగుటూరి సంజయ్ కుమార్, కస్తూరి రంగనాథ్, మారం చంద్రశేఖర్, సాయినాథ్ రెడ్డి, భైరమోని మహేష్, అరుణ్ కుమార్, దర్శనం శంకర్, సురేందర్, ప్రవీణ్ యాదవ్ తదితరులు కేపీని పరామర్శించి సంఘీభావం తెలిపారు.“కేపీ మాత్రమే కాదు నిజం రాసే ప్రతీ జర్నలిస్టుపై ఇదొక హెచ్చరికలా మారింది. అందుకే దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి” అని స్పష్టం చేశారు.దాడిలో పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 15:తేదీ 16-7-2025 నాడు డిచ్పల్లి వద్ద గల తెలంగాణ యూనివర్సిటీ నందు ద్వితీయ స్నాతకొత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది . మరియు పర్యటన నేపథ్యంలో సంబంధిత తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లను కూడా పర్యవేక్షించడం జరిగింది . అనంతరం డిచిపల్లి 7వ బెటాలియన్ లో గెస్ట్ హౌస్ లోని బందొబస్ట్ ఏర్పాట్లను క్షుణ్ణముగా చూసారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ శ్రీ యాదగిరి మరియు వారి సిబ్బంది , 7వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ పి. సత్యనారాయణ , అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ కె.పి. సత్యనారాయణ, డిచ్పల్లి వినోద్ మరియు ఎస్సై షరీఫ్ తదితరులు పాల్గొనడం జరిగింది.ద

## తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి సమీర్ డిమాండ్



కోటగిరి తెలంగాణ పత్రిక జులై 15 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనిచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న( చింతపండు నవీన్ కుమార్) పై చర్యలు తీసుకోవాలని కోటగిరి మండల టిఆర్ఎస్ యువ నాయకుడు సమీర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బతుకమ్మగా పేరు పొందిన ఎమ్మెల్సీ కవితపై గౌరవాన్ని గుర్తించలేక మహిళల ఎమ్మెల్సీ కవితపై అనుచిత వాక్యాలు చేయడంపై మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం కోసం మహిళలకు ఏకతాటిపై తెచ్చిన కల్వకుంట్ల కవిత పై అనిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కవితపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అగ్రహం వ్యక్తం చేశారు తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ఎమ్మెల్సీ పదవ నుండి బర్త్ రాఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పోచమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

■ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూలై 15: ఆత్మకూర్ మునిసిపాలిటీ పరిధిలోని పోచమ్మ పండగను పురస్కరించుకొని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు కలసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పట్టణంలో అమ్మవారు ప్రతి కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని ఆ అమ్మవారిని వేడుకున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారని వారన్నారు

## వర్షాల కోసం హనుమంతుడికి జలాభిషేకం



నంగునూరు, జులై 15 (తెలంగాణ పత్రిక) :వర్షాలు సమృద్ధిగా పడాలని సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామ యువకులు హనుమాన్ ఆలయంలో హనుమంతుడి విగ్రహానికి మంగళవారం జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీమంతుల లక్ష్మయ్య వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త భగత్, అచ్చిన హరి కిషన్, బట్ట కరుణాకర్, బొల్లు పర్శరాములు, కొలుపుల రమేశ్, బర్మ రాజు, గంగరబోయిన రాకేశ్, జాప హరికృష్ణ, బర్మ శేఖర్, శ్రీమంతుల రాజలింగం పాల్గొన్నారు.

## సఖి సెంటర్ సేవలపై, రక్షణ చట్టాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం




నల్లబెల్లి జులై 15 తెలంగాణపత్రిక :నల్లబెల్లి మండలంలోని శనిగరం రాంపూర్ గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా సఖి సెంటర్ కేస్ వర్కర్ స్వప్న , వుమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడడం జరిగింది. సఖి సెంటర్ మహిళా,శిశు ,దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ , సర్వోదయ సంస్థ అద్వార్యం లో సఖి కేంద్రం పనిచేస్తుంధని చెప్పడం జరిగింది. సఖి సెంటర్ ద్వారా మహిళలకు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది అలాగే ప్రస్తుత సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు చట్టాల గురించి ముఖ్యంగా గృహహింస చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ 100,181,1098,14567 వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి సి పద్మ, వివో ఏ ఉమా, పద్మలీల మరియు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాల పేరిట రైతులకు ఎగనామం..రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ

■ రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

■ వీణవంక యువ రైతు నాయకుడు నీల పున్నం చందర్ డిమాండ్



వీణవంక ప్రతినిధి,జులై 15 ( తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ జరిగిందో నిరూపించాలని,వీణవంక మండల కేంద్రానికి చెందిన రైతు నాయకుడు నీల పున్నం చందర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలం నుంచి ఇప్పటివరకు రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ, ఇప్పటికి వరకు కూడా రుణమాఫీ కాక లబోదిబో అంటున్న రైతులు, ఎవరికి రుణమాఫీ చేశారో, మేము రైతులం కాదా...మాకెందుకు స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, ఇప్పటివరకు మా గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులు ఎవరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని, రుణమాఫీ అవుతుందని ఆశతో వడ్డీ రూపాయిలను రైతులు అప్పులు తెచ్చి బ్యాంకులకు చెల్లించడం జరిగిందని, ప్రభుత్వం త్వరతగతిన, రెండు లక్షల లోపు రుణమాఫీని మొదలుపెట్టాలని, లేదంటే రైతులందరూ కలిసి గ్రామ గ్రామాన, నిరాహార దీక్షలు చేపడతామని, అవసరమైతే రైతు సంక్షేమానికి కట్టుబడి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని వారు పేర్కొన్నారు. రైతు కండ్లల్లో నీళ్లు చూసిన ఏ ప్రభుత్వం బాగుపడలేదని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో రైతుల సత్తా ప్రభుత్వానికి చూపెడతామని, తెలంగాణ ప్రభుత్వాన్ని యువ రైతు హెచ్చరించారు.

## విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలలో బీసీల వాటా బీసీలకు కేటాయించాలి




నల్లబెల్లి జులై 15 తెలంగాణపత్రిక :బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే ఆమోదిస్తూ, దేశవ్యాప్త కులజన గణన 2025 చేపట్టాలని కోరుతూ ప్రధానమంత్రికి మెమోరాండం. తెలంగాణ ప్రభుత్వ అసెంబ్లీ స్థానిక సంస్థలలో, విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని ఏకగ్రీవంగా చేసి గవర్నర్ చేత ఆమోదింపబడి కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని 9 వ షెడ్యూల్ లో చేర్చి తక్షణమే ఆమోదించాలని, అంతేకాకుండా 2025 లోనే దేశవ్యాప్త కుల జనగణన చేపట్టాలనీ ఆ సర్వే ఆధారంగా బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో బీసీల వాటా బీసీలకు ఇవ్వాలనీ కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లబెల్లి మండల తహశీల్దార్ ద్వారా ప్రధాన మంత్రికి బీసీ హక్కుల సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం పంపించడం జరిగింది.50శాతం రిజర్వేషన్లు మించరాదనీ సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదల పేరుతో 103 వ రాజ్యాంగ సవరణ చేసి తెచ్చిన ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల మాదిరిగానే బీసీలకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీలకు కేంద్ర కేబినెట్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి 20 లక్షల కోట్ల బడ్జెట్ను కేటాయించాలని ప్రధానమంత్రి ఆవాజ్ యోజన క్రింద బీసీలకు దళితులకు పక్క ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే విధానాలను వెంటనే నిలిపివేయాలని కార్మిక ఉద్యోగ వ్యతిరేక లేబర్ కోర్టులను ఉపసంహరించుకోవాలని వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని రైతాంగానికి మద్దతు ధర ఇవ్వడానికి పార్లమెంట్లో చట్టం తేవాలని ప్రభుత్వ ప్రైవేటు రంగంలో బీసీలకు వారి దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ప్రధానమంత్రి మోడీకీ మెమోరాండం పంపారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ లు సామాల దేవేందర్,వైనాల మధు,ఎండీ సద్దాం, కడియాల క్రాంతి,బొద్దుల నర్సయ్య,బత్తిని మల్లయ్య,తంగెళ్ళ వేణు తాడెం చంద్రమోహన్,కందుగుల సందీప్,కొత్తగట్టు గణేష్ వైనాల జంపయ్య తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించండి

■ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్




తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 15: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) మహాసభలు పెబ్బేరు లో 2 వ రోజు సందర్భంగా, సిఐటియు జెండా ఆవిష్కరణ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. మహమూద్ ఆవిష్కరించారు, అనంతరం కార్మికులు అమరవీరులకు నివాళులర్పిస్తూ రెండో రోజు మహాసభలకు అధ్యక్ష వర్గం సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహిమద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు సునీతలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించడం జరిగింది, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మూడు సంవత్సరాల కు సంబంధించిన కార్యదర్శి నివేదికను మహాసభలలో ప్రవేశపెట్టడం జరిగింది, పాల్గొన్న ప్రతినిధులు అందరు కార్యదర్శి నివేదిక పై చర్చించి ఆమోదించారు, ప్రారంభ ఉపన్యాసం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, మాట్లాడుతూ ఏబీడీ కంపెనీ కార్మికుల పైన యజమాన్యం అరాచకాలని ఆపాలని ఏబీడీ అమాలి కార్మికుల సంఘం రిజిస్ట్రేషన్ పేరు మార్పిడిని వెంటనే డిసిఎల్ మార్పిడి చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ అధికారులని డిమాండ్ చేశారు. ఏ విడి కంపెనీలో పనిచేస్తున్న మహిళ కార్మికుల పట్ల యజమాన్యం వివరిస్తున్న తీరుని ఆయన తీవ్రంగా ఖండించారు వెంటనే వారి హక్కులని కాపాడే విధంగా లేబర్ అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం, స్థిర-కాల ఉపాధిని తీసుకురావడం ఆమోదయోగ్యం కాదు. అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలి. ఎన్.పి.ఎస్-యు.పి.ఎస్ ని రద్దు చేసి పాత చట్టబద్ధమైన పెన్షన్ను పునరుద్ధరించాలి, పిఎఫ్, బోనస్పై ఉన్న అన్ని పరిమితులను తొలగించాలి, గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి, దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ను నమోదు చేసుకోవాలి. సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ.ఎల్.ఒ కన్వెన్షన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి. ఆహార పదార్థాలు, మందులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలి, వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలి, ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి, ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి. జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపివేయాలి. ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి. బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం, ముఖ్యంగా రైతులు, గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి. ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫార్సు ప్రకారం (సి2 ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. విత్తనాలు, ఎరువులు, విద్యుత్తుపై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి. పంటల బీమాను ప్రవేశపెట్టాలి. రుణ బాధ్యతను రద్దు చేయాలి. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాటం నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలి. విద్యుత్ సవరణ చట్టం-2022ని రద్దు చేయాలి. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. సంవత్సరానికి 200 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి. రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి. అందరికీ ఉచిత విద్యను అందించాలి. ఆరోగ్య సంరక్షణ, తాగు నీరు, పారిశుధ్యం, గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి. 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి. అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్.ఆర్.ఎ) కఠినంగా అమలు చేయాలి. జీవ వైవిధ్య చట్టం 2023 - అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలి. అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణలన్నిటినీ తొలగించాలి. తద్వారా అటవీ భూమిని రక్షించాలి. భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్లను ఇ.ఎస్.ఐ పరిధిలోకి తీసుకురావాలి. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య బీమా, ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలి. ఇంటి పనివారికి ఐ.ఎల్.ఒ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించేలా చట్టం రూపొందించాలి అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద సిఐటియు కార్మిక సంఘం నిత్యం కార్మికుల అండగా ఉంటుందని కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు, ఈజిల్లా ఉద్యమాలకు నిదర్శనమని రాష్ట్ర కమిటీ పిలుపులు అమలు చేస్తున్నారు అని అన్నారు, ప్రజా సంఘాల నాయకులు సార్థక సందేహం చేశారు. ఆవాజు సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉండి జబ్బార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి, యుటిఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షులు రవిప్రసాద్ గౌడ్ పాల్గొని సార్థక సందేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి శారద, జిల్లా సహాయకార్యదర్శి రమేష్, సూర్యవంశం రాము, బుచ్చమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు బాలయ్య, సైన్స్ రంగం నరేందర్, లాయర్ల సంఘం జిల్లా నాయకులు ఆంజనేయులు, జిల్లాలోని కార్మిక ప్రతినిధులు పాల్గొని మహాసభలను విజయవంతం చేశారు.

## భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

■ చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్.

■ అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ





ఏటూరునాగారం(ములుగు) జులై15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్కుమార్తెలిపారు.మంగళవారం సిసిఏల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశంప్రజలకుకల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని స్థానిక ఎమ్మెల్యే

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రోడ్డు వేస్తామని ప్రగల్బాలు
- బీఆర్ఎస్ నాశనం చేసింది కాంగ్రెస్ మోసం చేస్తుందని ప్రజలు అర్థం చేసుకోవాలి
- బీ ఎస్ పీ కి అధికారం ఇవ్వటం ద్వారానే ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించబడతాయి
- బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్



**చర్ల జులై 15(తెలంగాణ పత్రిక) :**చర్ల మండలంలోని మొగల్లపల్లి గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న పలు రకాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి ఆ గ్రామ ప్రజలు తీసుకువచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ మొగలపల్లిలోని గ్రామ ప్రజలు గ్రామంలో నెలకొన్న సమస్యలతో సతమతమవుతున్నారని తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రోడ్డు వేస్తామని ప్రగల్బాలు పలికి మంచిగా ఉన్న రోడ్డుని తవ్వి నాశనం చేశారని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వం వారి ప్రభుత్వం ఏర్పాటు అయితే ఈ రోడ్డుని త్వరితగతిన నిర్మిస్తామని, ఇప్పుడు ప్రభుత్వం కాంగ్రెస్ అయినప్పటికీ, ఎమ్మెల్యే కాంగ్రెస్ కి సంబంధించిన వారైనప్పటికి కూడా ఈ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వ చేతగాని తనమనడానికి ఇదే నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ గవర్నమెంట్ లో ఉన్న రోడ్లను నాశనం చేసే పని చేసిందని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయిందని విమర్శించారు. దండుపేట నుంచి సీ కత్తిగూడెం వరకు రోడ్డు నిర్మించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, నిరంతరం వాహనాల ప్రయాణాలకు అసౌకర్యంగా ఉందని, వర్షాకాలం మరింత సమస్యగా మారుతుందని అన్నారు. చర్ల మండల ప్రాంతానికి కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని దాని కారణంగా అందుకోసం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుగారు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలవడం కోసం కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు చెబుతున్న కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన కొనసాగడానికి బహుజన్ సమాజ్ పార్టీకి అధికారం ఇవ్వాలని తద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, మండల కార్యదర్శి సామల ప్రవీణ్, చర్ల మండలం కోశాధికారి చెన్నం మోహన్, చర్ల మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, మండలం బీవీఎఫ్ కన్వీనర్ ములకాల సందీప్, లింగాపురం సెక్టార్ ప్రధాన కార్యదర్శి పంబి కుమారి, ఉప్పరగూడెం సెక్టార్ ప్రధాన కార్యదర్శి ఎస్ కే జహీరుద్దీన్ భాష, లింగాపురం సెక్టార్ కార్యదర్శి ఈశ్వరి, విజయలక్ష్మి, గ్రామస్తులు సుశీల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- దుగ్గొండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు.
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



**నర్సంపేట జులై 15 తెలంగాణపత్రిక :**దుగ్గొండి మండలంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుంది.అందులో భాగంగా దుగ్గొండి మండలం గుడ్డేలుగులపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు చెందిన 9 కుటుంబాలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి దొంతి మాధవ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై హనుమకొండలోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన నడుస్తుందన్నారు.తనను నమ్మి వచ్చిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,ప్రజా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నర్సంపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందే వరకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో చేరిన వారు ఏడ్డే బాపూరావు పేరం రాజు వేల్పుల అశోక్ వేల్పుల నాగరాజు వేల్పుల సిద్దు తౌట్ రెడ్డి రాజిరెడ్డి కొమాండ్ల రాజేందర్ నల్ల సంజీవ మంద కుమారస్వామి గారాలు చేరినారు ఈ కార్యక్రమానికి హాజరైన మండల నాయకులు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి మండల కోశాధికారి జంగిలి రవి గుడ్డేలుగులపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి నగేష్ తొర్రూరు నర్సయ్య జంగిలి రాజు జంగిలి రమేష్ తొర్రూర్ రవి తొర్రుర్ రామన్న గుండెకారి సునీల్ పొగాకు మోహన్ పిఏసిఎస్ దుగ్గొండి మాజీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు

# పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్య

- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లో వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 15 :-** పురుగుల మందు తాగి యువకుడు వ్యక్తిఇచ్చోడ మండలకేంద్రానికి చెందిన జాదవ్ దేవిదాస్ (50) అనేవ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య ( సూసైడ్ ) చేసుకున్న ఘటన మంగళవారం రోజునా మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన వ్యక్తి జాదవ్ దేవిదాస్ సోమవారం 14వ తారీఖున రోజున మధ్యాహ్నం12,:45 గంటల నిమిషాలకు ,కిరణా దుకాణం కు వెళ్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళినాడు. మధ్యాహ్నం 1:30 అయిన దేవిదాస్ ఇంటికి రాకపోయేసరికి భార్య వనిత కనబడుటలేదని పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనది ,ఈరోజు అనగా తేదీ:15 మంగళవారం రోజున (టి టి డబ్ల్యూ ఆర్ జె సి )ప్రహరీ గోడ ప్రక్కన ఎవరో గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి ఉన్నారని సమాచారం రాగా వెళ్లి చూడగా ,జాదవ్ దేవిదాస్ పురుగుల మందు తాగి చనిపోయి ఉన్నాడు చనిపోవడానికి గల కారణాలు తెలుసుకోగా ఆరోగ్య పరిస్థితి బాగాలేక చనిపోయినట్టు తెలిసింది భార్య జాదవ్ వనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఇచ్చోడ ఎస్సై తెలిపారు ఇంటి సమీపంలో చెరువు గట్టుపై పురుగుల మందు తాగి పడి పోయాడు. గమనించిన కుటుంబికులు వెంటనే అతడిని ప్రాథమిక దవఖానాకు తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం 108లో జిల్లా కేంద్రం లోని రిమ్స్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని వెల్లడించారు.మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెందడంతో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తండ్రి ప్రేమ్ సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# కామారెడ్డి లో ఇందిర మహిళా శక్తి సంబరాలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క



**కామారెడ్డి ,జులై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి పట్టణంలోని వెలమ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం జరుపుకున్న సంబరాల్లో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. సంబరాల్లో భాగంగా అక్షర లక్ష్మి కార్యక్రమం ద్వారా సంఘాల్లో సభ్యులుగా ఉన్న ప్రతి మహిళకూ కనీస విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.అదనంగా, మహిళా సంఘాల్లో భాగముకాని కొత్త మహిళలను చేర్చి, కొత్త సంఘాలను ఏర్పాటుచేయాలి.ప్రతి సంఘ సభ్యురాలికి జీవిత భీమా తప్పనిసరిగా ఉండాలని సూచించడంతో పాటు, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే మహిళలకు రూ1లక్షల రుణ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ. మహిళలను కోటీశ్వరులని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం.ప్రభుత్వం నుండి మహిళలకు మహిళా సమైక్య ద్వారా పెట్రోల్ బంకులు ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వడం జరుగుతుంది.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యతను ఐకేపీ మహిళా సంఘాలకే అప్పగించడం ద్వారా స్వయం ఉపాధికి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.భవిష్యత్తులో ప్రైవేట్ సంస్థలకు అవసరమైన యూనిఫాంలను కుట్టే పనులను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం సంకల్పించిందని అనా న్నరు.కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో స్త్రీ శిశు సంక్షేమానికి 2862 కోట్లుకేటాయించి మహిళలకు పెద్దపీట వేశారు.వారిని కోటీశ్వ రులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రతిపా ాదించిన రేవంత్ సర్కారు. గ్రామీణ మహిళాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం మహిళకు ఒక వరం లాంటిది అన్నారు.

# గిరిజన ప్రజలకు ఆధార్ కార్డులివ్వండి

- గ్రామాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలి
- సామాజిక కార్యకర్త, న్యాయవా ది కర్నె రవి




**పినపాక,, జులై 15(తెలంగాణ పత్రిక) :**అందరికీ ఆధార్ ఓ వరమని, ఆధార్ కార్డ్ తో అన్ని ప్రభుత్వ అందుకోవచ్చని, కానీ మండలంలోని మారుమూ ల గిరిజనులకు మాత్రం అది ఇంకా ఓ శాపంగా మారిందని ,సామాజిక కార్యకర్త, న్యాయ వాది కర్నె రవి అన్నారు.ఆధార్ కార్డులు లేని గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ మంగళవారం ఆయన తహసిల్దార్ అద్దంకి నరేష్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా రవి మాట్లాడుతూ.. మండలం లో మారుమూల ఆదివాసి గ్రామాలైన ఖమ్మం తోగు, బుగ్గ, బుడుగుల, పెద్దిపల్లి, ఇప్ప ల గుంపు గ్రామాలకు చెందిన గుత్తి కోయ ప్రజల పిల్లలకు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు, లేకపోవడంతో చదువుకు, ఇతర ప్రభుత్వ పథకాలకు ఇప్పటి వరకు దూరంగా ఉన్నారని తెలి పారు. ఓవైపు ఆయా గ్రామాల్లో అధికంగా నిరక్షరాస్యులు ఉన్నా రని, దీంతో వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక నేటి వరకు ఆధార్ కార్డులను ప్రజలు పొందలేదన్నారు.ప్రభుత్వ సంక్షే మపథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డు అవసర మని, మొదటిగా జనన ధ్రువీ కరణ పత్రం అవసరమని, ధ్రువీ కరణ పత్రం లేకపోవడం తో వారికీ ఇప్పటివరకు ఆధార్ కా ర్డులు మంజూరు కాలేదన్నా రు.విద్యార్థులను స్కూల్లో వేయాలంటే ఆధార్ తప్పనిసరి, రేషన్ కార్డ్ కావాలంటే ఆధార్ ఉండాలి, అనుకోని ప్రమాదం జరిగితే ఆరోగ్యశ్రీ కింద చికిత్సకి కూడా ఆధారే కీలకం. కానీ ఆధా ర్ గురించి, పథకాల గురించి సరైన అవగాహన లేక గిరిజ నులు వీటన్నిటికీ దూరమై పోయారని,పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రా లలో బర్త్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా, కుటుంబ వివరాలను నమోదు చేసుకొని
మండల స్థాయి అధికారులు సమన్వయంతో వందశాతం గిరిజనులకు ఆధార్ కార్డులను అందించేందుకు చర్యలు తీసు కోవాలని కోరారు.

# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం



**తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూలై 15 :** తల్లాడ మండలంలోని తెలగారం గ్రామ ము లోనీ దేవరపల్లి భాస్కర్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్,ఉద్యాన అధికారి నగేష్, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ గార్లు పాల్గొన్నారు.జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని,చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు %ాజ డూ% లకు 100 శాతం, లకు మరియు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం,ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

# వర్షం కోసం గ్రామ దేవతలకు జలాభిషేకం



**నంగునూరు, జులై 15 (తెలంగాణ పత్రిక):**రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పొలంలో వేసిన గింజలు వర్షం లేక గింజలు మొలకెత్తలేని పరిస్థితి నెలకొంది. ఈ స్థితిలో వర్షం కోసం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో మహిళలు గ్రామ దేవతలకు జల అభిషేకం నిర్వహించారు. విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు జలకళ సంతరించుకోవాలని కోరుతూ మహిళలు జలాభిషేకం నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని మహిళలు నీళ్ల బిందెలతో ఆలయాలకు చేరుకుని విగ్రహాలకు జలాభిషేకాలు చేశారు. పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**జన్నారం జూలై 15 ( తెలంగాణ పత్రిక ) :**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బీసీ ప్రజా ఫ్రంట్ ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు జన్నారం మండలానికి చెందిన బీసీ నాయకులు తరలి వెళ్లారు. బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కావాలని తాము చాలా కాలంగా కోరుతున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు విజయ్ ధర్మ, కూడల శ్రీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా చెర వీడిన కోహెడ పిట్టల చెరువు



**అబ్దుల్లాపూర్ మెట్ మండలం జులై 15 ( తెలంగాణ పత్రిక): -**కోట్ల విలువ చేసే ఎఫ్‌టీఎల్ భూమి ఎట్టకేలకు కబ్జా కోరల్లో నుంచి బయటపడింది.అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడ రెవెన్యూ పరిధిలోని 141 పిట్టల చెరువు ఎఫ్ టి ఎల్ ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన కాంపౌండ్ వాల్స్ ను అధికారులు మంగళవారం కూల్చివేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ కబ్జాకు పాల్పడ్డ వారిపై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వంశీ,ఆర్ ఐ ఇంద్రాణి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పెదవీడులో ఉచిత పశువైద్యశిభిరం

**మఠంపల్లి, జూలై 15(తెలంగాణ పత్రిక) :**హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో బుధవారం మెగా పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీం తెలిపారు.ఈ శిభిరంలో పశు వులకు,గొర్లకు,మేకలకు సంబంధించిన సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించుటకు తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ శాఖ కి సంబంధించిన పశు వైద్యులు విచ్చేయుచున్నారని కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పెదవీడు గ్రామ ప్రజలకు పరిసర ప్రాంత రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి



**గుండాల, తెలంగాణ పత్రిక:** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్పు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని స్కాలర్షిప్ తో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు పాఠశాల సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, ఉపాధ్యక్షులు వేముల నాగరాజులు అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలను విడుదల చేయకుండ నిర్లక్ష్యం చేస్తుందని పాఠశాల అభివృద్ధి పై ప్రభుత్వం శ్రద్ధ చూపాలని, క్రీడా స్థలాన్ని కేటాయించాలని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు దారా సతీష్ బాబు, కళ్యాణ్, మమత, శిరీష పూజ, రాము తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు



**తెలంగాణ పత్రిక జులై 15 ( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఎర్రుపాలెం మండలం సకినవీడు గ్రామంలో ఊటుకూరి రత్నాకర్, రమ్య ల వివాహ రిసెప్షన్ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేసి నూతన వస్త్రాలను కానుకగా అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా మరియు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

## వెంకటేష్ అంతిమ యాత్రలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



మంచాల జూలై 15 (తెలంగాణ పత్రిక):- మంచాల మండల కేంద్రానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ పసుల వెంకటేష్ ముదిరాజ్ సోమవారం సాయంత్రం గుండెపోటుతో మరణించగా మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మంగళవారం మంచాల గ్రామానికి విచ్చేసి వెంకటేష్ అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక మంచి క్రికెటర్ ను కోల్పోవడం చాలా బాధాకర విషయం అన్నారు.తనకు అత్యంత సన్నిహితంగా ఆత్మీయుడుగా ఉండేవారు అన్నారు.కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం తీరనిలోటు అన్నారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మంచాల ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డి,నాయకులు మహేష్ గౌడ్,ప్రదీప్ రెడ్డి,శివ గౌడ్,మధు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్రికెట్ క్రీడాకారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు సోలార్ సీసీ కెమెరా ను అందజేసిన ఫెర్టిలైజర్ షాపు యజమానులు



వీణవంక ప్రతినిధి, జూలై 15( తెలంగాణ పత్రిక) :వీణవంక మండల కేంద్రానికి చెందిన ఫెర్టిలైజర్ షాప్ యజమానులు, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కోరిక మేరకు, మంగళవారం సాయంత్రం సోలార్ సిసి కెమెరాను అందజేశారు. అనంతరం ఫెర్టిలైజర్ యజమానులు మాట్లాడుతూ.. ప్రజల రక్షణలో భాగంగా సిసి కెమెరాలు ఏర్పాటు, చాలా అభినందనీయమని, సోలార్ సిసి కెమెరా అందించడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ.. ప్రజా రక్షణలో పోలీసులతోపాటుగా, మండల ప్రజల సహకారాలు ఎల్లప్పుడు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఫర్టిలైజర్ యజమానులు మల్లారెడ్డి, సురేష్, వీరారెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన బీసీ హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 15 :స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు వెనుకబడిన తరగతుల కులాలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి తీర్మానించడంపై నిజామాబాద్ జిల్లా బీసీ హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాయా వార్ రాజేశ్వర్ అధ్యక్షతన బీసీ సంఘ భవనంలో కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ కార్యవర్గం తీర్మానం చేశారు.బీసీ సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్సు జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నాదూకు ధన్యవాదాలు తెలిపారు.సమావేశంలో ఉపాధ్యక్షులు అశోక్, సత్యనారాయణ.ప్రధాన కార్యదర్శి డి.రమేష్, సంయుక్త కార్యదర్శి మహేందర్ గౌడ్,కోశాధికారి పురుషోత్తం,దాస్ కార్య నిర్వాహక కార్యదర్శి కే. సుదర్శన్,కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది సహజం జిల్లా ఎస్పీ



సంగారెడ్డి జూలై 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష పంకాజ్ తెలిపారు. ఉద్యోగ విరమణ చేసిన ఎస్ఐలు మల్లయ్య, షేక్ షాబుద్దీన్ లను ఎస్పీ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ వీరిద్దరూ పోలీస్ శాఖలో విశేష సేవలు అందించినట్లు తెలిపారు. చిన్న ఉద్యోగమైన పెద్ద ఉద్యోగమైన, ఈ ఉద్యోగం లోని పదవి విరమణ అనేది ఉంటుంది కాబట్టి ప్రతి ఉద్యోగి ఎన్ని సంవత్సరాలు పనిచేసిన అనేది ముఖ్యం కాకుండా, పదవి విరమణ పొందడం ముఖ్యమని ఆయన తెలిపారు. ఎన్నో ఉడతడుకులను అధిగమించి ఉద్యోగ రీతిలో మల్లయ్య షేక్ షాబుద్దీన్ లను ఉద్యోగ విరమణ సన్మానించారు. ఇన్ని సంవత్సరాలు పోలీస్ శాఖలో ఉద్యోగం చేసిన వారికి విరమణ అనేది తప్పకుండా ఉంటుంది ఏ శాఖలో పనిచేసిన సేవలు అందించినట్లు వారి యొక్క మంచి అలవాట్లను అలవర్చుకొని ప్రతి వారికి సేవలో మునిగినటువంటి ఉద్యోగులకు మంచి పేరు వస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసే ఉద్యోగ విరమణ తర్వాత హాయిగా ఉండాలని భార్య పిల్లలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, ఏవో కళ్యాణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వేములకొండ గ్రామం నాయకులు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 15 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు నాయకులు ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో ఆయన నివాసంలో కలుసుకున్నారు, గ్రామ అభివృద్ధి గురించి కావలసిన మౌలిక వసతుల గురించి మాట్లాడినారు, వేములకొండ గ్రామం ఊరు మేజర్ గ్రామపంచాయతీ కావడం వలన ఇంకా కొన్ని ఇందిరమ్మ ఇండ్లు కావాలని ఎమ్మెల్యేని కోరినారు, ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని ఎమ్మెల్యేకు వివరించినారు, ఎమ్మెల్యే స్పందించి అవకాశము కల్పిస్తానని అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు వచ్చే అవకాశం కచ్చితంగా ఉంటుందని, గ్రామ పెద్దలకు వివరించి చెప్పినారు, ఈ కార్యక్రమంలో మాజీ గుట్ట చైర్మన్ కేసిరెడ్డి దయాకర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వెర్పుల వెంకటేశం ఉపాధ్యక్షులు కాడిగళ్ళ రవి ఆకుల మల్లేశం మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్తయ్య తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గాజుల యాదగిరి,గ్రామ పెద్దలు భద్ర బోయిన నరసింహ జోగు వెంకటయ్య ఇంజమూరి శివయ్య యాట నరసింహ అంజయ్య కాడిగల రామ నర్సు సాదుల వీరయ్య బోడ సుజాత నల్ల గంగమ్మ ఇంజమూరి లక్ష్మమ్మ నరసమ్మ.. పాల్గొన్నారు.ద

## నూతన ఎంపీడీవో జలంధర్ ను సన్మానించిన, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు కురుమ



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 15 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నూతన మండల అభివృద్ధి అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి జలంధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త ఈతాపరాములు కురుమ.

## మిస్సింగ్ మిస్టరీ నవీన్ ఎక్కడ కుటుంబం రోదన



తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ఢిల్లీ :మిస్సింగ్ మిస్టరీ నవీన్ ఎక్కడ కుటుంబం రోదనుంబ సభ్యులకు పంపారు. అప్పటి నుండి ఆయన ఆచూకీ లభ్యం కాలేదు. నవీన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సొంత అన్న కష్టపడి వ్యవసాయం పనులు చేస్తూ నవీన్‌ను చదివించారు. ఢిల్లీలో విధులు నిర్వహిస్తున్న నవీన్, గత కొంతకాలంగా తన ఉద్యోగం పట్ల అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఉన్నతా ధికారుల ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నానని కూడా ఆయన తన భార్యకు వివరించినట్లు తెలుస్తోంది.

నవీన్ తన భార్యతో కోళ్ళ ఫారం పెట్టుకుందామని పదే పదే చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇలాంటి పరిస్థితుల్లో ఆయన అదృశ్యం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ క్లిష్ట సమయంలో స్థానిక శాసనసభ్యుని నుండి ఎటువంటి స్పందన లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజా ప్రతినిధులు ప్రజలకు కష్టమొస్తే అండగా నిలవాలి. కానీ, ఇలాంటి విషయాలలో మౌనంగా ఉండటం విడ్డూరం. ఇది కేవలం నైతిక సమస్య మాత్రమే కాకుండా, ప్రజాప్రతినిధుల బాధ్యతలకు సంబంధించిన అంశం. ప్రజల సమస్యల పట్ల స్పందించకపోవడం రాజ్యాంగపరమైన విధి నిర్వహణలో లోపంగా పరిగణిం చక పోయినా, అది ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. పోలీసులు, కు టుంబ సభ్యులు నవీన్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో కుళ్ళిన గుడ్లు

- కారణం అయిన గుత్తేదారుని పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- డి వై ఎఫ్ ఐ, కె వి పి ఎస్ జిల్లా ప్రజా సంఘాల డిమాండ్



వాంకిడి జూలై 15 (తెలంగాణ పత్రిక ):-భారతదేశంలోని గర్భిణీలకు, బాలింతలకు,మరియు పుట్టినప్పటి నుండి 6 సం లోపు బాల , బాలికలకు మరియు ముఖ్యంగా పేదవారి పిల్లలకు పేద మహిళలకు పౌష్టిక మైన ఆహారం అందడం లేదని వారికి పౌష్టిక ఆహారం అందించాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను ప్రవేశపెట్టింది.కాని మండలంలో కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారం ఇచ్చే బదులు కుళ్ళిన గుడ్లు,నాసి రకమైన సరుకులు పంపిణీ చేస్తున్నారని అంగన్వాడి ఉపాధ్యాయులపై మరియు మండల పిల్లల అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి(సి.డి.పి.ఓ) అధికారి పై తరచూ ఆరోపణలు వస్తున్నాయి .ఇటువంటి సంఘటన వాంకిడి మండలంలో జైత్ పూర్ గ్రామం లో సంభవించింది. గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలోని ఉపాధ్యాయురాలు ఒక బాలికకు కుళ్ళిన గుడ్లు ఇవ్వగా, ఆ బాలిక ఇంటికి వెళ్ళి తండ్రికి ఇచ్చింది. ఆ గుడ్ల నుంచి వాసన రావడం తో గుడ్లను పగల గొట్టి చూడగా గుడ్లన్ని కుళ్ళి పోయి ఉన్నాయి.ఇటువంటి కుళ్ళిన గుడ్ల ను నాసి రకమైన తిను బండారాలను ఇస్తే చిన్నారుల పరిస్థితి ఏమవుతుందని తుందని ఆ బాలిక తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై ప్రజా సంఘాలు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షకులు (డి.పి.ఎస్) మరియు మండలంలో ఉన్న పిల్లల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సి.డి.పి.ఓ) అంగన్వాడి కేంద్రాలలో అధికారుల పర్యవేక్షణ కొరవడింది అని దీన్ని బట్టి స్పష్టంగా అర్థమవుతుందని తీవ్ర విమర్శలు చేశారు. మండలంలో అంగన్వాడి పిల్లలకు సరుకులు పంపిణీ చేసే గుత్తేదారుల ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారని దానికి తోడు జిల్లా మరియు మండల అధికారులు మాముళ్ళ కు అలవాటు పడి ఇష్టం వచ్చినట్లు నాసి రకమైన సరుకులు అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. వెంటనే వాంకిడి మండలంలో అంగన్ వాడి కేంద్రాలకు గుడ్లు మరియు సరుకులు పంపిణీ చేసే గుత్తె దారునిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,ఇకనైనా అంగన్వాడి కేంద్రాలలో మంచి నాణ్యమైన సరుకులను ,గుడ్లను పంపిణీ చేయాలని ,గర్భిణీ లకు, పిల్లలకు మరియు బాలింతలకు మంచి బలమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ప్రజా సంఘాల నాయకులు సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు టికానంద్ కార్యదర్శిగొడిసెల కార్తీక్,కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు త్వరలో పదోన్నతులు

- పీ ఆర్ టీ యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 15 (తెలంగాణ పత్రిక): ఉపాధ్యాయులందరికీ త్వరలోనే ప్రమోషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పీఆర్టియూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షుడు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో సిద్దిపేట అర్బన్ మండల శాఖ అధ్యక్షుడు వంగ వెంకట్ రాం రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు త్వరలో క్లియర్ చేస్తారని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జీ వో నెంబర్ 11,12 సవరించి ఎస్జీటీ ఉపాధ్యాయులకు ప్రాథ మిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు, ఉపాధ్యాయులకు సత్వరమే పీఆర్సీ ప్రకటించి పెండింగ్ డీఏలను కూడా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సభ్యత్వ నమోదులో భాగంగా పొన్నాల, తడకపల్లి, ఎన్సాన్ పల్లి, బక్రి చెప్యాల, వెల్కటూర్, మిట్టపల్లి , రంగధాంపల్లి, సిద్దిపేటలో అన్ని పాఠశాలలను సందర్శించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై.మల్లారెడ్డి , కె.ప్రభు, ఎ.రజనీకర్ రెడ్డి, గాజుల రామచంద్రం, సి. హెచ్.అనిల్ కుమార్, పి.సుజాత, పి.రమాదేవి, పి.జయదేవి, నర్ర మహెందర్ రెడ్డి , ఎ.దశరథం, వెంకటేశ్వర్లు, సయ్యద్ సంధాని , వి. ప్రభాకర్ రెడ్డి , సువర్ణ లత, యు.రాజు, మండల శాఖ బాధ్యులు బి.రవిందర్ రెడ్డి, నవీన్ కుమార్, రజిని, స్వప్న పాల్గొన్నారు

## గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నోడల్, ప్రాజెక్ట్ అధికారులతో ప్రభుత్వ కార్యదర్శి సమీక్షా



జూలై 15 (తెలంగాణ పత్రిక) హైదరాబాద్ :జన్ భాగీధారి ఆది కర్మయోగిపై రాష్ట్ర స్థాయి సమీక్ష నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే ఈ పథకములలో దేశములోని అన్ని రాష్ట్రాలలో దాదాపుగా (700) పైగా గిరిజనులు (26) రాష్ట్రాలు మరియు (4) కేంద్ర పాలిత ప్రాంతాలు 5.5 కోట్ల గిరిజన జనాభా (6,300) పైగా గ్రామాలు 80,000 కోట్ల రూపాయల ఖర్చు చేయడం జరుగుతుంది. అసాధ్యమైన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు రోడ్లు, నీటి సరఫరా, ఆరోగ్యం, టెలికమ్యూనికేషన్, విద్యుత్ మరియు గృహనిర్మాణం వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడం జరుగుతుంది.గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ వారు ఈ యొక్క సమావేశములో రాష్ట్రం లోని ప్రాజెక్టు అధికారులు, ఐటిడిఎ డిప్యూటీ డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్, మరియు డి.టి.డి.ఓ., లు విద్య మరియు వైద్యం మీద సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆశ్రమ పాఠశాలలో గురుకులాలలో మరియు గిరిజన గ్రామాలలో ప్రతి విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రామస్తులను వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థికి మరియు గ్రామస్తులకు ప్రొఫైల్ తయారు చేసి రక్తహీనత సికిల్ సెల్ మరియు ఏ ఇతర అత్యవసర చికిత్స ఉన్న విద్యార్థులను మరియు గ్రామాలలోని ప్రజలను త్వరితగతిన చికిత్స ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ యొక్క ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని కోరడం జరిగినది. అలాగే ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని మరియు ఆశ్రమ గురుకుల పాఠశాలలో మంచినీటి వసతి మరియు మంచి భోజనం కలుషితం కాకుండా చూడాలని మరియు పాఠశాల సక్రమంగా నిర్వహించాలని కోరడం జరిగింది. ఎక్కడైనా ఎలాంటి ఫిర్యాదులు వచ్చినచో శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చెప్పడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ శరత్, ఐ.ఏ.యస్., ప్రభుత్వ కార్యదర్శి మరియు ప్రాజెక్టు అధికారులు భద్రాచలం, ఏటూరునాగారం మరియు ఉట్నూర్ అలాగే గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి కూడా పాల్గొనడం జరిగింది.

## కంటోన్మెంట్ బోర్డులో అభివృద్ధి, అనుమతుల తీర్మానం ఆమోదం

- కంటోన్మెంట్ ను పచ్చటి సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతా: ఎంపీ రాజేందర్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై15 తెలంగాణ పత్రిక : మురికి కూపంగా తయారైన రామన్న కుంట చెరువును ఆహ్లాదకరంగా తయారు చేయబోతున్నట్లు ఈటెలరాజేందర్ తెలియజేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు లో సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు.సమావేశానికి బోర్డు అధ్యక్షుడు, బ్రిగేడియర్ ఎస్.రాకేశ్ నేతృత్వంలో కంటోన్మెంట్ బోర్డు నిర్వహించిన సమావేశానికి బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి విజయ వంశ,ప్రత్యేక ఆహ్వానితులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద తోపాటు బోర్డు చీఫ్ ఇంజనీర్ ఉమా శంకర్,వాటర్ వర్క్స్ సూపరింటిండెంట్ రాజ్ కుమార్,అని హాజరయ్యారు.ఈసమావేశానికి స్థానిక కంటోన్మెంట్ ఎమ్మెల్యే గైరాజరయ్యారు.కంటోన్మెంట్ బోర్డు పరిధిలో చేపట్టే వివిధ అభివృద్ధి పనులు,రామన్న కుంట చెరువు సుందరీకరణ,కాంట్రాక్ట్ల కేటాయింపు,భవన నిర్మాణ అనుమతులు, బోర్డ్ ఎంప్లాయిస్ హెల్త్ ఇన్సూరెన్స్,అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఈఎస్ఐ పైన, కంటోన్మెంట్ 10 పార్కుల్లో ఓపెన్ జిమ్ ఏర్పాట్లు,ఎక్వేప్మెంట్స్ పై,రోడ్స్అభివృద్ధి పై సుధీర్ఘం గా చర్చించి పిదప తదితర అంశాలపై సమావేశంలో చర్చించి తీర్మానాలు ఆమోదిస్తూ,ఈటల రాజేందర్ అధికారులుకు సూచనలు చేశారు.అనంతరం మీడియాతో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాజీవ్ రహదారి, నాగపూర్ హైవే ఫ్లైఓవర్ కింద పోయిన భూములకు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. హుస్సేన్ సాగర్ పక్కన ఉండటం వలన కంటోన్మెంట్లో వర్షం వస్తే ఇళ్లల్లో పది అడుగులు నీరు చేరుతుంది, 303 కోట్లతో కంటోన్మెంట్లో ఎక్కడ నీరు నిలవకుండా సివరేజ్, నాలాలతో బయటికి పంపించే విధంగా ఈ డబ్బులు ఖర్చు పెడుతున్నాం.సీతారామపురం ఏరియాలో అనేక కాలనీలు ఉన్నాయి. ఎప్పుడు వరదలు వచ్చినా మొట్టమొదట ముంపుకు గురయ్యే ప్రాంతం. దానికి కూడా శాశ్వత పరిష్కారం చేయబోతున్నాం. మురికి నీళ్లతో దుర్గంధపు వాసనతో రామన్నకుంట ఉంది. దాన్ని వాకింగ్ ట్రాక్ తో పచ్చని చెట్లతో ప్రజలు సేద్యం తీరే విధంగా దాన్ని తీర్చిదిద్ద బోతున్నాం అన్ని ఈటల రాజేందర్ తెలియజేశారు. ప్రభుత్వం దగ్గర కొనుక్కున్న ఫ్లాట్ లను ఇబ్బంది పెట్టొద్దని వాళ్లకు పర్మిషన్లు ఇవ్వాలని డెసిషన్ తీసుకోవడం జరిగింది.కంటోన్మెంట్ పార్కులు, ఓపెన్ జిమ్ములు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో మంచి ప్రణాళికతో సుందరమైన కంటోన్మెంట్ గా తయారు చేయబోతున్నాం అన్ని ఈటెల రాజేంద్ర అన్నారు..



## దివ్యాంగులకు సహాయ ఉపకరణములన ఉచితముగా పంపిణీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 15:**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ మరియు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-2025 సంవత్సరమునకు గాను అన్ని రకాల దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ చేయుటకు వెబ్ సైట్ నందు మాత్రమే ఇదివరకే దరఖాస్తు చేసుకొన్న దివ్యాంగులకు తేది: 15-07-2025 తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము మీగింగ్ హాల్ నందు దరఖాస్తుదారుల యొక్క అన్ని అన్ని ఒరిజినల్ మరియు జిరాక్సు ధృవపత్రముల యొక్క ధృవీకరణ మరియు భౌతిక ధృవీకరణ జిల్లా ఎంపిక సభ్యులు అనగా జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి ఎస్.కే.రసూల్ బీ , మోటారు వెహికల్ ఇన్స్ పెక్టర్, శ్రీ యం. కిరణ్ కుమార్ మరియు డిస్ట్రిక్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ శ్రీ డి. ఉమా మహేశ్వర్ రావు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రతినిధులు డా. సప్రాల్ యాదవ్ మరియు డా. ఎన్. వెంకటేష్ , నిజామాబాద్ అర్బన్ సి.డి.పి.ఓ. శ్రీమతి డి. సౌందర్య ఆద్వర్యంలో చేపట్టడమైనది. ఇట్టి ధృవీకరణ కార్యక్రమములో మొత్తము (384) ధరఖాస్తుదారులకు గాను (359) మంది దరఖాస్తు దారులు హాజరై వారి వారి దరఖాస్తులను సమర్పించియున్నారు

## రామంచలో ఘనంగా గోరింటాకు సంబరాలు



**చిన్నకోదూరు/సిద్దిపేట, జులై 15 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు రామంచ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గోరింటాకును ఒకరికొకరు పెట్టుకొని సంబరాలు చేసుకున్నారు. మహిళ ఉపాధ్యాయులు విద్యార్థులకు గోరింటాకును పెట్టి అందరి చేతులను ఎరుపు రంగులోకి మార్చారు. మైదాకు శరీరాన్ని తెల్ల బరచడమే కాకుండా, ఇన్ఫెక్షన్స్ సోకకుండా చూస్తుందని అందుకోసం ఆషాడ మాసంలో అందరూ మైదాకును పెట్టుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. విద్యార్థుల ఆటా పాటలు, నృత్యాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. చదువుతోపాటు వివిధ సంబరాలు, సాంస్కృతి కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్ ఉపాధ్యాయులు యాంసాని సురేశ్ కుమార్, వరప్రసాద్, లలిత సునీత నాగమణి, వాణి, స్వరూప లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధులు చింతలచెరువు వెంకటాద్రి వర్ధంతి వేడుక

- వర్ధంతి సందర్భంగా దేశభక్తి గేయాలను ఆలపించిన వనవాసీ విద్యార్థులు



**చర్ల జులై 15 (తెలంగాణ పత్రిక) :**మండలంలో స్వతంత్ర సమరయోధులు చింతలచెరువు వెంకటాద్రి వర్ధంతి వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నమస్తే వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం ఆవాస విద్యార్థులు ఎంతో అద్భుతంగా దేశభక్తి గేయాలను ఆలపించారు. అనంతరం వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ ఆవాస విద్యార్థులను చర్ల మండల ప్రజలందరు అభినందించారు. నమస్తే కళ్యాణ్ పరిషత్ విద్యార్థులు చదువులో, సాంస్కృతి సాంప్రదాయ దేశభక్తి అలరించుతున్న కొమరం భీమ్ ఆవాస విద్యార్థులకి, సేవాభావంతో చర్ల మండల వనవాసి కళ్యాణ పరిషత్ ఆవాస కమిటీకి చర్ల మండల ప్రజలందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు

## శివంపేట ప్రాథమిక సహకార సంఘానికి నిధులు కేటాయింపు



**శివంపేట/తెలంగాణ పత్రిక 15 :**నేడు హైదరాబాదులో ని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ఈపిఓ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మన శివంపేట ప్రాథమిక సహకార సంఘానికి 316000 వేల రూపాయలు చెక్కును తెలంగాణ రాష్ట్ర టెస్ట్ క్యాప్ చైర్మన్ రవీందర్ చేతుల మీదుగా శివంపేట మండలం పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో తెలంగాణ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి , హత్నూర పాక్స్ చైర్మన్ దుర్గా రెడ్డి, సోమక్కపేట్ పాక్స్ చైర్మన్ ధర్మారెడ్డి, తూప్రాన్ పాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, పాల్గొనడం జరిగింది

## కన్నాయిగూడెం వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**ఏటూరునాగారం(ములుగు)జులై 15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఈ శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న రోగులను పరిశీలించి, మలేరియా ఆర్డీటీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేయబడినది. అంతేగాక, దోమ కాట్ల నివారణ మరియు లార్వా నియంత్రణ చర్యల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించబడింది.ఇందులో భాగంగా ఇంటింటి సర్వేకూడానిర్వహించబడింది. ఈ సందర్భంగా ఒక ప్రసూతి తర్వాతి కేసును గుర్తించి, ఆమెకు బిడ్డకుతినిపించాల్సిన తల్లిపాలు ప్రాముఖ్యత, సక్రమంగా పిల్లలను పెంచే విధానాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించబడింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ రవీష్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సక్రమంగా బ్యాంకు రుణాలు చెల్లించి వడ్డీ

- రాయితీ పొందిన ములుగు జిల్లా.
- స్వయం సహాయక సంఘాల మహిళలు.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ఏటూరునాగారం(ములుగు)జులై15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ములుగు జిల్లా లోని మహిళా స్వయం సహాయక సంఘాల కు బ్యాంకు రుణాలు సక్రమ చెల్లింపుల ద్వారా పొందిన వడ్డీ రాయితీ వివరములు ఆర్థిక సంవత్సరం 2023 -2024 నకు గాను పొందిన రూ. 3.26 కోట్ల రూపాయలు 4409 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్, 2024 నుండి జనవరి, 2025 వరకు రూ. 8.97 కోట్ల రూపాయలు 5, 233 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఫిబ్రవరి, మార్చి, 2025 వరకు రూ. 1.91 కోట్ల రూపాయలు 5308 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి సంబరాలలో బాగంగా 10.88 కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ అందచేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కట్టేది ఎప్పుడు. పాలమాకుల జంగయ్య



**తెలంగాణ పత్రిక జులై 15 షాద్ నగర్ జిల్లేడు చౌదరిగూడ :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ఎప్పుడు నిర్మిస్తారు సమాధానం చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లేడు చౌదరిగుడా మండల మహాసభ లాల్పహాడ్ సలీం ఫంక్షన్ హాల్ లో కామ్రేడ్ బంగారు చంద్రయ్య ప్రాంగణంలో పిట్టే మాణిక్యరావు ఎం అనిత అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జూరాల బ్యాక్ వాటర్ తీసుకొని 73 కిలోమీటర్లు 9వేల కోట్లతో నిర్మిస్తే 12 మండలాలు సాగుబాటుఐతాయి అని రిటైర్ ఇంజనీరింగ్ పోరం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నివేదిక నిచ్చింది కానీ దానికి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నిధులు కేటాయించలేకపోయింది కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 10 కోట్ల రూపాయలను సర్వే పనుల నిమిత్తం కేటాయింపు జరిగింది అయినా సర్వే పనులు చేయించలేక ఆ డబ్బులు ఖర్చు పెట్టలేక పోయింది కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వమని ఆయన విమర్శించారు తెలంగాణ వచ్చినంక నేను నిర్మిస్తానని ఉమ్మడి కొందుర్గు మండల కేంద్రంలో హామీ ఇచ్చిన కెసిఆర్ తెలంగాణ వచ్చి పది సంవత్సరాల కాలంలో దాని డిజైన్ మార్చి శ్రీశైలం బ్యాక్ వాటర్ తోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాని నిర్మిస్తా అని ప్రగాలు పలికి కరివేనా ఉదండాపూర్ లోకిరేవు చిన్న చిన్న ప్రాజెక్టులు అంతంత మాత్రంగానిర్మిస్తూ తీర లక్ష్మీదేవి ప్రాజెక్టుకు కనీసం పునాది రాయకుండా వేలేకపోయినరని ఇది గత ప్రభుత్వ దౌర్భాగ్య పరిస్థితి అని ఆయన మండిపడ్డారు కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ పలుమార్లు లక్ష్మీదేవి పల్లి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథక స్థల పరిశీలన లాంటివి అనేకం చేశాయి కేసీఆర్ ప్రభుత్వం మీద చవాకులు ఆవాలు పేలి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఆ పథకం ఊసే లేదని ఇదెక్కడి అన్యాయం అని ఆయన విమర్శించారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టకపోతే సిపిఐ పార్టీ తరఫున పెద్ద ఎత్తున పోరాటాలకు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు ఈ పథకాన్ని ప్రారంభించేందుకు పోరాటాలకుసిద్ధం కావాలని దానికి జిల్లా పార్టీ నుంచి రాష్ట్ర పార్టీ నుంచి తగు సహకారం అందిస్తామని పాలమాకుల జంగయ్య గారు మండల పార్టీకి తెలిపారు ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా నామమాత్రంగా ఉన్నాయని పథకాల అమలు కాంగ్రెస్ పార్టీ విఫలమవుతుందని పథకాలన్నీ కూడా సక్రమంగా అమలయేటట్టు లబ్ధిదారులను కూడగట్టి పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరు నరసింహారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లేడు చౌదరిగుడా మండల నిర్మాణ బాధ్యులు బుద్ధుల జంగయ్యలు మాట్లాడారు ఈ మహాసభలో నూతన 21 మంది నూతన కౌన్సిల్ 9 కార్యవర్గం మండల కార్యదర్శిగా జిల్లెల్ల వెంకటేష్ మండల సహాయ కార్యదర్శిలుగా కాలపురం బాలరాజ్ ఎండి షబ్బీర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి యాదయ్య వి భీమయ్య పి పద్మ లక్ష్మి వి రాములు కే లింగమయ్య రామకృష్ణ గోపాల్ వీరేశం యస్ మల్లయ్య తదితరులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## 30 పడకల హాస్పిటల్, మార్కెట్ యార్డ్ గోదాంలో స్థల పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 15:** పెబ్బేరు మున్సిపాలిటీలో 30 పడకల హాస్పిటల్ కు నిర్మాణానికి 12 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశానుసారం స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అదేవిధంగామార్కెట్ యార్డ్ రెండు గోదాములను కట్టడానికి ఒక్కొక్క గోదాముకు 5000 మెట్రిక్ టన్నులు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ యుగంధర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు మోతే రాములు రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెత్తాచెదారం దోమల బెడద నీవరించాలి : భారతీయ జనతా పార్టీ మండల నాయకుడు మంద చంద్రశేఖర్ గౌడ్



**( తెలంగాణ పత్రిక )జూన్15 :** కూసుమంచి మండల కేంద్రంలో చెత్తాచెదారం, డ్రైనేజీ లో నుండి వెలువడే మురుగును నివారించాలని భారతీయ జనతా పార్టీ మండల నాయకుడు మంద చంద్రశేఖర్ గౌడ్ సోమవారం అధికరులను కోరారు కూసుమంచి మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు ఖాళీ ప్రదేశాలలో చెత్తాచెదారం వేయడంతో దోమల బెడద మురికి కాలువలో నీరు నిలువ ఉండటం తో పారిశుద్ధ్య విపరీతంగా పెరిగిపోతుందని దుర్వాసనతో జ్వరాలు వస్తున్నాయని అధికారులు ఈ సమస్యలపై స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. లే నీడల బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు స అదేవిధంగా గ్రామంలో బజార్లలో కుక్కల బెడద కోతుల బెడద తీవ్రంగా ఉంది గతంలో కూడా పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సమావేశాల్లో తెలియపరచి కుక్కలు కోతులు బెడద నుండి రక్షించలని పలు మార్లు కార్యదర్శి కి చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ సమస్యలను అధికారులు గాలికి వదిలేసారని ఏ సమస్య చెప్పినా ప్రభుత్వం నుండి నిధులు లేవు అని సాకులు చెప్తున్నారు ఈ విషయాల పైన జిల్లా అధికారులు మండల అధికారులు స్పందించలని కూ సుమంచి ప్రజలందరం ముక్తకంఠంగా కోరుతున్నారు. ఈ సమస్యలకు పరిష్కారము చూపించగలరని అధికారులను డిమాండ్ చేశారు.

## జానకిపురంలో ఫీవర్ సర్వే హెల్త్ క్యాంపులు పరిశీలించిన డిఎం హెచ్ ఓ



**ధర్మసాగర్ జూలై 15 (తెలంగాణ పత్రిక ):**మంగళవారం ధర్మసాగర్ మండలంలోని గ్రామపంచాయతీ జానకిపురం యందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య గ్రామంలో జరుగుతున్నటువంటి డ్రైడే కార్యక్రమం ఫీవర్ సర్వే హెల్త్ క్యాంపులను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండ మాట్లాడుతూ ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే హెల్త్ క్యాంప్ వద్దకు వచ్చి చికిత్స చేయించుకోవాలని ప్రతి మంగళ శుక్రవారం రోజు డ్రై డే కార్యక్రమం (పొడి దినం) ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండే పాత్రలు నట్లయితే ఖాళీ చేసి ఆరబెట్టి వాడుకోవాలని నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని సూచించారు. గ్రామంలో వైద్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి 618 నీటి కంటైనర్లను పరిశీలించగా అందులో 291 లో లార్వా కనిపించగా వాటిని ఖాళీ చేసి క్రిమి సంహారక మందుతో లార్వాను నిర్మూలించడం జరిగింది.అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ డి మదన్మోహన్ రావు మాట్లాడుతూ జ్వరంతో బాధపడుతున్నటువంటి వారికి మలేరియా డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు హెల్త్ క్యాంప్లో చేస్తున్నారని ప్రజలు ఆందోళన చెందవద్దని దోమల కుట్టకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో గ్రామంలోని పలు వీధుల్లో ప్రజలకు దోమల వలన నీటి వలన వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు .హెల్త్ క్యాంపులో 72 మంది ప్రజలను పరీక్షించారు.మలేరియా 11 పరీక్షలు నిర్వహించగా అన్ని పరీక్షలు నెగిటివ్ డెంగ్యూ ఆర్డి టీ పరీక్షలు11 నిర్వహించగా అన్ని పరీక్షలు నెగిటివ్ గా వచ్చాయి. యాంటీ లార్వా ఆపరేషన్ ఫాగింగ్ ఆపరేషన్ హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచా యతీ అధికారి గంగాభవాని ఎంపీడీవో అనిల్ ధర్మసాగర్ వైద్యాధికారి డాక్టర్ బి అరుణ పల్లెదావకాన వైద్య అధికారి డాక్టర్ భారతి సబ్ యూనిట్ ఆఫీసర్లు ఖాదర్ అబ్బాస్ పరంజ్యోతి గార్లు హెల్త్ సూపర్వైజర్లు రమేష్ రామ్మోహన్ రావు హెల్త్ అసిస్టెంట్లు కరుణాకర్ సుమన్ శిరీష్ రెడ్డి సిస్టర్లు ల్యాబ్ టెక్నీషియన్ రాజేశ్వరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాల సభను విజయ వంతం చేయాలి

- పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- హాజరవుతున్న మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు



**పెద్దపల్లిప్రతినిధి , జూలై 15 ( తెలంగాణ పత్రిక ) :**బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి సంబరాల సభను విజయ వంతం చేయాలని పెద్దపల్లి గ్రంథాల సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో నిర్వహించే ఇందిరా మహిళ శక్తి సంబరాల సభను సక్సెస్ చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వ రరావు హాజరవు తారని, జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మహిళ సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కి ఘన సన్మానం



**నర్సంపేట జులై 15 తెలంగాణపత్రిక :**ఇటీవల వరంగల్ జిల్లా పి ఆర్ టి టి ఎస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నకిరేడ్డి మహేందర్ మొదటిసారి దుగ్గొండి మండలానికి విచ్చేసిన సందర్భంగా వారిని దుగ్గొండి పిఆర్టియు మండల శాఖ పక్షాన జడ్.పి.హెచ్.ఎస్ దుగ్గొండి ఉపాధ్యాయ బృందం పక్షాన సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పిఆర్టిటియు టిఎస్ మండల శాఖ అధ్యక్షులు పోలోజు బిక్ష పతి, ప్రధాన కార్యదర్శి వీరన్న ,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రఘు, జిల్లా అ సోసియేట్ అధ్యక్షులు అహ్మద్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, జిల్లా కార్యదర్శి రఘుపతి, మండల కార్యదర్శి భానుమూర్తి, జెడ్ పి హెచ్ ఎస్ దుగ్గొండి ప్రధానోపాధ్యాయులు రామ స్వా మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన

- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త



**శివంపేట/తెలంగాణ పత్రిక 15 :**శివంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామంలో మోసిన అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త బాధిత కుటుంబానికి పరామర్శించి బాధిత కుటుంబానికి వారి సొంత నిధుల నుండి 5000.వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపిటిసి నర్సింగరావు , పట్నం శ్రీనివాస్, షేక్ బషీర్, వడ్ల పాపయ్య చారి, గౌస్, జాంగిర్, సలీం, మణి గౌడ్, పట్నం రాహుల్, శివకుమార్, అఫ్రోజ్, దినేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లం బాలకిషోర్ రెడ్డి అభిమానికి చిరు కానుక




**పరకాల నియోజకవర్గం జులై 15 తెలంగాణపత్రిక :**గీసుకొండ మండలంలోని నందనాయక్ పాత తండా లోని కిషోర్ అన్న అభిమాని సింహాద్రి నాయక్ జన్మదినం సందర్భంగా అల్లం బాలకిషోర్ రెడ్డి చిరు కానుకనుతో 10,000 రూపాయల ఆర్థిక సహాయం ను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం మర్రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారు



**మల్లాపూర్ జూలై 15 (తెలంగాణ పత్రిక)** :మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ బిసి సెల్ మండల అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం పెరగడం,కోరుట్ల నియోజక వర్గంలో అన్నీ తానై, నియోజకవర్గ సమస్యలకు పరిష్కారంగా నిలుస్తున్న జువ్వాడి నర్సింగరావు మరియు అనుచరుల మీద బురద చల్లే ప్రయత్నం మానుకోండి.అని అన్నారు

# ముత్యంపేట లో గుండె పోటు తో ఒకరు మృతి



**మల్లాపూర్ జూలై 15 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని** :ముత్యంపేట లోన చెరువులో చేపల వేట కి వెళ్లిన చిట్యాల రెడ్డి(70)కి గుండెపోటు రాగ, కుటుంబ సభ్యులు హుటాహుటిన నిజామాబాద్ కి తరలిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు.. మృతుడి కి భార్య రాజగంగు, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అందరికీ వివాహం అయింది.

# ప్రభుత్వ పాఠశాల సమస్యకు పరిష్కారం

- మైదానన్ని సొంత నిధులతో బాగు చేసిన ఉమేష్
- కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు



**బోథ్, జులై 15,తెలంగాణ పత్రిక** :బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాల ఆవరణ, మైదానం చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారి విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త చెట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన తన సొంత నిధులతో పాఠశాల ఆవరణను, మైదానాన్ని చదును చేయించి ఎర్రవరం పోయించి బాగు చేయించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దూరం చేశారు. ఆయనకు విద్యార్థులు, పోషకులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. సొంత నిధులతో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఒక్క మాటతోనే కాదని చెప్పకుండా సమస్యను పరిష్కరించడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యర్థులు ఆయనకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ తరహాలోని కంటి శస్త్ర చికిత్సలు

- డా. శ్రీధర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, సూపరిండెంట్







**పెద్దపల్లి ప్రతినిధి జూలై 15 ( తెలంగాణ పత్రిక) :** పెద్దపల్లి లో 15లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర విభాగం సమర్థవంతంగా పని చేస్తుందనీ, సుమారుగా నెలకు 100 150 కంటి ఆపరేషన్స్ జరుగుచున్నవి. ఇప్పటి వరకు దాదాపు 1200మందికి డా. సబిహ డా. సింధూర లు విజయవంతంగా ఆపరేషన్స్ నిర్వహించారాని తెలిపారు. ఈ ఆపరేషన్ లో మనం కార్పొరేట్ ఆసుపత్రి లో వాడే నాణ్యమైన ఇంపోర్టెడ్ లెన్స్ లను ఉపయోగిస్తున్నామని, జిల్లా కలెక్టర్ సహకారంతో ఇప్పటి నుంచి ఆపరేషన్ అయిన ప్రతి పేషెంట్ కి ఉచితంగ కరెక్షన్ గ్లాస్సెస్ (కళ్ళద్దాలు) ఇవ్వబడినని,ఇట్టి సౌకర్యాన్ని ప్రజలు పెద్ద ఎత్తులో ఉపయోగించుకోవాలని డా. శ్రీధర్, సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, పెద్దపల్లి ఒక ప్రకటన లో తెలిపారు.

## హిమ్మత్ నగర్ లో 6 రోజులుగా సాగుతున్న రిలే నిరాహార దీక్షలు

- న్యాయం కోసం అమర నిరాహార దీక్షకు సిద్ధమంటున్న గ్రామస్తులు




**వీణవంక ప్రతినిధి, జులై 15( తెలంగాణ పత్రిక)** :వీణవంక మండల పరిధిలోగల హిమ్మత్ నగర్ గ్రామస్తులు గ్రామస్తుల ఉపాధికై, గత ఆరు రోజులుగా గ్రామపంచాయతీ ముందు సామూహిక నిరాహార దీక్ష చేపట్టి నిరసన తెలుపుతున్నారు. ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ, అధికారులు న్యాయం చేయడం లేదని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సీనియర్ నాయకులు ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు కనబడుతున్నాయి . కొండపాక, హిమ్మత్ నగర్ గ్రామాలు ఒకే రెవెన్యూ గ్రామమని, ఇసుక లారీలకు పర్దాలు కప్పేందుకు, కొండపాక గ్రామం తో పాటు, హిమ్మత్ నగర్ గ్రామానికి కూడా అవకాశం ఇస్తే, నిరుపేదల కుటుంబాలు ఆర్థికంగా బాగుపడతాయని, అన్ని పార్టీలకు అతీతంగా సామూహిక రిలే నిరాహారదీక్షలు చేపట్టామని, న్యాయం జరగని పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామన్నారు. ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో గ్రామ మాజీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, యువ నాయకులు, దివ్యాంగులు, గ్రామీణ వైద్యులు సైతం దీక్షకు మద్దతుగా నిలుస్తున్నారు.

# రిమ్స్ కార్మికుల పిఎఫ్ ఈ ఎస్ ఐ మరియు వేతనం చెల్లించాలి

- ఐ హెచ్ ఎఫ్ ఎంఎస్ కాంట్రాక్టు విషయంలో నెలకొని ఉన్న గందరగోళాన్ని తొలగించాలి



**(తెలంగాణ పత్రిక) జులై 15 ఆదిలాబాద్ జిల్లా,/2025 :** అన్నమొల్ల కిరణ్ సిఐటియు జిల్లా కార్యదర్శి రిమ్స్ లో పనిచేస్తున్న ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ కాంట్రాక్టు కార్మికుల పిఎఫ్ ఎస్ఐ మరియు జూన్ నెల వేతనాన్ని వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నముల కిరణ్ అన్నారు. రిమ్స్ కార్మికులతో కలిసి తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ రిమ్స్ కమిటీ ఆధ్వర్యంలో రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ గారికి వినతిపత్రం అందించారు.రిమ్స్ ఆస్పత్రిలో ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ కాంట్రాక్టు కాలం ముగిసిందని సదరు కాంట్రాక్టర్ గడువు ముగిసిందని పత్రికా ముఖంగా ప్రకటించారు. సదరు కాంట్రాక్టర్ కూడా సస్పెన్షన్ నిర్ణయాన్ని వెనక్కి సస్పెండ్ చేస్తూ గౌరవ హైకోర్టు నుండి స్టే ఆర్డర్ తీసుకుని వచ్చారు. ఈ పరిస్థితులలో ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ కార్మికుల వేతనాలు మరియు పిఎఫ్ ఈఎస్ఐ ఎవరు చెల్లిస్తారు అనేది గందరగోళ పరిస్థితి నెలకొని ఉన్నది. ఈరోజు పిఎఫ్ ఎస్ఐ చెల్లింపునకు ఆఖరి తేదీ ఉన్నది. కావున కార్మికుల్లో నెలకొని ఉన్న ఆందోళనలను తొలగిస్తూ ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ కార్మికుల బాధ్యత ఎవరిది అనేది స్పష్టం చేయాలని కోరుతున్నాము. జిల్లా కలెక్టర్ రిమ్స్ డైరెక్టర్ స్పందించి కార్మికుల పిఎఫ్ మరియు ప్రతినెలా క్రమం తప్పకుండా చెల్లించిన మాదిరిగానే జూన్ నెల వేతనం కార్మికుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రిమ్స్ కార్యదర్శి పెర్క దేవిదాస్ నాయకులు సురేందర్ పొచ్చన్న ఖలీల్ రమేష్ రమాకాంత్ దశాంత్ వినీత్ ఇమ్రాన్ రాజు రాము పోతన్న తదితరులు పాల్గొన్నారు

# వాహనదారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీ



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 15 (తెలంగాణ పత్రిక):** రోడ్డు ప్రమాదంతో వ్యక్తి మరణిస్తే కుటుంబం పరిస్థితులు చిన్నభిన్నమవుతాయని... వాహనదారులు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఎస్ ఐ సైఫ్ అలీ సూచించారు. ప్రజలను చైతన్య పరిచేందుకు పోలీసు కళాబృందం కనువిప్పు అనే కార్యక్రమ చిన్నకోడూర్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నకోడూర్ ఎస్ఐ సైఫ్ అలీ నిర్మానుష్య ప్రదేశాలలో మహిళలు ఒంటరిగా తిరగవద్దని మరియు ఇంట్లో కూడా ఒంటరిగా ఉన్నప్పుడు తప్పకుండా తలుపులు పెట్టుకోవాలని సూచించారు. ఈ మధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు చైన్స్ మ్యాచింగ్ కు పాల్పడుతూ మహిళలను చంపేస్తున్నారని... మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి పైన అనుమానం వచ్చినా వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా కృంగదీస్తుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, విథౌట్ డ్రైవింగ్ లైసెన్స్, రాష్ అండ్ నెగ్లిజెన్స్ డ్రైవింగ్, విథౌట్ ఆర్ సి, విథౌట్ హెల్మెట్, విథౌట్ సీట్ బెల్ట్, పై ప్రతిరోజు విజబుల్ పోలీసింగులో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వాహనదారుల్లో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి... బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు. మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్ధిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు రాజేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాబు, మంజుల, రాజమణి, కన్నా, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , యువతి యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో కూల్చివేతలను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ



**వేములవాడ, జూలై,15, తెలంగాణ పత్రిక** :బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూఅధికారం ఉంది కదా అని ప్రజలను వేధిస్తే కర్రు కాల్చి వాత తప్పనిసరిగా పెడతారు.వేములవాడలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు కక్ష సాధింపు పరిపాలనల తలపిస్తుంది.ఇది ముమ్మాటికి నిజం అనడానికి వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణలో వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం.విస్తరణలో కోల్పోతున్న నిర్వాసితులు సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వద్దకు వెళ్లి తమకు సమయం ఇవ్వాలని కోరిన ఒకరోజు కూడా గడువు ఇవ్వలేదు.పరిహారం ఇవ్వకుండా కనీస సమయం ఇవ్వకుండా.ఆగమేగాల మీద గత నెల 16వ తేదీన ప్రధాన రహదారిలో కొన్ని దుకాణాలు, నివాసాలను అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే.గంట సమయం కూడా ఇవ్వని అధికారులు.నెల రోజులు కావస్తున్న ఎందుకు తట్టెడు మట్టి ఎత్తడం లేదు.కనీసం ఇక్కడ ప్రజలు ఉన్నారు అన్న. విషయం స్థానిక ఎమ్మెల్యే కూడా మర్చిపోయాడా అని ప్రశ్నిస్తున్న.రహదారికి ఇరువైపులా మట్టి దెబ్బలు. శిధిలాలు కుటుంబాలను కలిచి వేస్తున్నాయి.నడవడానికి కూడా వీలు లేకుండా.ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపు పరిపాలన చేస్తున్నారనే దానికి ఇది నిదర్శనం.శిథిలాలకు అవతల వైపు ఉన్న ప్రజలు.రాజన్న సన్నిధికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం, ఎమ్మెల్యే నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్న తీరు బాధాకరం.వేములవాడ మూలవాగు పై రెండవ వంతెన నిర్మాణంలో భాగంగా ఇరువైపులా భూసేకరణ చేసిన అధికారులు దాదాపు 30 మంది నిర్వాసితులుగా గుర్తించారు.అభివృద్ధి పనులు జరగాల్సిందే.కానీ ఇక్కడ కూడా నిర్వాసితులుగా మారుతున్న వారికి కనీస పరిహారం ఇవ్వకుండా.వారికి సమయం ఇవ్వకుండా.అర్ధరాత్రి జెసిబిలను తీసుకువచ్చి కూల్చివేస్తామని చెప్పడం ప్రజాస్వామ్యంలో ఉన్నామా.రాజరిక పరిపాలనలో ఉన్నామా అని నేను ప్రశ్నిస్తున్న.అర్ధరాత్రి జెసిబిలను తీసుకువచ్చి ఇప్పటికి ఇప్పుడు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం కక్ష సాధింపు చర్య కాదా?నోటీసులు ఇవ్వకుండా పరిహారం ఇవ్వకుండా అధికారం ఉంది కదా అని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రతిపక్షంగా తప్పనిసరిగా నిలబడి అడుగుతాం.బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు పరిహారము మాకు సరిపోతలేదని చెప్పినా వినకుండా నోటీసులు ఇండ్లకు చెక్కిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తిప్పాపూర్ లో కొందరికి గజానికి 8500 పరిహారం ఇస్తామని నోటీసులు మీ అధికారులు ఇచ్చారు తిప్పాపూర్ ప్రధాన రహదారిలో ఈ పరిహారం ఎంపి రసరి అయిందేనా వేములవాడ ఎమ్మెల్యేగా నీకు విషయం తెలవదా.వేములవాడ పట్టణ రహదారి, రాజన్న ఆలయ విస్తరణ పేరుతో ఏళ్ల తరబడిగా జీవనోపాధి పొందుతున్న వారిపై విధ్వంసం చేస్తున్నట్టుగా తెలుస్తోంది. దీనికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి.పదేళ్ల అధికారంలో ఉన్నారు మీరు చెయ్యని పనులు మేము చేస్తున్నామని. అని కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పదేపదే చెబుతున్నాడు.నిజమే పదేళ్ల అధికారంలో మీలాగా కక్షపూరిత పరిపాలన ఏనాడు చేయలేద ప్రజలు కూడా గమనిస్తున్నారు.మూల వాగు రెండో వంతెన నిర్మాణం కొబ్బరికాయలు కొట్టి నెలలు గడుస్తోంది.పనికి ముందుకు పోవడం లేదు.ఇంకా జరగాల్సిన పని ఉంది.అయినప్పటికీ ఆగమేఘాల మీద ఈ కూల్చివేతలు ఎందుకో వారికే తెలియాలి.ఒకరోజు గుడి మూసేస్తామని చెబుతారు మరో రోజు మాకు తెలియదని అంటారు రాత్రికి రాత్రే పోలీసులు అధికారులు జెసిబి లతో ప్రజల మీదికి వస్తుంటే కనీసం ఇది కూడా ఎమ్మెల్యే గారికి తెలుస్తుందా. తెలియకుండా జరుగుతుందా ఆయనే ప్రజలకు సమాధానం చెప్పాలి.వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో కోల్పోతున్న వారికి భారీ భవనం కడుతున్నామని ప్రభుత్వం కోర్టుకు అధికారికంగా నివేదిక రూపంలో వివరణ ఇచ్చింది.మరి ఈ భవనం కడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే ఎందుకు నిర్వాసితులకు ఇప్పటివరకు చెప్పలేదు ఇది కూడా కడుతున్నారా లేదా నాకు తెలియదని అంటాడా ఇక రాజన్నకే తెలవాలి.90 శాతం కోల్పోయిన వారికి ఇస్తామని చెబుతుండగా అసలు నిర్వాసితులే లేరని చెప్పిన అధికారులు ఎలా నిర్వాసితులను గుర్తిస్తారని నేను అడుగుతున్నా. వేములవాడలో అభివృద్ధి మాత్రం దేవుడెరుగు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలన తీరు ప్రజాపాలనల కాకుండా కక్షసాదింపు పాలన కొనసాగుతోందిఇప్పటివరకు వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో రెండో వంతెన నిర్మాణం కోసం సేకరిస్తున్న కూల్చివేతల్లో ప్రభుత్వ పనితీరు చూస్తుంటే ముమ్మాటికి కక్ష సాధింపు చర్యగానే ఉంది.ఖచ్చితంగా నిర్వాసితుల పక్షాన బాధితుల పక్షాన ప్రతిపక్షంగా మేము అడుగుతున్నాం కక్ష సాధింపు చర్యలు కాకుండా ప్రజాపాలన చేయండి ప్రజలు మిమ్మల్ని క్షమించరు.

# ఆకాశ్ లేఔట్ లో రోడ్డు ప్రారంభం



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ లోని ఆకాశ్ లేఔట్ పరిధిలో సీసీ రోడ్ లేక కాలనీ వాసులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారు సమ్యసపై స్పందించి మున్సిపల్ స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ మంజూరు చేయించి ప్రారంభించారు. రోడ్డు ప్రారంభానికి కృషిచేసిన హన్మంత్ రెడ్డికి కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోపాల్ పద్మరావు, అధ్యక్షులు బ్రహ్మ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, రామకృష్ణ, సత్య, అచిత్రరామ రావు చెనపు రెడ్డి, సురేష్, హరి వర్ధన్ రావు, శ్రీనువాస్, శివగణేష్, సురేందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి వరద నీటి కాలువలను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ జులై 15 (తెలంగాణ పత్రిక):-** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జిహెచ్ఎంసి ఉన్నత అధికారులతో కలసి మునుగనూర్ కల్వెర్ట్ వధ ఉన్నటువంటి వరదనిట్టి కాలువలను మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మునుగనూర్ కల్వెర్ట్ నుండి బంజారా కాలనీ మీదుగా వెళుతున్నటువంటి వరద నిట్టి కాలువ కనెక్టివిటీ దాదాపు 20-30 మీటర్ల పనులు పూర్తి కాకపోవడంతో వర్షాలు పడినప్పుడల్లా పరిసరాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అధికారులకు వివరించడం జరిగింది.జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు ఎస్సీ అశోక్ రెడ్డి వెంటనే పూర్తి స్థాయి లో వరద నిట్టి కాలువ నిర్మాణం పనులు పూర్తి చేస్తాం అని, అదేవిధంగా వర్షాకాలంలో వరద నీటి కాలువల వద్ద అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఏ ఈ హేము నాయక్ కు వారు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో డి ఈ కనకయ్య,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్య నారాయణ,నాయకులు బాలు,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే తిరుమలగిరి లాల్ బజార్ మహంకాళి అమ్మవారి బోనాల జాతర




- వెల్లడించిన చైర్మన్ మురళి ముదిరాజ్
- ఆలయ ఈవో సత్యపూర్ణాచంద్రరెడ్డి



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై15 తెలంగాణ పత్రిక :** సికింద్రాబాద్ తిరుమలగిరి లాల్ బజార్ మహంకాళి అమ్మవారి దేవాలయంలో బుధవారం, గురువారంనాడు ఘనంగా బోనాలు జాతర నిర్వహిస్తున్నట్టు లాల్ బజార్ మహంకాళి ఆలయ ఈవో సత్యపూర్ణా చంద్రరెడ్డి, చైర్మన్ మురళి ముదిరాజ్, పేర్కొన్నా రు.చారిత్రాత్మకమైన మహంకాళి అమ్మవారి దేవాలయంలో సికింద్రాబాద్ మహంకాళి జాతర అయిన బుధవారం నుండి గురువారం బోనాలు జాతర అనాదిగా నిర్వహించినట్లు వారు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని వివరించారు. లాల్ బజార్ అమ్మవారిని దర్శించుకుని, స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాఉండేది గాను పోలీసులతో అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు వివరించారు. భక్తులు కూడా సమన్వయం పాటించి అమ్మవారిని దర్శించుకుని, ఆ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, అమ్మ దయ మీపై ఉండాలని ఈ సందర్భంగా వారు,సూచించారు.బుధవారం నాడు ఘటాలో ఊరేగింపు గుమ్మడికాయ ఊరేగింపు సాయంత్రం 5:00 నుండి బోనాలు తెలిపారు అలాగే 17వ తేదీన తొట్టెల ఊరేగింపు గావు కార్యక్రమము ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ వన్ ఆలయ ఇన్స్పెక్టర్ ఆండాళ్లు,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# బీసీల ప్రతినిధుల సభ లో పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులు






**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 15:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీపీఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్'లో తలపెట్టిన మహా ధర్నాకు పెబ్బేరు మండల బీసీ నాయకులు కదిలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి బి.సి. డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో 42% బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా విద్య, ఉద్యోగాలలో బీసీ లకు 42% రిజర్వేషన్ అమలు చేయాలిని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవంబర్ నెలలో కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లను పెంచుతామని అప్పటి టీపీసీసీ చీఫ్, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తో పాటు బీసీ సబ్ ప్లాన్‌ను తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే తెస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. బీసీల అభివృద్ధికి ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేస్తామని వాగ్దానం చేసింది. ప్రతి జిల్లాకు బీసీ భవన్, అర్హులైన బీసీలకు రుణాలివ్వడం, ప్రతీ మండలానికి బీసీ గురుకులం ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. బీసీల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి, ఈ రోజు బీసీలు కండ్లకు కనపడ్తలేరు. కామ రెడ్డి డిక్లరేషన్ చేయకపోతే పాతాళానికి బీసీలు తొక్కుతారని ధ్వజమెత్తారు.
ఏవైతే బీసీలకు హామీలు ఇచ్చారో వాటిని నెరవేర్చి ఎన్నికల్లోకి రావాలని పెబ్బేరు మండల కేంద్ర బీసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు వైస్ ఛైర్మన్ కర్రేస్వామి బీసీ నాయకులు వడ్డె ఈశ్వర్ వేణు వడ్డె రమేష్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికకు గర్భస్రావం కావడానికి మందులు విక్రయించిన మెడికల్ షాప్ యజమానిపై కేసు నమోదు, రిమాండ్ కు తరలింపు

- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
- మెడికల్ షాప్ నిర్వాహకులకు వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి హెచ్చరిక



**వేములవాడ,జూలై,15, తెలంగాణ పత్రిక :** మైనర్ బాలికకు గర్భస్రావం(అబార్షన్) అయ్యేలా మందులు విక్రయించిన మెడికల్ షాప్ యజమానిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఓ మైనర్ బాలికను సిరిసిల్లకు చెందిన ఓ యువకుడు ప్రేమ, పెళ్లి పేరుతో అట్టి మైనర్ బాలికను శారీరకంగా వాడుకొగా అట్టి బాలిక గర్భం దాల్చగా అట్టి గర్భం పోవడానికి సిరిసిల్ల పట్టణానికి చెందిన గీతాంజలి మెడికల్ షాప్ యజమాని నల్లా శంకర్ ను ఆశ్రయించి ఒక మైనర్ బాలికకు గర్భం పోవడానికి మందులు ఇవ్వమనగా అట్టి గీతాంజలి షాప్ ఓనర్ చట్ట వ్యతిరేకంగా ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా గర్భం పోవడానికి మందులు ఇవ్వగా అట్టి మందులను వేసుకున్న మైనర్ బాలికకు గర్భ స్రావం అయినది. ఈ విషయంపై కేసు నమోదు చేసి గతంలో అట్టి యువకుడిని మే 30న అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మరియు చట్ట వ్యతిరేకంగా మైనర్ బాలికకు గర్భం పోవడానికి మందులు ఇచ్చిన గీతాంజలి మెడికల్ షాప్ ఓనర్ నల్ల శంకర్ ను 12- 07- 2025 రోజున రిమాండ్ కు తరలించనైనది.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే చర్యలు తప్పవు.ఈ సందర్భంగా ఏ.ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ పిస్క్రిప్షన్ లేకుండా మరియు చట్టానికి వ్యతిరేకంగా మెడికల్ షాప్ నిర్వాహకులు ఎవరైనా మందులు విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మందులు విక్రయిస్తున్న తరుణంలో నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే వారినీ ఉపేక్షించేది లేదని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ
- సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి
- వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 15 ( తెలంగాణ పత్రిక ) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్, గర్భిణీ మహిళల ఆరోగ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం క్రింద లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలన్నారు.పెద్దపల్లి జిల్లాలో అధికంగా సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అనారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక పోలీస్ స్టేషన్ ను తనిఖి చేసిన డిసిపి భీమ్ రావు



**వీణవంక ప్రతినిధి, జూలై 15( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండల పోలీస్స్టేషన్ ను మంగళవారం సాయంత్రం డిసిపి భీమ్ రావు ప్రత్యేక తనిఖీని చేపట్టారు. వీణవంక పోలీస్ స్టేషన్లో తనిఖీ లో భాగంగా డిసిపి పోలీస్ స్టేషన్ లోని క్రైమ్ ప్రాపర్టీ, పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను పరిశీలించి, ఎస్సై పనితీరు పై సంతృప్తి వ్యక్తపరిచారు.ఈ తనిఖీలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆవుల తిరుపతి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలలపై కమిటీలకు అవగాహన కల్పించాలి



**తెలంగాణ పత్రిక/ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** మాదకద్రవ్యాల అక్రమ రవాణా ,దుర్వినియోగాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రహరీ క్లబ్ లను సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ ప్రవీణ్ బాబు మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యా సంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించడం తో భవిష్యత్తులో మాదకద్రవ్యాల వైపు యువత మల్లె అవకాశం ఉండదని అభిప్రాయపడ్డారు. జిల్లాలో కమిటీలను ఏర్పాటు చేసి విద్యాశాఖ అధికారుల సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన వైరా,ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై 15:** ఏన్కూరు మండలంలోని పలు గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వైరా,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 యూనిట్లు ఉచిత కరెంటు, రేషన్ కార్డులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీలు, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు మహిళల కోసం ఉచిత బస్సు అనేక కార్యక్రమాలు చేపట్టారని ఈ కార్యక్రమంలో భాగంగా తెలియ జేశారు. స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసిలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరావు, గార్ల ఒడ్డు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బుర్ర రాజశేఖర్ ఏన్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొక్కా లాల్ నాయక్ కాంగ్రెస్ నాయకులు వడ్డే నారాయణరావు వేముల కృష్ణ ప్రసాద్ స్వర్ణ నరేందర్ మేడ ధర్మారావు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రభావతి రెడ్డి పొంతన నరేష్ పాలెం శేఖర్ సాయి రోహిత్ తదితరు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిపై ఇండ్ల సమస్యలపై ఇసుక రవాణాపై తాసిల్దార్ మారుతి రెడ్డి తో పాటు ఎంపీడీవో రాజేందర్ ఎంపిఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు.

# కార్పొరేటర్ ని బోనాల పండుగకు ఆహ్వానించిన రాఘవేంద్ర కాలనీవాసులు



**హయత్ నగర్ జులై 15(తెలంగాణ పత్రిక ):-** హయత్ నగర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఈ నెల 20వ తేదిన హయత్ నగర్ డివిజన్లోని పలు కాలనిలో బోనాల పండుగ సందర్భంగా రాఘవేంద్ర కాలనీలో నిర్వహించే బోనాల వేడుకలో పాల్గొనాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయ కులు సంఫీ అశోక్,రాఘవేంద్ర కాలనీ దేవాలయ కోశాధికారి సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శి నరహరి,కాలనీ ప్రధాన కార్యదర్శి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బోడేపూడి రాజా అన్న

**తెలంగాణ పత్రిక జూలై 15 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోడేపూడి రాజా ఆపదలో ఉన్న మహేష్ కుటుంబానికి ఐదు వేల రూపాయలుఆర్థిక సహాయాన్ని అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్న మన బోడేపూడి రాజా అన్న ఆపదలో ఉన్న ఎటువంటి కుటుంబానికైనా తన వంతు సహాయాన్ని అందించుకుంటూ వస్తున్న ఆదర్శ స్వభావి ఎంతో మందికి ఆదర్శప్రాయుడు అన్న అంటూ ఎవరు తన దగ్గరకు వచ్చినా లేదన కుండా తన వంతుగా సహాయాన్ని అందించి వారి యొక్క సమస్యలకు పరిష్కారం చూపిఒచే సహా యకారి ఎంతోమందికి మార్గ దర్శకుడు యువ నాయ కుడు యు వనేత ఇలాంటి మరిన్ని సహా యా లు సహా కా రా లు అందిస్తూ తన పేరు ని చిరస్మరణీ యంగా నిలుపుకుంటున్నారు బోడేపూడి రాజా.

# ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పి ఆర్ టి యు ముందుంటుంది

- పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ రెడ్డి




**నర్సంపేట జులై 15 తెలంగాణపత్రిక :** పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ పక్షోత్సవాల సందర్భంగా ఈరోజు దుగ్గొండి మండలంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు సాధించడంలోనైనా పిఆర్టియుటీఎస్ ముందంజలో ఉంటుందని మన ప్రియతమ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారి నాయకత్వంలో త్వరలో ఉపాధ్యాయులకు ప్రమోషన్స్, బదిలీలు ఇప్పిస్తామని, మెరుగైన హెల్త్ కార్డులు, అదేవిధంగా వివిధ రకాల పెండింగ్ బిల్లులు ఇప్పించడం జరుగుతుందని ఉపాధ్యాయులు అందరూ పి ఆర్ టి యు సభ్యత్వాన్ని తీసుకొని సంఘపటిష్టతకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు పోలోజు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి వీరన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రఘు జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ ,జిల్లా కార్యదర్శి రఘుపతి, మండల కార్యదర్శి భానుమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కల్లు డిపోలపై ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

**కామారెడ్డి, జులై 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని కల్లు డిపోలో ఎక్సైజ్ అధికారులు సీఐ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు రాజధాని లో కల్లు దుకాణంలో కల్లు సేవించి పలువురు మృతి చెందిన సంఘటన జరిగిన నేపథ్యంలో రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులు ముత్యంపేట తో పాటు పల్ను డిపోల తనిఖీలు నిర్వహించి కల్లు శాంపిలు సేకరించినట్లు తెలిసింది కల్తీ కల్లు నివారణకు అధికారులు పొగడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల యువకులు కోరుతున్నారు

## విద్యుత్ షాక్ తో తూప్రాన్ రెవెన్యూ శాఖ రికార్డ్ అసిస్టెంట్ మృతి





**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,15 (తెలంగాణ పత్రిక):** తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్ విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన అతని స్వగ్రామం చేగుంట మండలం ఇబ్రహీంపట్నం లో చోటుచేసుకుంది. రెవెన్యూ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మరిపల్లి శ్రీనివాస్ తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్గా పనిచేస్తున్నారు. కాగా గత వారం రోజుల క్రితం తూప్రాన్ రెవెన్యూ కార్యాలయంలో అదనపు బాధ్యతలు తీసుకొని విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ రిపేర్ చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం తెల్సుకున్న తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, తూప్రాన్ తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు ఆర్. నాగరాజు, నర్సింలు సిబ్బంది కుమార్, ముత్యాలు కలిసి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని పోస్ట్ మార్టం వద్దకు చేరుకొని రోదిస్తున్న మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం తరపున కలెక్టర్ కు సమాచారం అందించి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. అనంతరం మృతుని స్వగ్రామమైన ఇబ్రహీంపట్నం చేరుకొని మృతిని కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుడు శ్రీనివాస్ పై పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు.

## పంచాయతీ కోసం పిలిచి కత్తులతో దాడి ఇద్దరు మృతి



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 15 ( తెలంగాణ పత్రిక) :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లిలో మంగళవారం ఓదెల మండలానికి చెందిన మోటం మారయ్య -లక్ష్మి భార్యాభర్తల పంచాయతీ ఓ రక్తపాతం గా మారింది. పంచాయతీ పేరిట సమావేశమైన ఇరుపక్షాల మధ్య ఉధృతి పెరిగి అమ్మాయి తరపు వారు కత్తులతో అబ్బాయి తరపు వారిపై విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ ఘటనలో వదిన మండలానికి చెందిన మోటం మల్లేష్ (40), పెద్దపల్లి మండలానికి చెందిన గణేష్ (35) ఘటనా స్థలంలోనే మృతి చెందారు.మోటం మధు పరిస్థితి విషమంగా ఉంది. మోటం సారయ్య, మారయ్య సహా పలువురికి గాయాలయ్యాయి. గాయపడినవారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

- మాజీ ఎంపీపీ చింత కవిత రాధ రెడ్డి



**కోదాడ: జూలై 15 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని కోదాడ మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని నివాసం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను నీకు ఇబ్బందులకు గురి చేస్తూ విస్మరించారని ఆమె తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్రం సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు స్వేచ్ఛ లేదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో కూడా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, చిమిరియాల మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్ ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు ,ఎర్రవరం టిఆర్ఎస్ ఇంచార్జి వేమూరి మాధవరావు, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే ఉద్దండు ,పట్టణ యువజన అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, మహిళా పట్టణ అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ,పట్టణ మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
Epaper.Telanganapatrika.in

## సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై
# హత్య నేరం కేసు పెట్టి జైలుకు పంపాలి

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 15 ( తెలంగాణ పత్రిక ) :** పెద్దపల్లి జిల్లా సీఐటీయూటీ యుసి ఐ,ఐ ఎఫ్ టీ యు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై హత్యా నేరం కేసు పెట్టి జైలుకు పంపాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో కదరపు కలెక్టర్ కి వినతి పత్రంసమర్పించారు.అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ. సంగారెడ్డి జిల్లా పాషామైలారంలోని సిగాచి ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ప్రమాదంలో 52 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు, మరో 34 మంది వివిధ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు, 8 మంది కార్మికుల శవాలు కూడా దొరకకుండా కాళీ బూడిద అయ్యాయి, ఈ ప్రమాదానికి కారణం అయినా సిగాచి యాజమాన్యం పై హత్యా నేరం కేసు పెట్టి జైలుకు పంపాలి, ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకోవాలి చనిపోయిన కార్మికులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి,క్షతగాత్రులకు ఒక్కొక్కరికి 50 లక్షలు చెల్లించి, ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వారికి మెరుగైన వైద్యం






కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి ఒక్కరోజు ముందు సేఫ్టీ రక్షణలో ఐఎస్ఓ సర్టిఫికేట్ పొందిన సిగాచి పరిశ్రమలో ఇంత హఠాత్తుగా ఇంత పెద్ద పేలుడు సంభవించడానికి కారణం ప్రభుత్వ విధానాల ఫలితమే తప్ప మరొకటి కాదు, ఈజీ ఆఫ్ డూయింగ్ పేరుతో, పారిశ్రామిక అభివృద్ధి పేరుతో మొత్తం చట్టాలను మార్చివేసి పరిశ్రమ యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరించేందుకు అవకాశం కల్పించిన ఫలితమే ఈ ప్రమాదం జరిగింది. ఇంతకుముందు భద్రతా విషయంలో కార్మికులు ఫిర్యాదు చేసిన తనిఖీలు చేసి చర్యలు తీసుకునేవారు, కానీ ఇప్పుడు సరళీకరణ విధానాల ద్వారా కేంద్ర, రాష్ట్ర కార్మిక శాఖ ఇన్స్పెక్టర్లు ఫిర్యాదులపై కూడా పరిశ్రమలను తనిఖీ చేయడానికి అనుమతించడం లేదు, ఇప్పటివరకు ఉన్న చట్టబద్ధమైన తనిఖీల్లో తీసుకొచ్చిన పాలనాపరమైన మార్పు, స్వీయ ధ్రువీకరణ విధానం వంటి వాటి ఫలితంగానే ఈ ప్రమాదం జరిగింది. ఇకనైనా పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చట్టాలను అమలు చేయాలని, కార్మిక చట్టాలను ఉల్లంఘించిన యాజమాన్యాలను కఠినంగా శిక్షించాలని, కార్మికుల ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు జి జ్యోతి,సీపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటస్వామి,టీ యు సి ఐ జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్,నాయకులు జి సత్యనారాయణ,ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈదునూరి నరేష్, ఐ రాజేశం,ఎడ్ల రవికుమార్, ఆర్ మల్లయ్య, బాలకృష్ణ,బాబు, కె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కుండపోత వర్షాలు 12 మంది మృతి. నిలిచిపోయిన రైళ్లు



**రాజస్థాన్ :** ఉత్తరాది రాష్ట్రం రాజస్థాన్ ను కుండపోత వర్షాలుఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కోటా సహా పలు జిల్లాల్లో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తు న్నాయి. కోటా, పాలి, జాలోర్ ధోల్పూ ర్ జిల్లాలో ఈ వర్షాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలవల్ల చోటుచేసుకున్న వేర్వేరు ఘటనల్లో మొత్తం 12 మంది ప్రాణా లు కోల్పోయారు.లోతట్టు ప్రాంతాల్లో ట్రాక్‌లపై వరదనీరు నిలవడంవల్ల రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. జోధ్‌పూర్ జిల్లాలో కరెంట్ షాక్ తగిలి వేర్వేరు ఘటనల్లో ఒక రైతు, ఒక ఎలక్ట్రిసిటీ లైన్‌మాన్ ప్రాణాలు కోల్పోయారు. పాలీ జిల్లాలో భారీ వర్షాలవల్ల నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దాంతో మంగళవారం జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు.జాలోర్, జోధ్‌పూర్ జిల్లాల్లో ట్రాక్‌లపై వరదనీరు నిలువడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు రైళ్ల వేళల్లో మార్పులు చేశారు. కోటా జిల్లాలో చంబల్ రివర్ ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. చంబల్ నదిలో చేపల వేటకు వెళ్లిన ఏడుగురు జాలర్లు ప్రవాహంలో కొట్టుకుపోయారు.రాన్‌పూర్‌లో స్కూటీపై వెళ్తున్న ఓ విద్యార్థిని రోడ్డుపైకి వచ్చిన వరదలో జారిపడి కొంతదూరం కొట్టుకుపోయింది. ఎస్డీఆర్ఎఫ్ బలగాలు ఆమెను బయటికి తీసుకొచ్చినప్పటికీ ప్రాణాలు కాపాడలేకపోయారు. ధోల్‌పూర్ జిల్లాలోని నారిపుర, సంత్‌నగర్ ఏరియాల్లో వరద ప్రవాహానికి రోడ్లు తెగిపోయాయి. ఇద్దరు బైకర్‌లు ప్రవాహంలో కొట్టుకుపోయారు.

## స్కూటర్‌తో పాటు బావిలో దొరికిన మిస్సైన బ్యాంకు ఉద్యోగి బాడీ



**పాట్నా:** బీహార్‌లో మిస్సైన బ్యాంకు ఉద్యోగి మృతదేహం ఓ బావిలో దొరికింది. నీళ్లు లేని బావిలో అతను పడ్డాడు. అతని స్కూటర్ కూడా ఆ బావిలోనే ఉంది. పాట్నాలోని బియుర్ ఏరియాలో ఈ ఘటన జరిగింది. అభిషేక్ వరుణ్ అనే వ్యక్తి ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేసేవాడు. అయితే జూలై 13వ తేదీన అతనను అదృశ్యం అయ్యాడు. కనిపించకుండాపోయిన రాత్రి తన కుటుంబంతో కలిసి వరుణ్ ఓ ఫంక్షన్‌కు హాజరయ్యాడు.ఫంక్షన్ ముగిసిన తర్వాత ఇంట్లో వాళ్లను వెళ్లిపోమన్నాడు. అతను మాత్రం ఆ వేడుక వద్దే ఉన్నాడు. ఇక తెల్లవారుజామున 3 గంటల సమయంలో వరుణ్ భార్యకు ఫోన్ వచ్చిందని, తనకు యాక్సిడెంట్ అయినట్లు అతను చెప్పాడని ఎస్డీపీవో పుల్వారి సుశీల్ కుమార్ తెలిపారు. తన స్కూటర్ తనపై పడిందని, తన చుట్టూ గోడలు ఉన్నాయని భార్యకు అతను చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.ఆ తర్వాత ఫోన్ కాల్‌లో అతను చిక్కకుండాపోయాడు. అతని భార్య పోలీసులకు మిస్సైనట్లు ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఉదయం పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ఎందు వల్ల అతను మరణించి ఉంటాడో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు పంపారు. కేసులో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

## సీతారామ జలాలు జిల్లాలో ప్రతి ఎకరాకు అందాలి

- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష
- కష్టం ఉన్న కాడ కమ్యూనిజం ఉంటది
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా



**తెలంగాణ పత్రిక (న్యూస్)జూలై 15:**ఆళ్లపల్లి మండలం:సీతా రామ ప్రాజెక్టు జలాలు కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాలలోని ప్రతి ఎకరాకు నిరంధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడ్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన సిపిఐ మండల మూడవ మహాసభ కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట సిపిఐ కార్యకర్తలతో మార్కోడు గ్రామంలో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాం సమ్మయ్య చేత జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యదర్శి గోగ్గేలా కృష్ణయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2026 కల్లా మావోయిస్టులను అంతం చేస్తానని అనడం హాస్యాస్పదమని, 2026 కల్లా భారతదేశంలో ఒక్క బీదవాడు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరాటాలు ఫలితంగా పోడు భూములకు పట్టాలు వచ్చాయని, అవి పూర్తిస్థాయిలో ఇవ్వలేదని పెండింగ్లో ఉన్న గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇవ్వాలని.వారుసూచించారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలు చేయద్దని అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఆయన అన్నారు. ఫారెస్ట్ అధికారులు కొత్త పోడు నరికితే ఆపాలని కానీ సాగులో ఉన్న భూముల జోలికి రావద్దని,త్రీ



పేస్ కరెంటు లైన్లకు అడ్డుపడకుండా రైతులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు.భారతదేశంలో 100 ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని ఎంతోమంది సిపిఐ పార్టీ లేకుండా చేస్తామని చెప్పి చివరికి వారే లేకుండా పోయారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ప్రయత్నం చేయకుండా ఫలితం దక్కదని ఒకసారి ప్రయత్నం చేసిన ఫలితం రాకపోవచు,కానీ ప్రయత్నం మాత్రం చేయాలి. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మర్కోడు ప్రాంతానికి చెందినవారు 15 కుటుంబాలు సిపిఐ లో చేరారు.అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా కొమరం హనుమంతరావు సహాయ కార్యదర్శులు గా వజ్జపగడయ్య,నరెడ్ల రాంబాబు, ఎస్.కె రహీం.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య,సిపిఐ నాయకులు సహదేవ్ మల్లేష్ సతీష్ సూర్యనారాయణ రాజు సురేందర్ నరేష్ సమ్మయ్య శివ శివ రమేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కలకలం 26కు పెరిగిన మృతుల సంఖ్య



**కేరళ:** లో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధి కలకలం రేపుతోంది. గడిచిన వారం రోజులలో ఈ వ్యాధి బారినపడి 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో ఈ ఏడాది ఇప్పటివరకు జపనీస్ ఎన్‌సెఫలైటిస్ బారినపడి మరణించిన వారి సంఖ్య 26కు పెరిగింది. కేరళ ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి.కేరళలోని మొత్తం 35 జిల్లాలకుగాను 33 జిల్లాలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ ప్రభావం చూపుతోంది. కేవలం దిమా హసావో, హెయిలకండి జిల్లాల్లో మాత్రమే ఆ వ్యాధి ప్రభావం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో కేరళ ప్రభుత్వం అన్ని జిల్లాల ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసింది. దేశంలోని మొత్తం జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులలో ఒక్క కేరళలోనే 50 శాతం ఉన్నాయని తెలిపింది.ప్రస్తుతం రాష్ట్రంలో 300 జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులు ఉన్నాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ వ్యాధి 10 లోపు పిల్లలపై, 60 ఏళ్ల పైబడిన వృద్ధులపై ఎక్కువ ప్రభావం చూపుతుందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

## 24 న వైరాలో జిల్లా టియుడబ్ల్యు (ఐజేయు) మహాసభలు

**తెలంగాణ పత్రిక, జులై 15 ఖమ్మం /స్టాపర్ వైరా :**ఈనెల 24న ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ మహాసభ వైరాలో నిర్వహించనున్నారు. ఈ జిల్లా మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, మరియు ఎంపీలు ఐజేయు జాతీయ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొనున్నారు. మంగళవారం వైరాలో కృషి విజ్ఞాన కేంద్రం నందు జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు వైరా యూనియన్ సభ్యుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు, మరియు ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు జిల్లా మహాసభల నేపథ్యంలో నాలుగు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కమిటీలు పర్యవేక్షణలో జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అతిపెద్ద జర్నలిస్టు సంఘం అంటే యూడబ్ల్యూజే ఐజేయు అని నిత్యం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడే ఏకైక పెద్ద యూనియన్ అని అన్నారు .వైరాలో జరిగే జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్ట్ సోదరులు తరలిరావాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, గొల్లమందల విజయ్, మెరుగు కృష్ణ ,ఎక్కిరాల శ్రీనివాసరావు,



ఆదూరి ప్రేమ్, గద్వాల రవీందర్, ఆది శ్రీకాంత్, నల్లమోతు శ్రీనివాసరావు, మోటపోతుల బాబురావు, సూతగాని శ్రీకాంత్, మోదుగు వినోద్ ,సత్తెనపల్లి లక్ష్మాచారి ,సాధం సాయి , అక్కిశెట్టి రవితేజ,అతాహుల్లా, ధర్మపురి రవితేజ, ప్రశాంత్, ఇజ్జగాని మురళీకృష్ణా, నల్లబోలు వెంకటరెడ్డి ,పమ్మి రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## డ్రాగన్ క్యాప్సూల్ నుంచి బయటకొచ్చిన శుభాన్షు శుక్లా.



**న్యూఢిల్లీ:** భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణం ముగిసింది. దాదాపు 18 రోజులపాటూ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడిపిన శుభాన్షు బృందం ఇవాళ క్షేమంగా భూమికి చేరుకున్న విషయం తెలిసిందే. వీరు ప్రయాణిస్తున్న స్పేస్‌క్రాఫ్ట్ ఇవాళ మధ్యాహ్నం 3:01 గంటల సమయంలో అమెరికా కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాల్లో ల్యాండ్ అయ్యింది. అనంతరం అక్కడే ఉన్న సిబ్బంది వారి వద్దకు చేరుకొని నౌకలోకి తీసుకొచ్చారు.తాజాగా గ్రూప్ కెప్టెన్ శుభాన్షు డ్రాగన్ క్యాప్సూల్ నుంచి బయటకు వచ్చారు. దాదాపు 18 రోజుల తర్వాత గురుత్వాకర్షణను అనుభవించారు. ఇందుకు సంబంధించిన తొలి ఫొటో బయటకు వచ్చింది. వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరడంతో యాక్సియమ్-4 మిషన్ విజయవంతమైంది. ఇక భూమికి చేరుకున్న వ్యోమగాములు ఏడు రోజుల పాటూ క్వారంటైన్‌లో ఉండనున్నారు. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటూ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారు.శుభాన్షు రికార్డు..యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌లో భాగంగా శుభాన్షు శుక్లాతోపాటు నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వస్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే. తిరుగు ప్రయాణం నేపథ్యంలో ఆదివారం అంతరిక్ష కేంద్రంలో ఫేర్‌వెల్ సెర్మనీ జరిపారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143